## ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

మార్చి - 2013

సంపుటి-39 సంచిక : 3



### సంపాదక వర్గం

**సిహెచ్. రవి,** ప్రధాన సంపాదకులు

**ఎం. సంయుక్త**

**ఎన్. పురుషోత్తమరావు**

**టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు**

**డా॥ ఏ. విద్యాదేవి**


### ఈ సంచికలో...


| | | |
|---|---|---|
| వార్తాప్రపంచం | - | 2 |
| మహిళాభ్యుదయానికి ఊతమివ్వాలి | - | 3 |
| తరగతి గది నిర్మాత ఉపాధ్యాయుడే | - | 5 |
| బొడ్డు నాగేశ్వరరావు విజయ దుంధుభి | - | 6 |
| ఆదాయపన్ను మినహాయింపు పరిమితి | - | 7 |
| ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల వివరాలు | - | 8 |
| బడ్జెట్ పూర్వాపరాలు | - | 10 |
| మహిళా సాధికారత కొన్ని అంశాలు | - | 11 |
| ఉద్యమ ప్రభావ శీలి అప్పారి | - | 13 |
| పరిష్కారమైన కొన్ని ముఖ్య సమస్యలు | - | 14 |
| ఉద్యమ సూరీడు వత్సవాయి | - | 15 |
| విద్యా మార్కెట్‌లో వాల్‌మార్ట్ ప్రవేశం | - | 17 |
| ఇరాహ్ పూలతోట | - | 19 |
| ప్రశ్నోత్తరాలు | - | 20 |
| తప్పనిసరిగా ..... ఏదో విధంగా | - | 23 |
| ఎమ్మెల్సీ ఎన్నికల నిధికి విరాళాలు ..... | - | 25 |
| ఉద్యమ వార్తలు | | |
| డిఎస్‌సి 2012 టీచర్ల జీతాల కోసం ... | - | 27 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - | 33 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 850-00 |
| 5 సం॥ చందా | : | ₹ 450-00 |
| సం॥ చందా | : | ₹ 100-00 |
| విడిప్రతి | : | ₹ 10-00 |

SBI Online
A/c No. 30206957939



**ఐక్య ఉపాధ్యాయ**

గగన్‌మహల్ రోడ్ నం. 7

దోమల్‌గూడ, హైదరాబాద్-29

Ph.No. : 040-27636840

Fax. No. : 040-27650366

MobileNo. : 9490300573

Website : www.aputf.org.

E-mail : ikyopadhyaya@gmail.com


# వెనిజులా వేగుచుక్క ఛావెజ్

సామ్రాజ్యవాదుల వెన్నులో చలిపుట్టించిన వీరుడు, జనావళికి ఆత్మీయుడు, వెనిజులా ఎర్ర మందారం నేలరాలింది. ప్రజా స్వామ్యం పరిఢ విల్లాలని, సామ్యవాద గాలులు పశ్చిమాన వీయాలని అహరహం తపించిన హ్యూగో ఛావెజ్ అమెరికా, దాని అనుయాయుల ఎత్తులను చిత్తూ చేస్తూ వెనిజులా అధ్యక్షుడుగా అప్రతిహతంగా పురోగమిస్తున్న సమయాన క్యాన్సరు మహమ్మారి ఆధీరోదాత్తుని కర్కశంగా కాటేసింది. వెనిజులా ప్రజలతోపాటు అభ్యుదయ కాముకులైన సమస్త విశ్వ ప్రజ ఈ విషాదాన్ని జీర్ణం చేసుకోలేకపోతున్నది. బాహ్య శత్రువు (సామ్రాజ్యవాదం)ను ధైర్యంగా ఎదుర్కొ గలిగిన ధీశాలి. శరీరాంతర్గత శత్రువు చేతిలో ఓటమి పాలయ్యాడు. 1998లో మొదటిసారి ఎన్నికైన ఛావెజ్‌ను 2002లోనే కూలదోయడానికి అమెరికా సహకారంతో సైన్యం పన్నిన కుట్రలను బదాబదలు చేసి దమ్ము చూపిన సాహసి. నాటి నుండి నేటి వరకు తనను పదవీచ్యుతుణ్ణి చేయాలని శతృవు ప్రయత్నించిన ప్రతిసారీ మరింత ప్రజల మద్దతు కూడగట్టుకొని విజయుడైనాడు. దశాబ్దాలుగా క్యూబాపై ఆంక్షలను విధిస్తూ వస్తున్న అమెరికా, ఆర్థిక దిగ్బంధం చేయజూసినప్పుడు ఆదర్శనేత ఫిడెల్ కాస్ట్రోకు అండగా నిలిచాడు. అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరిస్తూ అజేయంగా నిలిచిన క్యూబా సరసన వెనిజులాను చేర్చాడు. కొరకరాని కొయ్యగా మారిన కాస్ట్రో సరసన చావెజ్ చేరడాన్ని సహించలేని అమెరికా అతనిపై చేసిన దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి తాజా ఎన్నికలలో అఖండ విజయంతో అంతర్జాతీయ ఆకర్షణగా మారాడు.

ఐక్యరాజ్య సమితి అమెరికా రాజ్య సమితిగా మారిపోయిందన్న అపవాదును మూట గట్టుకున్న ఐరాస సమావేశంలో ఆ అమెరికా అధినేతనే భూతంగా వర్ణించగలిగిన కలేజా గలిగిన ఏకైక నాయకుడిగా మన్ననలందుకున్నాడు. ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు సలాముచేస్తూ దివాళా ఎత్తుతున్న అనేక దేశాలకు ప్రత్యామ్నాయం చూపి ప్రజాస్వామ్యానికి పట్టం గట్టి ప్రపంచీకరణకు కళ్ళెం వేశాడు. నిరక్షరాస్యత నిర్మూలనకు, మెరుగైన ఆరోగ్య సేవలు ఉచితంగా అందించేందుకు కృషి చేశాడు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చమురు బావులను ఆక్రమించుకునేందుకే అంతర్జాతీయ యుద్ధాలకు పాల్పడుతున్న అమెరికాకు ఎదురొడ్డి వెనిజులా చమురు మాఫియా కుట్రలను ఛేదించి వాటిని జాతీయం చేసిన అసలుసిసలు ప్రజాస్వామ్య వాది హ్యూగో.

లాటిన్ అమెరికా దేశాలకు అండదండలందించడంతోపాటు పెరూ, అర్జెంటినా, బ్రెజిల్, బొలీవియా వంటి దేశాల్లో అభ్యుదయగాముక శక్తులు అధికారం చేపట్టడంలోనూ ఛావెజ్ స్ఫూర్తి, ప్రోత్సాహం ఎనలేనిది.

వెనిజులా బరినాస్ రాష్ట్రంలోని సబనెటాలో లాస్ రాస్ట్రోజాస్ అనే చిన్న గ్రామంలో 1954 జులై 28న జన్మించిన హ్యూగో రాఫెల్ ఫ్రియాన్ ఛావెజ్ తల్లిదండ్రులు ఇరువురూ సాధారణ ఉపాధ్యాయులే. చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతూనే తమను పెంచి పెద్ద చేశారని, బాల్యంనుండే కష్టపడే తత్వం, సహనం, దేశభక్తి వారినుండే తనకు అలవడ్డాయని చెప్పుకున్నారు ఛావెజ్. డిగ్రీ చదివిన అనంతరం తన 17వ యేట సైనిక అకాడమీలో చేరాడు. మార్క్స్, లెనిన్ మావోల రచనలను అధ్యయనం చేశాడు. నవ చైనాకు సారధ్యం వహించిన మావో ప్రజలను కదిలించిన తీరుకు ఛావెజ్ ముగ్ధుడైనాడు. అయితే ఆయన హీరో మాత్రం లాటిన్ అమెరికా దేశాల విముక్తి కోసం పోరాటం సల్పిన సైమన్ బొలీవరే. బొలీవర్ సిద్ధాంతాలను ప్రగాఢంగా విశ్వసించాడు. ప్రజలకు మేలు చేయాలన్న కాంక్షతో ఛావెజ్ సైన్యాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చాడు.

అధ్యక్షునిగా ఎన్నికైన వెంటనే 1980వ దశకంలో ప్రారంభమైన ప్రపంచ బ్యాంకు విధానాలను వెనక్కునెట్టి ప్రజలకు జీవనోపాధి కల్పించేందుకు సంక్షేమ చర్యలు చేపట్టాడు. నిరర్థక వ్యయంగా వున్న సైన్యాన్ని ప్రజావసరాలకు వినియోగించాడు. అవినీతిమయమై, అభివృద్ధికి ఆటంకంగా తయారైన న్యాయ వ్యవస్థ ప్రక్షాళనకు కొత్త శాసనం చేశాడు. 350 అధికరణాలతో ప్రపంచంలోనే పెద్దదైన రాజ్యాంగం చట్ట సభలో ఆమోదం పొందడంలో ఆయన భాగస్వామ్యం విలువైనది. వెనిజులా రిపబ్లిక్‌గా వున్న దేశం పేరును కూడా బొలివేరియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులాగా మార్చాడు. దేశాధ్యక్షుడైనా తనూ సాధారణ కార్యకర్తనేనని వినయంగా చెప్పుకోగలిగిన నిరాడంబరుడు. ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ శ్రేయస్సని నమ్మిన ఆచరణశీలి, అభ్యుదయ శక్తులకు ఆశాకిరణం, వెనిజులా ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న అభిమానం హ్యూగో ఛావెజ్. ఆయన మరణం వెనిజులానే కాక యావత్ ప్రపంచాన్ని విషాదంలో ముంచింది.

ఒక వీరుడు మరణిస్తే వేనవేల ప్రభవింతురన్న కవివాక్కు నిజం కావాలి. ఛావెజ్ స్ఫూర్తితో ప్రపంచీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించడమే ఆ వేగుచుక్కకు ఘనమైన నివాళికాగలదు. ☯

## భగ్గుమన్న పెట్రోలు

సగటున సంవత్సరానికి పదిసార్లు ధరలు పెరుగుతూ ప్రజల జేబులు కొల్లగొడుతున్న పెట్రోలు ధర గత నెల రోజుల్లోనే రెండుసార్లు పెరిగింది. ఇలా వాత మీద వాత పెడుతున్నా సంతృప్తికలగడం లేదు కేంద్ర ప్రభుత్వానికి, పాడిన పాటే మళ్ళీ పాడుతూ అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగాయన్న పల్లవిని ఎత్తుకుంటున్నారు. పెట్రోలు, పెట్రోలు ఉత్పత్తులు, అన్నీ పెరిగాయి. డాలరుతో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 53.43 నుంచి 54.15కి పడిపోయింది.

## రాష్ట్రంలో చిమ్మచీకట్లు

రాష్ట్రంలో కరెంట్ కష్టాలు చెప్పనలవి కాకుండా వున్నాయి. వానరాకడ ప్రాణం పోకడ అయినా తెలుస్తుంది కానీ కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో చెప్పలేని స్థితి. కొవ్వొత్తుల వెలుగుతో ఆస్పత్రుల్లో ఆపరేషన్లు, ఎండుతున్న పంట పొలాలు, బిందెడు మంచినీళ్ళ కోసం ట్యాంకర్లకై మహిళల అగచాట్లు, మూతపడుతున్న పరిశ్రమలు, రోడ్డున పడ్డ కార్మికులు వీటన్నిటికన్నా ఆందోళన కలిగిస్తున్నది పిల్లల పరీక్షలు. తిమిరంతో సమరం చేస్తున్న హాస్టలు విద్యార్థులు, ఇన్వర్టర్లు కొనుగోలు చేయలేని పేద, మధ్య తరగతి పిల్లలు కిరసనాయిలు బుడ్డి దీపంతో చదివి మంచి మార్కులు తెచ్చుకోగలమా అని ఆందోళన చెందు తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకానికి నిలువెత్తు సాక్ష్యం ఈ విద్యుత్తు కొరత.

## నేలపై పరీక్షలు రాయించొద్దు

విద్యార్థులు నేలపై కూర్చొని పరీక్షలు రాసే విధానానికి స్వస్తి పలకాలని, అవసరమైన బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులను మాధ్యమిక విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి రాజేశ్వరి తివారీ ఆదేశించారు. ఇంటర్ పరీక్షలు, 10వ తరగతి పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో ఆయన ఈ ఆదేశాలు యిచ్చారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 18 లక్షలమంది, 2400కుపైగా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు.

## పాఠశాలల వద్ద సెల్ టవర్ల ఏర్పాటుపై నిషేధం

పాఠశాలలు, దేవాలయాలు, ఆసుపత్రుల సమీపంలో సెల్‌టవర్ల ఏర్పాటును మున్సిపల్ శాఖ వారు నిషేధించనున్నారు. చిన్న పిల్లలు, మహిళలు, రోగులను రేడియో ధార్మిక శక్తి నుంచి తప్పించేందుకు ఆయా నిర్మాణాలనుంచి కనీసం 100 మీటర్ల దూరంలో వీటిని నిర్మించేట్లు కట్టడి చేయాలని సంబంధిత శాఖ నిర్ణయించింది. ఈ మేరకు కొత్తగా నగర పాలక సంస్థలు మున్సిపాలిటీల్లో సెల్ టవర్లపై ఇప్పటికే స్పష్టమైన విధి విధానాలు జారీ అయ్యాయి.

## షాక్ కొడుతున్న విద్యుత్ ఛార్జీలు

## ఇఆర్‌సి ఉత్తుత్తి విచారణలు

నాణ్యమైన, నికరమైన విద్యుత్ సేవలను అందించలేని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాలను మాత్రం నిక్కచ్చిగా వేస్తున్నది. గతంలో పెరిగిన ధరలతోనే సతమతమవుతున్న వారికి 2013-14 సం॥గాను ఛార్జీల పెంపు ప్రతిపాదనలపై ప్రజలను మభ్య పెట్టేందుకు విద్యుత్ నియంత్రణ మండలి కమిటీ రాష్ట్రంలోని 4 ప్రధాన నగరాల్లో బహిరంగ విచారణ చేపట్టింది. ఆ విచారణలో కమిటీ వారు తాము చెప్పదలచుకున్నది చెప్పడమే తప్ప ప్రజల గోడు పట్టించుకోకపోగా ప్రత్యామ్నాయాలను ఆలోచించాలని, ప్రజలపై పెరుగుతున్న భారాలను తగ్గించాలని డిమాండ్ చేసిన ప్రజలను వివిధ పార్టీల నాయకులను అరెస్టు, లాఠీ ఛార్జీలతో విచారణను ముగించిన తీరు ఆక్షేపణీయం. 2012-13లో 50 యూనిట్లు వాడితే రు.75/-లు మాత్రమే బిల్లు వచ్చేది. 2013-2014 ప్రతిపాదనలతో ఇదే యూనిట్లకు రూ.130/- అవుతుంది. ప్రైవేటు విద్యుత్, గ్యాసు, ఇంధన కంపెనీలకు వేలకోట్ల రూపాయలు కట్టబెట్టేందుకే ఛార్జీలను పెంచుతున్నారని, పెంచవలసిన అవసరం లేకుండానే పాత రేట్లతో విద్యుతును అందించవచ్చునని విద్యుత్‌రంగ నిపుణులు చెబుతున్నారు.

## రాజ్యసభలో మహిళా ఆర్డినెన్సు

ఢిల్లీలో జరిగిన నిర్భయ ఘటన నేపథ్యంలో న్యాయమూర్తి జెఎస్ వర్మ కమిటీ రూపొందించిన ప్రతిపాదనల ఆధారంగా కేంద్ర క్యాబినెట్ క్రిమినల్‌లా (అమెండ్‌మెంట్) ఆర్డినెన్స్ 13' పేరుతో బిల్లును రూపొందించింది. పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి రాజీవ్ శుక్లా రాజ్యసభలో బిల్లు ప్రవేశ పెట్టారు. తీవ్రమైన లైంగిక నేరాలకు పాల్పడిన కేసుల్లో మరణశిక్షతో సహా కఠినమైన శిక్షలు విధించేందుకు ఈ ఆర్డినెన్స్ అవకాశం కల్పించింది.

## అభ్యుదయ శక్తుల ఆశాకిరణం త్రిపుర

ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో వామపక్ష, అభ్యుదయ శక్తులు శాసన సభ ఎన్నికల్లో విజయం సాధించడం ప్రగతిశీల శక్తులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. 1988 ఎన్నికలు మినహా గత ముప్పైఅయిదేళ్లుగా వామపక్ష ఫ్రంట్ విజయాలు సాధిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ అవినీతిపరుల, అక్రమార్కుల, విచ్ఛిన్న శక్తుల ఆట కట్టిస్తూ ముందుకు సాగుతున్నది. పరిమితమైన వనరులు, అధికారాలు ఉన్నప్పటికీ ప్రజల అండదండలే బలంగా, వారి ఆశలు, ఆకాంక్షలే అజెండాగా సాగించిన పాలనతో త్రిపుర ప్రజలు మరోమారు నిష్కళంకుడైన మాణిక్ సర్కారు నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంటుకి పట్టంకట్టారు. ప్రజల జీవన భద్రత, ఆహారం, ఉపాధి కల్పించడం ద్వారా వారి ప్రమాణాల పెంపుకు ప్రభుత్వం కృషి చేసింది. మొత్తం 60 స్థానాలకుగానూ 50 స్థానాలు గెలుపొందారు. ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వుచేసిన 27 స్థానాలు, మహిళలు పోటీ చేసిన 5 స్థానాల్లో విజయం సాధించడం అక్కడి సామాజిక పొందికకు విశిష్టతకు తార్కాణం. దేశ వ్యాప్తంగా ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతున్న శక్తులకు, శ్రేణులకు త్రిపుర విజయం ఒక ప్రేరణ అవుతుంది.

## అఖిలభారత సమ్మె

ఫిబ్రవరి 20,21 తేదీల్లో జరిగిన అఖిలభారత సమ్మె విజయవంత మైంది. సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలపై శ్రామికవర్గం మరోమారు తన నిరసనను తెలిపింది. పదకొండు కేంద్ర కార్మిక సంఘాల సమైక్య పిలుపునందుకున్న లక్షలమంది కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు వీధుల్లో కదం తొక్కారు. సమ్మె జరక్కుండా చూడాలని, అవసరమైతే విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నం చేసిన కేంద్ర ప్రభుత్వం, సమ్మె జరగ నివ్వనని బీరాలు పలికిన బెంగాల్ ప్రభుత్వం వంటి వాటికి గట్టి ఝలక్ యిచ్చింది ఈ సమ్మె. బ్యాంకులు, బీమారంగం, తపాలా, రోడ్డు రవాణా, కార్యాలయాలు, విద్యా సంస్థలు మూత పడినాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సమ్మె సంపూర్ణంగా జరగ్గా సింగరేణి బొగ్గు గనుల్లో పని పూర్తిగా నిలిచి పోయింది. కేరళలో స్తంభించిన జన జీవనం, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వాడల బంద్, ధర్నాలు ప్రదర్శనలతో నగరాలు దద్దరిల్లాయి. ఈ సమ్మెతోనైనా కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణ, ప్రైవేటీకరణ వంటి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో మరింత సుదీర్ఘ సమ్మె చేపడతామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి.




# మహిళాభ్యుదయానికి ఊతమివ్వాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి 103 ఏళ్ళు. విశ్వవ్యాప్తంగా మహిళా హక్కుల రక్షణకై పునరంకితం అవుతున్న వేళ, ఐక్యరాజ్య సమితి కార్యదర్శి, మహిళా విభాగం చైర్మన్ సైతం మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు చలించిన వేళ, మహిళల రక్షణ ప్రభుత్వాల బాధ్యత అని సర్వోన్నత న్యాయస్థానం. న్యాయ కమిషన్లు దిశానిర్దేశం చేస్తున్న వేళ, స్వతంత్ర భారతంలో మహిళలు మాత్రం మృగాళ్ళ కబంధ హస్తాల్లో చిక్కి పాలకుల నిష్క్రియా పరత్వానికి నిశ్చేష్టలై భీతహరిణలై అల్లాడుతున్న వేళ మార్చి 8న సదస్సులు సమావేశాలు జరుపుకుంటున్నాము. ఒక్కొక్కరు ఒక్కో అగ్ని కణంలా మండిపోతున్నారు. జనాభాలో సగభాగం పై జరుగుతున్న ఈ హింసకు చరమగీతం పాడుదాం. మాతో గొంతుకలపండి అని అంటున్నారు పితృస్వామ్య సమాజం అబలలుగా పేర్కొంటున్న సబలలు. ప్రభుత్వాలు లింగ సమానత్వ సాధన, వివక్ష తొలగింపునకు ఏ మాత్రం కృషి చేయకపోవడంతోనే ఈ పరిస్థితులు దాపురించాయని జస్టిస్ కె.ఎస్.వర్మ కమిటీ తన నివేదికలో పేర్కొనడం గమనార్హం.



కెఏం.సంయుక్త
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

నాడు జాతీయోద్యమ స్ఫూర్తితో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వచ్చిన సంస్కరణ ఉద్యమాలు మహిళాభ్యుదయానికి బాటలు వేశాయి. దురాచార నిర్మూలనకు, నిరక్షరాస్యతకు, అంటరాని తనం నిర్మూలనకు, సమాజంలో రెండవ శ్రేణి పౌరులుగా గుర్తింపబడుతున్న మహిళల స్థితిగతులను మార్చేందుకూ నాడు సంస్కర్తలు వెలుగుబాటలు వేశారు. ఆనాటి సంస్కరణలు ప్రజలను ప్రగతి పథాన నడిపితే గత రెండు దశాబ్దాల ఆర్థిక సరళీకరణ విధానాలు, సంస్కరణలు ప్రజలను అధోగతి పాలు చేశాయి. ప్రజా సంక్షేమం అడుగంటి సంక్షోభాలతో దినదిన గండంగా మారింది. మహిళల స్థితి బానిసకొక బానిస అన్న రీతిలో దయనీయంగా ఉంది. మాయాజాలంలో అంగడి సరుకుగా, ఆట బొమ్మగా మారింది. నిత్యం వేధింపులతో అభద్రతతో, అస్వతంత్రతతో బ్రతకడం కన్నా చావడం మేలని పోరు సలిపి రక్తతర్పణం చేసిన నాటి మహిళా కార్మికుల స్ఫూర్తితో నేటి మహిళ ఆటంకాలను అధిగమించాలి అందుకు ప్రభుత్వం, సమాజం సహకరించాలి.

**బాలికలకు వందశాతం విద్య అందాలి**

బాలికలు వందశాతం బళ్ళో చేరడం లేదు. చేరినా 1వ తరగతి నుండి 5వ తరగతి లోపు 30% డ్రాపవుట్, 8వ తరగతిలో 50% డ్రాపవుట్, 10వ తరగతిలో 70% డ్రాపవుట్ అవుతున్నారు. ఈ పరిస్థితి ప్రధానంగా తండాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ అధికంగా ఉంటున్నది. పట్టణ ప్రాంతాల్లో ఎలిమెంటరీ తరువాత డ్రాపవుటు ఉంటున్నది. డ్రాపవుట్ అవుతున్న బాలికలంతా ఎస్సీ, ఎస్టీల్లో అధికంగా, బీసీల్లో కొద్దిమందిగా ఉంటున్నారు. పాఠశాల వాతావరణం పిల్లలు యిష్ట పడేట్లుగా ఉండకపోవడం, మౌలిక వసతుల కొరత, రవాణా సౌకర్యం లేకపోవడం కుటుంబ ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యం గణనీయంగా కారణం అవుతున్నది. మెరుగైన మధ్యాహ్న భోజనం, యూనిఫారాలు (సరైన కొలతలతో కుట్టబడినవి), సైకిళ్ళు, నెల నెలా సానిటరీ నాప్‌కిన్స్ అందచేయడం, పాఠశాల ఆవరణలో వారి భద్రతకు ఏర్పాటు చేయడం, ఆత్మరక్షణ విద్యలు నేర్పించడం, తల్లిదండ్రులకు తరచుగా కౌన్సిలింగ్, మహిళా వైద్యులచే పరీక్షలు, సలహాలు, మనస్తత్వ విశ్లేషకులతో సలహాలు యిప్పించడం వంటి చర్యలు బాలికల డ్రాపవుట్ రేటును తగ్గించడానికి ఉపకరిస్తాయి. ప్రతి బాలిక తప్పనిసరిగా ప్రాథమికోన్నత విద్య పూర్తి చేసేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. విద్యా వంతురాలైన మహిళ సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలుగుతుంది.

**ఉత్పాదక రంగంలో పెరగాల్సిన భాగస్వామ్యం :**

ఆర్థిక సంస్కరణల పుణ్యమా అని సేవా రంగం పెరుగుతున్న ఉత్పాదక రంగం పెరక్కపోవడంతో ఆర్థిక సమతుల్యత దెబ్బతింటున్నది. సంఘటిత రంగంలో స్త్రీ, పురుషుల వేతనాల్లో (ఇతరేతర వివక్షలున్నా) వ్యత్యాసం కానరాదు. అసంఘటిత రంగంలో ఈ వ్యత్యాసం అత్యధికంగా ఉంటున్నది. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (NAREGA)లో మాత్రం సమానపనికి సమానవేతనం లభిస్తున్నదని రిపోర్టులు తెలుపుతున్నాయి. మనదేశంలో భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థల మిశ్రమ సహజీవనంతో పారిశ్రామికీకరణ వేగవంతం కాలేదు. పారిశ్రామిక విప్లవంతో అభివృద్ధి చెందిన దేశాల్లోలాగా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వాలు తగు ప్రాధాన్యతనివ్వక పోవడంతో అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం పెరిగే అవకాశం లేకుండా పోయింది. ప్రయివేటు, బహుళజాతి కంపెనీల్లో మహిళలను చేర్చుకు



నేందుకు అనేక ఆంక్షలు. మహిళలైతే పెళ్లి, పిల్లలు, కుటుంబ భారంతో సెలవులు ఎక్కువ పెడతారని, ఆఫీసు పనిమీద టూర్లకు వెళ్లరని, అదనపు సమయం ఇవ్వరని ఇలా ఉన్నత విద్యావంతులైన వారికి కూడా ఈ పరిస్థితి ఎదురవుతున్నది. దాంతో వారి ఆంక్షలకు తల ఒగ్గి వేతనం తగ్గినా ఉద్యోగం అవసరం కాబట్టి తలవంచవలసిన పరిస్థితి. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం బాధ్యత అధికం. మహిళల శక్తిని సమాజాభివృద్ధికి వినియోగించుకోవడంలో ఏస్థాయిలో వివక్ష ప్రదర్శించినా కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళలకు భరోసా కల్పించాలి.

మహిళలు ఏ దేశంలోనైతే సమాన అవకాశాలు, సాధికారత సాధించారో ఆ దేశాలు ప్రగతి పథాన నడుస్తున్నాయి. ఉదా: పోలండ్ మహిళా సాధికారతలో పాకిస్తాన్ కన్నా ఏడురెట్లు, ఇండియా కన్నా ఆరు రెట్లు ముందున్నారు. ఇంకా రెండు దశాబ్దాల తరువాత కూడా ఈ దేశాలు పోలాండ్ స్థాయికి చేరుకోలేవు అయితే అతి సంపన్న దేశమైన జపాన్ మహిళా కార్మికులు, ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనం అందచేయడంలో అట్టడుగున ఉన్నది. సమాన అర్హతలున్నా అసమానమైన వేతనం. మహిళలు ఆర్థికంగా స్వతంత్రులైతే సమాజ గమనమే మారుతుంది.

**చట్టసభల్లో 33% రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి**

73.74 రాజ్యాంగ సవరణతో స్థానిక సంస్థల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం ఒక అభివృద్ధికరమైన దశ, చట్టసభల్లో కూడా రిజర్వేషన్ సౌకర్యం వస్తేనే మహిళల స్థితిగతుల్లో మార్పు వస్తుంది. మహిళలు, కుటుంబం, పిల్లల సమస్యలు ఎజెండాగా రూపొందుతాయి. ఇప్పటికే పార్లమెంటులో 11శాతం మించి మహిళల భాగస్వామ్యం లేకపోవడం అవమానకరం. అన్ని రంగాల్లో వివక్షకు గురికావడం వల్ల కూడా మహిళలు హింసకు గురి అవుతున్నారు. ఈ వివక్ష ఇలాగే కొనసాగితే సామాజికంగా తీవ్ర నష్టం సంభవిస్తుంది.

ఆరోగ్యం, వైద్యం, ఆహార భద్రత యొక్క అవసరం ఇప్పుడు బాగా పెరిగింది. ఆహార భద్రత బిల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తున్నది. ఆహారం సరిపడా దొరక్కపోవడం, పౌష్టికాహారం లభించే అవకాశమే లేకపోవడంతో దేశంలో బాలింతల మరణాలు, జన్మించిన బిడ్డలు మొదటి జన్మదినం జరుపుకోకుండానే మరణించడం దారిద్ర్య రేఖకు దిగువనున్న కుంటుబాల్లో సర్వసాధారణం అయ్యింది. కాన్పు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, గర్భకోశ వ్యాధులు ఏ జబ్బుఅయినా ఉచిత వైద్యానికి నిధుల కొరత, కార్పొరేటు వైద్యం అందుబాటులో లేకపోవడం, ఆరోగ్యశ్రీ పరిధిలోకి అన్నీ రాకపోవడం ముఖ్య సమస్యగా వున్నది. వీటి పరిష్కారానికి బాల బాలికలకు పౌష్టికాహారాన్నందించడం, గర్భవతులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా, ఆశాల ద్వారా పుష్టికరమైన ఆహారం, అవసరమైన వైద్యం అందించాలి.

**ఋణ సదుపాయం :**

పాఠశాల, కళాశాల విద్య పూర్తిచేసుకుని స్వయంశక్తితో ఉపాధిని ఏర్పాటు చేసుకోవలసిన వారికి సులభంగా ఋణాలు అందించే సౌకర్యాన్ని సులభతరంచేయాలి. స్వయం సహాయక గ్రూపులకు అందచేస్తున్న ఋణ సదుపాయం ఔత్సాహికులైన యువతులకు వ్యక్తిగతంగా కల్పించడం ద్వారా వారి ఎదుగుదలకు జాతీయ బ్యాంకులు, నాబార్డు, గ్రామీణ సహకార బ్యాంకులు సహకరించి,

కవిత

## ఆడపిల్ల

యానాల ఇంద్రసేనారెడ్డి
నకిరేకల్, నల్గొండ జిల్లా

ఆడపిల్లంటే ఏమిటి?
ఆడుకోవడానికి ఆట వస్తువా?
అమ్ముకోవడానికి అంగడి సరుకా?
నమ్ముకున్న వాళ్లే అసలు శత్రువులా?
భ్రూణ హత్యలు – శిశు హత్యలు
అత్యాచారాలు – ఆపై హత్యలు
వేధింపులు – సాధింపులు
మానవ మేధస్సు – గ్రహాంతరాళంలో
హృదయం మాత్రం అధఃపాతాళంలో....
పూల తీగను ప్రేమతో పెంచుకుంటాం
కుక్క కూనను జాలితో ఆదరిస్తాం
పిచ్చుకను ముచ్చటపడి తెచ్చుకుంటాం
మరి ఆడ పిల్లను ఏం చేస్తున్నాం?
ఆలోచించాలి బుద్ధిజీవులంతా!

మానిటరింగు చేయడం అవసరం. ఆర్థిక మంత్రి చిదంబరం గతవారం పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా వెయ్యి కోట్లతో ప్రత్యేక మహిళా బ్యాంకులను దేశ వ్యాప్తంగా ఐదు చోట్ల ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. దాని విధి విధానాలు ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఈ ప్రకటన ఆహ్వానించదగిందే అయినా ఇప్పటికే ఉన్న బ్యాంకుల్లో కొంతనిధిని ప్రత్యేకంగా మహిళాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఋణాలు ఇవ్వడం ఖచ్చితంగా అమలయ్యేట్లు చూడాలి.

**మద్య నియంత్రణ :**

బెల్టు షాపులను అదుపుచేసి ఏరులై పారుతున్న మద్యాన్ని నియంత్రిస్తే మహిళల సంపాదన కుటుంబ, సమాజాభివృద్ధికి ఉపయోగపడుతుంది. మహిళలు అప్పుతెచ్చుకున్న డబ్బును కూడా దౌర్జన్యంగా తీసుకుని మద్యం షాపుల పాలు చేస్తున్న మగవారిని కట్టడి చేయాలంటే మద్యనియంత్రణ దశలవారీ నిషేధం అవసరం.

**మహిళల పట్ల సమాజదృక్పథం మారాలి :**

పితృస్వామ్య భావ జాలం మహిళల అభివృద్ధికి పెద్ద ఆటంకమే కాదు, పెద్ద ఎత్తున హింసకు కారణమవుతున్నది. పురుషుల దృక్పథంలోనూ మార్పురావాలి. స్త్రీ పురుషులు ఇరువురూ సమానమని ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అన్న భావనను తొలగించుకోవాలి. ఈ అంశంపై పాఠ్యాంశాల్లోనూ, ప్రసారమాధ్యమాల్లోనూ, సినిమాల్లోనూ మార్పురావాలి.

బాలికలు, మహిళలు ఎదగడానికి ఎన్ని అవకాశాలున్నాయో అన్ని అవకాశాలను అందచేయడం ప్రభుత్వం, కుటుంబ, సమాజం బాధ్యత. ఉన్న హక్కులను రక్షించుకుంటూ మెరుగైన సమాజం కోసం, సమానత్వం కోసం ఉద్యమించడమే అంతర్జాతీయ మహిళాదినోత్సవ లక్ష్యం కావాలి.

# తరగతి గది నిర్మాత ఉపాధ్యాయుడే

**ఆంగ్ల మూలం : ఆర్తిధర్** **స్వేచ్ఛానువాదం : వై.జి.కె.మూర్తి, డైట్, ఖమ్మం**

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ అనే భేదం లేకుండా ప్రైవేటు పాఠశాలల వైపు తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్న ధోరణి నానాటికీ పెరుగుతుందనేది నిర్వివాదాంశం. అయితే పాఠశాలల్లో పిల్లల నమోదు అనే విషయం అనేక సాంఘిక, ఆర్థిక, కుల మరియు లింగ అంతరాలతో కూడుకొని ఉన్నది. శరవేగంతో పెరుగుతున్న ప్రైవేటు పాఠశాలలు "తక్కువ ఫీజులతో చదువులు" అనే నినాదంతో ముందు కొస్తున్నాయన్నది సుస్పష్టం. కాని ఈ వ్యయాలు పేద కుటుంబాల పిల్లలకు ఎంతో భారమయ్యాయని ఈ మధ్య యంగ్‌లైవ్స్ అనే ఒక సంస్థ నిర్వహించిన సర్వే తెలియజేస్తున్నది.

భారత దేశంలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రాథమిక పాఠశాలలో పిల్లల నమోదు క్రమేణా పెరుగుతున్నప్పటికీ యంగ్‌లైవ్స్ సర్వే యిచ్చిన గణాంకాల ప్రకారం 2006,2009 మధ్య కాలంలో ప్రైవేటు పాఠశాలల పిల్లల సంఖ్య 8%గానూ మరియు సెకండరీ పాఠశాలల్లో చదివే పిల్లల సంఖ్య 7%గాను ఉంది.

యంగ్‌లైవ్స్ అనేది ఒక దీర్ఘకాల అంతర్జాతీయ పరిశోధనా సంస్థ. ఇది ఇథియోపియా, ఇండియా (ఆంధ్రప్రదేశ్), పెరూ మరియు వియత్నాం లాంటి నాలుగు అభివృద్ధి చెందుతున్న దేశాలలో గత 15 సం॥లుగా మారుతున్న బాల్యం, పేదరికం స్వభావం మీద అధ్యయనం చేస్తున్నది.

ఐక్యరాజ్య సమితి మిలీనియం అభివృద్ధి లక్ష్యాల పురోగతిని మదింపు చేయడానికి 15 సం॥ల కాల పరిధిని ప్రమాణంగా ఐక్య రాజ్యసమితి తీసుకొన్నది. అందువలన ఆ కాల పరిధిలో జరిగే పురోగతిని యంగ్‌లైవ్స్ సర్వే నిర్ధారణ చేస్తున్నది.

ఈ సర్వే నిర్వహించడం కోసం యంగ్‌లైవ్స్ అనుసరించిన విధానం ప్రకారం ప్రతి దేశంలో రెండు చిన్నారుల జట్లను అధ్యయనం చేస్తుంది. 2001-2002లో పుట్టిన 2000మంది చిన్నారులను ఒక జట్టుగాను, 1994-1995లో జన్మించిన 1000 మంది చిన్నారులను మరొక జట్టుగాను అధ్యయనానికి ఎంచుకొన్నారు. ఆయా జట్టులోని వైవాహిక స్థితి, సాంఘిక పరిస్థితులు, జీవితం పట్ల వారి ఆలోచనా దృక్పథంతోపాటు, వారి చుట్టూ వున్న పరిసరాలు మరియు వాస్తవిక సాంఘిక పరిస్థితులలో భావి జీవితం పట్ల వారి ఆకాంక్షలకు సంబంధించిన గణాంకాలను సేకరించారు.

2002లో 8 సం॥ల వయస్సుగల చిన్నారుల నమోదు ప్రైవేటు పాఠశాలలో 23 శాతంగా ఉండగా 2009తో అదే ఈడుగల చిన్నారుల నమోదు 2009 నాటికి 44 శాతం వరకు రెట్టింపయింది. ప్రైవేటు పాఠశాలల్లో 8 సం॥ల వయస్సుగల చిన్నారుల నమోదును 2009, 2002కి పరిశీలించినట్లయితే ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారుల నమోదు పెరిగిందనేది సుస్పష్టం. అంతేకాకుండా ఈ పెరుగుదల బాలురు, బాలికలు, గ్రామీణ, పట్టణ, షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలు అనే భేదం లేకుండా కూడా ఉందనేది మరొక వాస్తవం. అయితే ఈ నమోదు పెరుగుదలలోని అసమానతలను కూడా గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంటే 70% సంపన్న వర్గం ఈ ప్రైవేటు పాఠశాలలో చేరుతున్నారనేది మరువరాదు.

స్త్రీ, పురుషుల మధ్య అంతరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. 2002లో ప్రైవేటు పాఠశాలలో చదివే బాలుర శాతం, బాలికల శాతం కంటే 4శాతం అధికంగా ఉంది. కాని 2009 నాటికి ఇది 13 శాతానికి పెరిగింది. బోధన నాణ్యత మదింపు పేరుతో పిలవబడే ఈ సర్వే బోధనా నాణ్యతకు సంబంధించిన అనేక ఆధారాలు సేకరించింది. భారత దేశంలోని ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలల్లోని బోధనా నాణ్యతకు, విద్యార్థుల ఫలితాల సాధనకు ఉన్న సంబంధాన్ని పోల్చుకొని తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని భావిస్తున్నారు. అందువల్ల వారు "తక్కువ స్థాయి ఫీజులు వసూలుచేసే పాఠశాలల"ను కోరుకుంటున్నారు. అందువల్లనే ప్రైవేటు పాఠశాలలు గ్రామీణ, పట్టణ ప్రాంతమనే తేడా లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. యంగ్‌లైఫ్స్ సంస్థ 227 ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలను అధ్యయనం చేసిన తరువాత కనుగొన్న మరోవిషయం మంచి అనుభవం అర్హతగల ఉపాధ్యాయులు పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల కంటే తక్కువ ఫీజుల ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులు గణితంలో బాగా రాణిస్తున్నారు అని.

ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలకంటే మెరుగైనవి కావచ్చు గాని, ఉన్నతమైనవి అని చెప్పలేమని యంగ్‌లైవ్స్, ఇండియా, డైరెక్టర్ డా॥ రేణుసింగ్ అభిప్రాయపడ్డారు. పాఠశాలలోని నాణ్యత విభిన్న రకాల పాఠశాలల్లో విభిన్న రకాలుగా వుంటుంది. ఇది ఆయా పాఠశాలల యొక్క నిర్వహణా నైపుణ్యాల మీద చాలా వరకు ఆధారపడి ఉంటుంది. విద్యా ప్రమాణాలను మెరుగుపరచటానికి కొన్ని నిర్దేశిత ప్రమాణాలను, నియంత్రణ పర్యవేక్షణ మరియు యంత్రాంగాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన వాటిని అమలు పరచుకోవాల్సిన అవసరం ఎంతో వుందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గుణాత్మక విద్యను అందించటానికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పరచి దాని ద్వారా పాఠశాల పనితీరును, విద్యార్థుల అభ్యసన స్థాయిలను మదింపు చేయటం అనేది ఒక చక్కటి పరిష్కారం. అంతే కాకుండా ఈ సమాచారాన్ని ప్రజలకు బహిర్గత పరచటం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బాధ్యతను పెంపొందించవచ్చు. ఒక ఉపాధ్యాయునికి ఎంత తెలుసు అనే దానికంటే అతను / ఆమె తరగతి గదిలో ఏమి చేస్తారు అనేది అత్యంత ప్రధానమైన అంశం.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలకు చెందిన మూడు భౌగోళిక ప్రాంతాలకు చెందిన 20 ప్రదేశాల నుండి యంగ్‌లైవ్స్ సర్వే సంస్థ గణాంకాలను సేకరించింది. ఇందులో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రదేశాలలో పేద, ధనిక ప్రాంతాలను సమానంగా ఎంపిక చేయటం జరిగింది. తగిన వయస్సు కలిగిన బాలబాలికలను సమాన సంఖ్యలో ఎంపిక చేయటం జరిగింది.

ఉపాధ్యాయులకు సాధారణంగా ఉండవలసిన ప్రామాణిక లక్షణాలైన బోధనానుభవం, విషయ పరిజ్ఞానం మరియు విషయ ప్రత్యేకీకరణ లాంటివి విద్యార్థి సాధించే అభ్యసన నైపుణ్యాలపై ఎలాంటి ప్రభావాన్ని కల్గించలేవు. క్రమం తప్పకుండా హోంవర్క్‌ను పరిశీలించటం, ఉపాధ్యాయులు విద్యార్థులకు, పాఠశాలకు అందుబాటులో ఉండటం, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల వైఖరి, పాఠశాల పట్ల ఉపాధ్యాయుల దృక్పదం మొదలైనవి విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచటంలో నిర్ణాయక పాత్రను పోషిస్తాయి. కాబట్టి క్లుప్తంగా చెప్పాలంటే ఉపాధ్యాయుడు తాను వాస్తవంగా ఏమీ విశ్వసిస్తాడు, తరగతి గదిలో ఏమి చేస్తాడు అనేది విద్యార్థుల అభ్యసన స్థాయిలను నిర్ణయిస్తాయని ఈ సర్వే నివేదిక చెప్తోంది.

**(ద హిందూ సౌజన్యంతో)**



## కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా

# బొడ్డు నాగేశ్వరరావు విజయ దుంధుభి

**కృష్ణా-గుంటూరు** జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజక వర్గం నుండి పిడిఎఫ్, వివిధ ఉద్యోగ, కార్మిక ప్రజాసంఘాలు బల పరచిన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగేశ్వరరావు విజయ దుంధుభి మ్రోగించారు. 28 గంటలపాటు ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో ప్రస్తుత ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్‌పై 11,335 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు.

కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పిడిఎఫ్ నాయకులు కె.ఎస్.లక్ష్మణరావు సారథ్యంలో ఉభయ జిల్లాల యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు, వివిధ ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పక్కా ప్రణాళికతో 2 నెలలపాటు అవిశ్రాంతంగా చేసిన కృషి ఫలించింది. ఫలితం వెలువడిన వెంటనే నాగేశ్వరరావు మద్దతుదారులలో ఆనందం వెల్లివిరిసింది. గుంటూరులోని లెక్కింపు కేంద్రం వద్ద, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో విజయోత్సవాలను నిర్వహించారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు సిహెచ్.సుభాష్‌చంద్రబోస్, సహాధ్యక్షులు పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎన్.తాండవకృష్ణలతోపాటు 2 జిల్లాల యుటియఫ్ జిల్లా ఆఫీసు బేరర్లు సీనియర్ యుటియఫ్ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వివిధ ఉద్యోగ, కార్మిక, ప్రజాసంఘాల నాయకులను సమన్వయపరచుకుంటూ ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అభ్యర్థించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చేస్తున్న కృషిని, వారి నిజాయితీ నిబద్ధతలను ఓటర్లు గుర్తించారు. వీరి పని విధానంతో ఇతర ఎమ్మెల్సీల పనిని పోల్చి చూసుకొని ఏ విధమైన ప్రలోభాలకు లోనుకాకుండా ఓటర్లు నిజాయితీకి, నిబద్ధతకు పట్టం కట్టారు. ఒక సామాన్య ఉపాధ్యాయుడిని ఎమ్మెల్సీగా ఎన్నుకున్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించినట్లు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో గెలుపొందిన బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రకటించిన అనంతరం ఫిబ్రవరి 27న మధ్యాహ్నం గుంటూరు నగరంలో విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. బొడ్డు నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు వివిధ సంఘాల నాయకులు ఆంధ్రా క్రైస్తవ కళాశాల సమీపంలోని ఎం.జె.మాణిక్యరావు విగ్రహం వద్దకు చేరుకొని నివాళులర్పించారు. అక్కడి నుంచి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ జిన్నా టవర్ కూడలిలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ తన అభ్యర్థిత్వాన్ని బలపరచిన సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. కృష్ణా-గుంటూరు జిల్లాల్లోని పట్టభద్రులందరికీ అందుబాటులో ఉంటానన్నారు.

సాయంత్రం నగరంలో బాణాసంచ కాల్చి విజయోత్సవ ప్రదర్శనను నిర్వహించారు. బ్రాడీపేటలోని యుటియఫ్ కార్యాలయం నుంచి శంకర్ విలాస్ కూడలి మీదుగా లాడ్జికూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు, ఐద్వా నాయకురాలు రమాదేవి, ఎమ్మార్ దేవి, మెడికల్ రిప్స్ నాయకులు కుమార్, ఎల్ఐసీ నాయకులు సురేష్, యుటియఫ్ నాయకులు ఎన్.తాండవ కృష్ణ, జి.ప్రభుదాస్, హనుమంతరావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయపన్ను మినహాయింపు పరిమితి 3 లక్షలకు పెంచాలి - యుటియఫ్ డిమాండ్

## ప్రధానమంత్రికి ఇ-మెయిల్, పోస్టు కార్డు క్యాంపెయిన్‌కు పిలుపు.

ఆదాయపుపన్ను మినహాయింపు పరిమితిని 2 లక్షల నుండి 3 లక్షలకు పెంచాలని, సేవింగ్స్‌పై పన్ను రాయితీని రు.1 లక్ష నుండి రు.2లక్షలకు పెంచాలని యుటియఫ్ డిమాండ్ చేసింది. 2013-14 బడ్జెట్‌లో ఆ మేరకు పెంచుతారని ఆశించిన ఉద్యోగుల ఆశలు అడియాసలు అయినాయని, పెరిగిన జీవన వ్యయం, ద్రవ్యోల్బణం కారణంగా వేతన జీవులకు ఆదాయపుపన్ను చెల్లింపు భారంగా మారిందని యుటియఫ్ రాష్ట్ర కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంచాలని కోరుతూ ప్రధానమంత్రికి ఇ-మెయిల్స్, పోస్టకార్డులు పంపాలని ఫిబ్రవరి 20వరకు ఈ క్యాంపెయిన్ నిర్వహించాలని యుటియఫ్ నిర్ణయించింది.

ఇ-మెయిల్స్ పంపగలిగిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు http://pmindia.gov.in/pmsoffice.php వెబ్‌సైట్‌లో email click here అని ఉన్న చోట క్లిక్ చేసి ప్రధానమంత్రి కార్యాలయానికి మెయిల్ పంపవచ్చు. మెయిల్ బాక్స్‌లో సబ్జెక్ట్ అని ఉన్న చోట GRIEVANCES అని సెలెక్ట్ చేయాలి. పేరు, అడ్రస్సు,ఇ-మెయిల్ ఐడి టైపు చేయాలి. Your Queries / Comments అని ఉన్న గదిలో ఈ క్రింది మేటర్‌ను టైప్ చేయండి.

Sir, kindly enhance the income limit for exemption of Income Tax from ₹ 2 Lakhs to ₹ 3 Lakhs in the union budget 2013-14 as we are salaried employees having meager income and paying indirect taxes on all items. I also request to Enhance the Tax Rebate on savings amount and Children Education Fees under section 80C from ₹ 1 Lakh to ₹ 2 Lakhs.

Thanking you Sir,

తర్వాత కోడ్ లెటర్స్ టైపు చేసి sumbit బటన్ క్లిక్ చేసి మెయిల్ పంపండి.

పోస్టకార్డు పంపే వారు పై మేటర్‌ను కార్డుపై వ్రాసి సంతకం చేసి

**To**

**The Hon'ble Prime Minister,**

**Govt. of India, South Block,**

**Raisina Hills, New Delhi - 110011.**

చిరునామాకు పోస్ట్ చేయాలి.

యుటియఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశం మార్చి 3న హైదరాబాద్‌లోని చెన్నుపాటిభవన్‌లో గౌరవాధ్యక్షులు సిహెచ్. సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ సంఘం కార్యకలాపాల నివేదికను, కర్తవ్యాలను ప్రతిపాదించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో పిడిఎఫ్, వివిధ ప్రజాసంఘాల మద్దతుతో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నాగేశ్వరరావు, ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్,కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి యుటియఫ్ మద్దతు ప్రకటించిన ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకుడు పాతూరి సుధాకర్‌రెడ్డి ఎమ్మెల్సీలుగా ఎన్నికవడం పట్ల రాష్ట్ర కమిటీ హర్షం ప్రకటించింది. వరంగల్,ఖమ్మం,నల్గొండ, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజక వర్గాలలోనూ, ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలోనూ సంఘ అభ్యర్థుల ఓటమికి కారణాలను టూకీగా విశ్లేషించింది. సంఘ అధ్యక్షులు గెలుపుకోసం కార్యకర్తలు చేసిన కృషిని అభినందించింది. కొన్ని ప్రత్యేక పరిస్థితులు, ప్రలోభాలు ఫలితాలను ప్రభావితం చేసినట్లు అభిప్రాయపడింది. జిల్లా స్థాయిలో సమీక్షా సమావేశాలు నిర్వహించి ఓటమికి కారణాలను లోతుగా అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఎన్నికలు ఉద్యమంలో ఒక భాగమేకానీ సర్వస్వంకాదని, ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగం రక్షణ కోసం ఉద్యమాన్ని మరింత పట్టుదలగా కొనసాగించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా యుటియఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని, అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభలు జిల్లా, డివిజన్, మండల / పట్టణ కేంద్రాలలో మార్చి 21 నుండి నెలాఖరు వరకు నిర్వహించాలని, రాష్ట్ర స్థాయిలో మార్చి 27న విజయనగరంలో ఏవిఎస్ స్మారకోప న్యాసం నిర్వహించాలని, మార్చి 21నుండి ఏప్రిల్ 20వరకు ఐక్య ఉపాధ్యాయ చందాల చేర్పింపుపై ప్రత్యేకంగా కేంద్రీకరించాలని యుటియఫ్ రాష్ట్ర మహాసభలను ఏప్రిల్ 26,27,28 తేదీలలో తిరుపతిలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

## ఉగాది నుండి ఉద్యోగులకు హెల్త్‌కార్డులు కేబినెట్ సబ్ కమిటి నిర్ణయం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డుల పథకం అమలుకోసం కేబినెట్ సబ్‌కమిటి, అధికారులు,ఉద్యోగ సంఘాలతో కీలక సమావేశం సచివాలయంలోని డిబ్లాకు నందు ఫిబ్రవరి 23న జరిగింది. సమావేశంలో గతంలో ముఖ్యకార్యదర్శి సమక్షంలో తీసుకున్న నిర్ణయాలను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి కె.ఆర్.కిశోర్ వివరించారు. ఉద్యోగి కుటుంబంలోని సభ్యులందరికి ఒక్కొక్క వ్యాధికి 2లక్షలు గరిష్ఠ పరిమితితో సంవత్సరంలో ఎన్ని సార్లైనా వర్తింపచేస్తామని ప్రకటించారు. ఆర్థిక శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు హెల్త్ కార్డు పథకాన్ని వచ్చే ఉగాది నుంచి ప్రారంభిస్తామని, మార్చి 31లోగా తాత్కాలిక కార్డులు జారీ చేసి, జూలై 31లోపు పర్మినెంటు కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎయిడెడ్, విజయవాడ, వైజాగ్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, ఏ.పి.రెసిడెన్సియల్, సోషల్‌వెల్‌ఫేర్ రెసిడెన్సియల్ ఉపాధ్యాయులను హెల్త్ కార్డు పథకంలో చేర్చాలని, ఒక్కొక్క వ్యాధికి 2లక్షల సీలింగ్ పరిమితిని ఎత్తివేసి 2లక్షల దాటి అయిన ఖర్చుకు మంజూరు కోసం టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేయాలని, ట్రస్టులో సివిల్ సర్వీసెస్, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కల సంఘాలను సభ్యులుగా చేర్చాలని కోరారు. కేబినెట్ సబ్ కమిటి మంత్రులు ధర్మాన ప్రసాదరావు, కొండ్రుమురళి మోహన్, ఆరోగ్యట్రస్టు కార్యదర్శి శ్రీకాంత్ జిఎడి సెక్రటరీ ఎన్ శివశంకర్, జెఏసి చైర్మన్ వి.గోపాల్‌రెడ్డి డిప్యూటీ సెక్రటరీ జనరల్ అశోక్ బాబు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్స్ సంఘాలు, క్లాస్4 సంఘాలు పాల్గొన్నాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థులు పొందిన ఓట్ల వివరాలు

## కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గం

| క్ర.సం. | పేరు | మొదటి ప్రాధాన్యం | మొత్తం ఓట్లు |
|---|---|---|---|
| 1. | బొడ్డు నాగేశ్వరరావు | 34274 | 47044 |
| 2. | చిగురుపాటి వరప్రసాద్ | 27468 | 35709 |
| 3. | అమిర్నేని శ్రీరామకృష్ణ | 13372 | 16106 |
| 4. | నలబోలు విష్ణు | 6732 | |
| 5. | జూపూడి రంగరాజు | 5110 | |
| 6. | కె.వై.నాగయ్య | 1584 | |
| 7. | ఏలేశ్వరపు జగన్మోహనరావు | 1312 | |
| 8. | కొడాలి రామకృష్ణ | 1075 | |
| 9. | అన్నం వెంకటేశ్వరరావు | 678 | |
| 10. | ఏరువ ఉషారాణి | 600 | |
| 11. | గంగిశెట్టి ఉమాశంకర్ | 463 | |
| 12. | మురళీ కృష్ణమ నాయుడు యనుమల | 331 | |
| 13. | పి.వి.నరసింహారావు | 296 | |
| 14. | బసివిరెడ్డి కళ్ళం | 170 | |
| 15. | నిడుకొండ నాగేశ్వరరావు | 180 | |
| 16. | సుందరరామ శర్మ చుండూరు | 127 | |
| 17. | సుంకర కృష్ణమూర్తి | 121 | |
| 18. | కతారి రాజకుమార్ | 95 | |
| 19. | వి.ఎస్.ప్రసాదశాస్త్రి | 93 | |
| | చెల్లని ఓట్లు | 5848 | |
| | పోలైన ఓట్లు | 99935 | |
| | మొత్తం ఓట్లు | 219080 | |

11,335 ఓట్ల మెజార్టీతో **బొడ్డు నాగేశ్వరరావు** విజయం సాధించారు.

## ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం

| క్ర.సం. | పేరు | మొదటి ప్రాధాన్యం |
|---|---|---|
| 1. | కె.స్వామిగౌడ్ | 48470 |
| 2. | జుట్టు చంద్రశేఖర్ | 885 |
| 3. | సయ్యద్ కరీమ్ | 592 |
| 4. | కె.ప్రవీణ్‌రెడ్డి | 472 |
| 5. | కె.చంద్రశేఖర్ | 303 |
| 6. | ఎం.సంపత్ | 203 |
| 7. | ఆర్.మధుసూదన్‌రావు | 197 |
| 8. | జె.తిరుమలరావు | 187 |
| 9. | పి.రాజమౌళి | 180 |
| 10. | కె.శ్రీధర్‌రాజు | 168 |
| 11. | జె.స్వామి | 162 |
| 12. | కె.సంపత్ | 138 |
| 13. | ఎం.రత్నాకర్ | 127 |
| 14. | టి.అంజయ్య | 79 |
| 15. | బి.రమణకుమార్ | 73 |
| 16. | ఎస్.దేవకిషన్ | 61 |
| | చెల్లని ఓట్లు | 6057 |
| | పోలైన ఓట్లు | 58354 |
| | మొత్తం ఓట్లు | 156121 |

**కె.స్వామిగౌడ్** 47,475 మొదటి ప్రాధాన్యతా ఓట్ల అధిక్యంతో ఎన్నికయ్యారు.

## తూర్పు-పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ నియోజకవర్గం

| క్ర.సం. | పేరు | మొదటి ప్రాధాన్యం |
|---|---|---|
| 1. | కలిదిండి రవికిరణ్ వర్మ | 52851 |
| 2. | కచ్చా జార్జివిక్టర్ | 27060 |
| 3. | కె.వి.సూర్యనారాయణ (చిన్నబాబు) | 11314 |
| 4. | ఉండవల్లి రమేష్ నాయుడు | 1595 |
| 5. | లాగు జార్జివిక్టర్ | 888 |
| 6. | తోట ఎడ్వర్డ్ | 662 |
| 7. | రాయుడు రాజకుమార్ | 425 |
| 8. | బాలసాయిబాబా | 402 |
| 9. | రేలాసత్తి సూర్యనారాయణ రెడ్డి | 401 |
| 10. | డి.ఉమాకాంత్ | 387 |
| 11. | జాస్పాల్ కత్తుల | 386 |
| 12. | పేపకాయల రాజేంద్ర | 316 |
| 13. | కాంద్రేగుల నరసింహులు | 311 |
| 14. | పీతల నాగేశ్వరరావు | 237 |
| 15. | కర్రి రామకృష్ణారెడ్డి | 198 |
| 16. | డా॥ గొల్లపల్లి వెంకటరావు | 185 |
| 17. | కడియాల వి.వి.ఎస్.మూర్తి | 157 |
| 18. | కె.రాజారావు | 127 |
| 19. | డి.నీలకంఠం | 120 |
| 20. | ఏ.ఎన్.మురళీకృష్ణ | 95 |
| 21. | పి.వి.రామకృష్ణ | 85 |
| 22. | తోలేటి శ్రీనివాసరావు | 70 |
| 23. | కాటె సుబ్రహ్మణ్యం | 68 |
| 24. | జె.సత్యనారాయణ | 60 |
| 25. | ఏ.దుర్గాప్రసాద్ | 56 |
| 26. | జి.యేడు కొండలు | 53 |
| 27. | జి.వెంకటేశ్వరరావు | 39 |
| 28. | ఎస్.సూర్యనారాయణ రెడ్డి | 38 |
| 29. | జె.యతిరాజులు | 35 |
| 30. | వై.రమేష్ | 20 |
| | చెల్లని ఓట్లు | 6305 |
| | పోలైన ఓట్లు | 104946 |
| | మొత్తం ఓట్లు | 201763 |

**కె.రవికిరణ్** వర్మ 25791 మొదటి ప్రాధాన్యతా ఓట్ల ఆధిక్యంతో ఎన్నికయ్యారు.

## ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం

| క్ర.సం. | పేరు | మొదటి ప్రాధాన్యం |
|---|---|---|
| 1. | పాతూరి సుధాకర్‌రెడ్డి | 9324 |
| 2. | భట్టాపురం మోహన్‌రెడ్డి | 4301 |
| 3. | ముద్దసాని లక్ష్మారెడ్డి | 3675 |
| 4. | దారట్ల కిష్టు | 388 |
| 5. | నరాల అశోక్ కుమార్ | 153 |
| 6. | డి.నారాయణాచారి | 18 |
| | చెల్లని ఓట్లు | 376 |
| | పోలైన ఓట్లు | 18235 |
| | మొత్తం ఓట్లు | 20289 |

**పాతూరి సుధాకర్‌రెడ్డి** 5023 మొదటి ప్రాధాన్యతా ఓట్ల అధిక్యంతో ఎన్నియ్యారు.

## వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం

| క్ర.సం. | పేరు | మొదటి ప్రాధాన్యం | మొత్తం ఓట్లు |
|---|---|---|---|
| 1. | పూల రవీందర్ | 6765 | 9139 |
| 2. | అనగందుల వరదారెడ్డి | 4761 | 6252 |
| 3. | నాగటి నారాయణ | 4527 | 5054 |
| 4. | బద్దం అశోక్ రెడ్డి | 1538 | 1599 |
| 5. | కూతురు లక్ష్మారెడ్డి | 368 | 384 |
| 6. | యలగందుల లక్ష్మి | 180 | 180 |
| | చెల్లని ఓట్లు | 342 | |
| | పోలైన ఓట్లు | 18481 | |
| | మొత్తం ఓట్లు | 20440 | |

2857 ఓట్ల మెజార్టీతో **పూల రవీందర్** విజయం సాధించారు.

## శ్రీకాకుళం-విజయనగరం-విశాపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గం

| క్ర.సం. | పేరు | మొదటి ప్రాధాన్యం | మొత్తం ఓట్లు |
|---|---|---|---|
| 1. | గాదె శ్రీనివాసులు నాయుడు | 5224 | 8464 |
| 2. | జి.సింహాద్రప్పడు | 4084 | 5467 |
| 3. | బొడ్డేపల్లి మోహనరావు | 2423 | 2675 |
| 4. | యజ్జివరపు సత్యం | 500 | 563 |
| 5. | కొండపల్లి రామారావు | 465 | 478 |
| 6. | నక్క దామోదరరావు | 236 | 242 |
| 7. | కె.ఆర్.దివార రాయ్ | 54 | 54 |
| | చెల్లని ఓట్లు | 253 | |
| | పోలైన ఓట్లు | 13239 | |
| | మొత్తం ఓట్లు | 14428 | |

చివరి రౌండ్ ఎలిమినేషన్‌తో **గాదె శ్రీనివాసులు నాయుడు** ఎన్నికయ్యారు.


ఫారం IV

## ఐక్య ఉపాధ్యాయ

యాజమాన్యం, తదితర వివరాల స్టేట్‌మెంట్

| | |
|---|---|
| ప్రచురణ స్థలం | : హైదరాబాద్ |
| ప్రచురణ కాలం | : మాసపత్రిక |
| ముద్రాపకుని పేరు | : **ఐ.వెంకటేశ్వరరావు** |
| జాతీయత | : భారతీయుడు |
| చిరునామా | : 1-2-288/8, చెన్నుపాటిభవన్ గగన్‌మహల్ రోడ్ నం.7 దోమలగూడ, హైదరాబాద్-500029 |
| ప్రచురణకర్త పేరు | : **ఐ.వెంకటేశ్వరరావు** |
| జాతీయత | : భారతీయుడు |
| చిరునామా | : పైన తెలిపినదే |
| సంపాదకుడు | : **చావ రవి** |
| చిరునామా | : పైన తెలిపినదే |
| యాజమాన్యము | : పత్రిక ఆస్తులన్నీ **ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్** రాష్ట్ర కమిటీకి చెందినవి. |

**ఐ.వెంకటేశ్వరరావు** అను నేను పైన ప్రకటించిన వివరములు యదార్థములని పేర్కొనుచున్నాను.

(సం॥) **ఐ. వెంకటేశ్వరరావు**
ప్రచురణకర్త


కవిత

## జోహార్లు

షేక్ మదార్‌వలి
పొదిలి (మం)
ప్రకాశం జిల్లా

జోహారు జోహారు వెంకటస్వామి
అధ్యాపకుల అప్యాయతలను పొందిన ఆసామి
ప్రాథమిక పాఠశాలలో అ,ఆలు దిద్దించి
బజ్జల సంఘాలకు ఓనమాలు పలికించి
ఐక్య ఉద్యమానికి ఆదర్శం రంగరించి
యుటియఫ్ ప్రగతికే ఊపిరి అయినారు ॥జోహారు॥
యుటిఎఫ్ సంఘాన్ని త్యాగాలకు తరువుగా
మొక్కవోని ఉద్యమ కీర్తి కిరీటంగా మలిచారు
ముసిముసి నవ్వులతో, కొనసీమయాసతో
అధ్యాపకులందరిని ఆకర్షించినారు ॥జోహారు॥
యుటియఫ్ జెండాను భుజాలపై మోస్తూ
అయ్యవార్ల సౌకర్యాలకు అహరహం శ్రమిస్తూ
హక్కులు బాధ్యతలు టీచర్లకు వివరిస్తూ
సంఘ నిర్మాణానికి బాధ్యులైనారు మీరు ॥జోహారు॥
సుతిమెత్తగ సామాజిక స్పృహనురంగరించి
కర్తవ్య ప్రబోధాన్ని కార్యకర్తలకు బోధించి
హక్కుల సాధనకై దీక్షాపరులైన మీరు
ఉపాధ్యాయుల సంక్షేమానికే జీవితాన్ని అర్పించారు ॥జోహారు॥




# బడ్జెట్ పూర్వాపరాలు 2013-2014



ఆర్.వీరాస్వామి
ముదిగొండ, ఖమ్మం

ఎన్నికలను ఎదుర్కోవల్సిన యుపిఏ సర్కారు చివరి బడ్జెట్ రూప కల్పనలో కార్పొరేట్ బాట వీడకుండానే కనికట్టు చేసేందుకు నానా తంటాలు పడ్డారు ఆర్థికమంత్రి చిదంబరం. ₹16.65లక్షల కోట్ల బడ్జెట్‌లో ₹ 3.79 లక్షల కోట్లు లోటు మిగిల్చారు. ఆర్థిక సర్వేలో చెప్పినట్లు సబ్సీడీలకు కత్తెరవేసి ధరల పెరుగుదలకు ఆజ్యం పోయాలన్న మంత్రి తూతూ మంత్రంగా మురిపించ చూశారు.

**బడ్జెట్‌లో ప్రధానంశాలు :**

- ఆదాయపన్ను చెల్లింపు పరిమితి 3 లక్షల రూపాయలకు పెంచుతారని ఉద్యోగులంతా ఆశించారు కాని 2.2లక్షల రూపాయలకే పరిమితం చేయడం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తి ఏర్పడింది.
- ఉద్యోగులకు 5 లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్న వారికి 2వేల రూపాయలు మినహాయింపు యిస్తూ ప్రతిపాదించారు. దీని కారణంగా 1.8 కోట్లమంది పన్ను చెల్లింపుదార్లకు ప్రయోజనం కలుగుతుంది. ప్రస్తుతం ఉన్న స్లాబులో 2 లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు ఆదాయంపై 10శాతం, 10 లక్షల వరకు 20%, అంతకుమించిన ఆదాయంపై 30% పన్ను విధిస్తున్నారు. కాని కోటి రూపాయలకుపైగా ఆదాయం ఉన్నవారికి 10% సర్‌చార్జి విధించాలని చిదంబరం బడ్జెట్‌లో ప్రతిపాదించడం కార్పొరేట్ శక్తులకు యుపిఏ అండగా ఉంటుంది అనేది మరోసారి ఋజువు అయింది. దీనిలో అనుకూల అంశం ఏమిటంటే 1000 కోట్ల రూపాయలతో మహిళా బ్యాంక్, మరో 1000 కోట్ల రూపాయలతో నిర్భయనిధి ఏర్పాటు చేయడం.
- కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి, కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్ కన్న అంకెల్లో ₹ 4273 కోట్లు పెరిగినట్లుగా చూపించారు. కాని వాస్తవానికి 0.17% నిధులకు కోత విధించారు.
- వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి బదులు వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని తాకట్టు పెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడం శోచనీయం. ఆహార ధాన్యాల కొరత ధరలు పెరిగే అవకాశం ఈ బడ్జెట్ ద్వారా ఏర్పడుతుంది.
- ఆహార భద్రతకు ₹ 1.20 లక్షల కోట్లు అవసరం అయితే ఈ బడ్జెట్‌లో కేవలం 10వేలకోట్ల రూపాయలు కేటాయించడం ఆశ్చర్యకరం!
- రక్షణ రంగానికి ₹ 2 లక్షల కోట్లు కేటాయించారని మౌలిక వసతుల కేటాయింపులు పెరుగుతాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కాని ఇది ఎలా సాధ్యమో వివరించలేదు.
- మధ్య తరగతి ప్రజలను, రైతులను, కార్మికులను, ఉద్యోగులను ఈ బడ్జెట్ నిరాశ పరిచింది. పెరుగుతున్న ధరల నుండి వీరికి ఎలాంటి ఉపశమనం కల్గించలేకపోయినది.
- కేంద్ర బడ్జెట్‌లో ఎస్‌సి సబ్ ప్లాన్‌కి 16.2% కేటాయించవలసి ఉండగా 7.48% మాత్రమే కేటాయించడం పేదవర్గాల పట్ల ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుంది.
- సాగుభూమి, ఇళ్ళ స్థలాలు, కౌలు, ధరలు వంటి పేదల మౌలిక అంశాలేవి ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.
- సంపన్నులపై పన్నులు పెంచాలన్న ఆలోచన ఏదీ పాటించలేదు. విలాసవంతమైన కార్లు, సిగరెట్లు, సెల్‌ఫోన్లపై సుంకాలు మాత్రం విధించారు. ఎక్సైజ్, కస్టమ్స్ ఆదాయాలు రెండూ అంతంత మాత్రంగానే ఈ బడ్జెట్‌లో ఉన్నాయి.
- ధరల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో బడ్జెట్‌లో వివరించలేదు.
- ద్రవ్య లోటు 5.2%కి తగ్గిస్తామన్నారు. కాని 65వేల కోట్ల రూపాయల ఎరువుల సబ్సిడీ, మరో ₹ 65వేల కోట్ల పెట్రో ఉత్పత్తులకు కేటాయించే నిధులు గతం కన్నా తగ్గించారు.
- పేదరికాన్ని నిర్మూలించే అంశాల గురించి చర్చించలేదు. మౌలిక వసతుల కల్పన గురించి మాట్లాడకపోవడం బాధాకరం.

**ముగింపు :** చైనా, ఇండోనేషియా మాత్రమే మనకన్నా అధికంగా అభివృద్ధి వేగం సాధిస్తున్నాయి అని చెప్పిన చిదంబరం, అలాంటి దశలో ప్రభుత్వ వ్యయం పెరగకుండా కోత కోయాలని ప్రతిపాదించడం “తల్లక్రిందుల తర్కం”. అభివృద్ధి చెందే దేశాలలో ఋణాల వ్యయం కూడా పెరగవచ్చు కాని వాటి వల్ల ఉద్పాకత, ఉపాధి ఎంత కల్పిస్తున్నామన్నదే కొలబద్ధ అందుకు భిన్నంగా ప్రకృతి వనరులను దేశ విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టి, విస్తారమైన మానవ వనరులను, అందులోనూ అపార శక్తిగా ఉన్న ‘యువభారత భవితను’ నిరాశామయం చేసేందుకే ఈ బడ్జెట్ దారితీస్తుంది. ప్రజలపై నేరుగా భారాలు పెంచడమేకాక పరోక్షంగాను వారి బ్రతుకులు భారంగా చేస్తున్నది.

# మహిళా సాధికారత కొన్ని అంశాలు

తెలుగు అనువాదం: నాగలక్ష్మి
హైదరాబాదు



ప్రొ॥ ప్రభాత్ పట్నాయక్

సాధికారత అనేది ఒక సంక్లిష్టమైన, వివిధ కోణాలతో కూడుకున్న అంశం. కనుక సాధికారతను రకరకాల గణాంక సూచికల ద్వారా తెలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు ఇటువంటి సాధారణ సూచిక లింగ నిష్పత్తి సూచిక. సాధారణంగా ఇటువంటి కొలబద్దలపై కొంతమంది అభ్యంతరాలు కూడా లేవనెత్తుతుంటారు. కానీ మనం గమనించాల్సిన అంశమేమంటే ఈ లింగ నిష్పత్తి విషయంలో అనేక దేశాలకంటే భారత దేశం చాలా వెనుకబడివుంది. లింగ నిష్పత్తి సూచిక ద్వారా మహిళా సాధికారత ఎంత కనిష్ఠ స్థాయిలో వున్నదో మనం నిర్ధారించుకోవచ్చు. కింది పట్టిక ద్వారా భారత దేశ జనాభాలో స్త్రీ పురుష నిష్పత్తిని మనం తెలుసుకోవచ్చు. (1,2 పట్టికలు విభూతీ పటేల్ ప్రచురణ నుండి తీసుకోబడ్డాయి)

**పట్టిక -1**

**భారత దేశంలో 1901 నుండి 2011 వరకు లింగ నిష్పత్తి**

| సంవత్సరం | ప్రతి 1000 మంది పురుషులకు మహిళల సంఖ్య |
|---|---|
| 1901 | 972 |
| 1911 | 964 |
| 1921 | 955 |
| 1931 | 950 |
| 1941 | 945 |
| 1951 | 946 |
| 1961 | 941 |
| 1971 | 930 |
| 1981 | 934 |
| 1991 | 924 |
| 2001 | 933 |
| 2011 | 940 |

(2011లో భారతదేశ జనాభా లెక్కల ఆధారంగా)

ఈ గణాంకాలు కాలక్రమేణా మహిళా నిష్పత్తి తగ్గడాన్ని సూచిస్తున్నాయి. రోనాల్డ్ ఫిషర్ అనే ప్రముఖ గణాంకవేత్త 1930 సంవత్సరంలో లింగనిష్పత్తిపై ఒక నివేదిక ప్రచురించారు. అనేక జీవ జాతులలోనూ, మానవ జాతిలో కూడా లింగ నిష్పత్తి 1:1గానే ఉంటుందనేది ఆయన వాదన. ఇంకొంత మంది గణాంకవేత్తల వాదన ప్రకారం జనాభాలో ఆడ, మగ ఇద్దరిపట్లా సమాన శ్రద్ధను పాటిస్తే, జనాభాలో ఆడ, మగ నిష్పత్తి 1.05:1గా వుండాలి. అందువల్ల కొంతమంది ఆడవారు అదృశ్యమైపోతున్నారని మనం చెప్పవచ్చు. అమర్త్యసేన్ ప్రకారం ఇలా అదృశ్యమైపోయే ఆడవారి సంఖ్య 6 నుండి 11 శాతం వరకూ ఉంటుంది. మహిళలపై ఎంత తీవ్ర వివక్ష ఉందో దీని ద్వారా మనం తెలుసుకోవచ్చు. లింగ నిష్పత్తి విషయంలో ఇతర దేశాలతో భారతదేశాన్ని పోలి చూసినప్పుడు మన దేశంలో సమస్య ఎంత తీవ్రంగా వుందో తెలుస్తుంది.

**టేబుల్-2**

**వందమంది పురుషులకు మహిళల సంఖ్య**

| | |
|---|---|
| యూరప్ & నార్త్ అమెరికా | 105 |
| లాటిన్ అమెరికా | 100 |
| కరేబియన్ | 103 |
| సబ్ సహారన్ ఆఫ్రికా | 102 |
| ఆగ్నేయ ఆసియా | 100 |
| మధ్య ఆసియా | 102 |
| దక్షిణాసియా | 95 |
| చైనా | 92 |
| భారత దేశం | 94 |

**మూలం:** న్యూయార్క్‌లో 2010లో ఆర్థిక, సాంఘిక వ్యవహారాల శాఖ నివేదిక నుండి ఈ పట్టిక చూపిన లింగ నిష్పత్తి ప్రకారం మహిళల పట్ల వివక్ష అనేది ఆయా దేశాలలోని పేదరికం పైననో లేక అభివృద్ధిపైననో, లేక ఆర్థిక పరిస్థితిపైననో ఆధారపడి లేదు. ఎందుకంటే ప్రపంచంలోని అతి పేద దేశాలలో ఒకటైన సబ్ సహారన్ ఆఫ్రికాను పరిశీలిస్తే, ఆర్థిక శక్తులుగా ఎదుగుతున్న మరియు జిడిపి అభివృద్ధి రేటు ఎక్కువగా వున్న భారత దేశం, చైనా కంటే ఆ దేశంలోనే లింగ నిష్పత్తిలో మెరుగుదల వున్నది. దీనికి అసలు కారణం ఆసియా సమాజాలలో నెలకొన్న పితృస్వామ్య భావజాలం వలన మగ పిల్లలపై మొగ్గుచూపడమేకాక సాంకేతిక అభివృద్ధితో గర్భంలో వున్న శిశువు లింగ నిర్ధారణ జరిపి ఆడపిల్లల భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. అంటే చిన్న కుటుంబం వుండాలనే ప్రజల కోరికతోపాటు తీసుకొనే విధానాలు కూడా కారణమవుతున్నాయి.

ఆడ శిశువుల భ్రూణ హత్యలు మరియు ఆడ శిశువుల రక్షణ పట్ల అశ్రద్ధ వహించడంతో ఇంత ఎక్కువ రేట్లు నమోదవడంలో ప్రధాన పాత్ర పోషించాయని అనుమానించవచ్చు. ఇక్కడ గమనించవలసిన ఒక ముఖ్య విషయమేమిటంటే ఒకప్పుడు సోవియట్ యూనియన్‌లో అంతర్భాగంగా వున్న మధ్య ఆసియా రిపబ్లిక్ దేశాలలో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తరువాత శిశువుల జనన లింగ నిష్పత్తిలో బాలుర సంఖ్యలో తీవ్ర పెరుగుదల కనిపించింది. దీనితో జనన లింగ నిష్పత్తి విషయంలో సామాజిక కారణాలు కూడా ప్రముఖ పాత్ర పోషిస్తాయనే విషయం స్పష్టమవుతుంది.

Be born as a warrior to muster all; The Strength that your mother gathered; While she made you, don't let fear speak for you.
**- Ankita Dhawan**

ఇందులో భాగంగా ఇంకొక విషయం పరిశీలిస్తే, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మహిళలు కొంత సాధికారత సాధించినట్లు కనిపిస్తుంది. అంతకుముందు పురుషులు మాత్రమే వుండే రంగాలలోకి, పురుషుల ఆధిపత్యం మాత్రమే వున్న అనేక రంగాలలోకి కూడా మహిళలు ప్రవేశించారు. కాని 65 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత కూడా మన సమాజంలో వున్న పితృస్వామ్య వ్యవస్థను మాత్రం బ్రద్దలు కొట్టలేకపోయాము. ఈ విషయంలో మనం ఒంటరిగా లేము అనే విషయంలో ఏ మాత్రం సందేహం లేదు. ఎంతో అభివృద్ధి చెందిన పెట్టుబడి దేశాలలో కూడా పితృస్వామ్య భావజాలం పట్టు కొనసాగుతున్నది. కాని అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలకూ, భారత దేశం లాంటి దేశాలకూ మధ్య మహిళా సాధికారత విషయంలో కొన్ని మౌలికమైన తేడాలున్నాయి. కనుక ఆ దేశాలలో ఎదుర్కొనే సమస్యల లాంటి వాటితోపాటుగా అదనంగా మనం మరికొన్ని తీవ్ర సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుంది. వాటిని పరిశీలిద్దాం.

అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో అంతుకుముందున్న వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడం ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థను అభివృద్ధి చేశారు. ఫ్రాన్స్ మరియు ఇంగ్లండ్ దేశాలలో పెట్టుబడిదారులు ఒక విప్లవం ద్వారా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొని పెట్టుబడిదారీ వ్యవస్థను అభివృద్ధి చేశారు. జర్మనీలో అక్కడి పెట్టుబడిదారులు భూస్వాములతో పొత్తు పెట్టుకొని సెమీ ఫ్యూడల్ పెట్టుబడిదారీ వ్యవస్థను స్థాపించారు. పెట్టుబడి దారీ వ్యవస్థకు ముందున్న వ్యవస్థకు వ్యతిరేకంగా పెద్ద యెత్తున ప్రచారం జరిగింది.

శ్వేతజాతి ప్రజలు నివసించే అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ మరియు కెనడా లాంటి సమశీతోష్ణ దేశాలకు ఒక కొత్త ప్రపంచంలోకి పెద్దయెత్తున ప్రజలు వలసలు వెళ్లే ప్రక్రియ జరిగింది. 19వ శతాబ్దంలో ముఖ్యంగా ఆ శతాబ్ది రెండవ అర్ధభాగంలో సుమారు 50 మిలియన్ల యూరోపియన్ ప్రజలే శ్వేత జాతి ప్రజలు నివసించే సమశీతోష్ణ మండలాలకు వలసలు వెళ్ళడమేగాక అక్కడి స్థానిక ప్రజలను వారి భూముల నుండి వెళ్ళగొట్టి ఆ భూములకు రైతులుగా మారారు.

బ్రిటన్ దేశాన్ని ఉదాహరణగా తీసుకొంటే అక్కడి లెక్కలు ఈ వలసల తీవ్రతను తెలియజేస్తాయి.

> ***Isn't your mother a woman too?***
> ***- Minnie Isaac T.***
>
> Is every girlchild born in India
> Just another toy,
> To bring momentary joy
> to any evil Indian boy?
> Are women's lives
> 'Use-n-Throw?
> Tossed into the bin;
> even by their kin,
> just for a whim!
> Are women born to be abused
> by any miscreant?
> Even by the police sent
> by the government?
> Why are women given
> no chance
> To live in dignity
> In this country?
> Aren't your mother
> women too?
> Don't you have a sister, aunty?
> A niece, a granny?
> That you have no
> humanity?
> Why are women
> tortured thus?
> Is it for giving you life?
> For giving you love and
> care
> As mother, sister, wife?
> Shame, India, Shame
> on you!
> Who can't protect your
> daughter
> from this slaughter,
> and evil laughter
> of any lustful male
> rotter!

1815 సం॥లో బ్రిటన్‌లోని మొత్తం జనాభా 12 మిలియన్లు కాగా 1815 సం॥ నుండి 1910 సం॥వరకు బ్రిటన్ నుండి 16 మిలియన్ల జనాభా ఈ కొత్త ప్రపంచంలోకి వలసలు వెళ్ళారు. దీన్ని ఇంకో విధంగా పరిశీలిస్తే, ఆ సంవత్సరాల మధ్య కాలంలో బ్రిటన్‌లోని వలసల సంఖ్య వార్షిక జనాభా పెరుగుదలలో సగ భాగంగా వుంది. యూరోపియన్ దేశాలలోని పట్టణ ప్రాంతాలలో ఉన్నత స్థాయికి చేరిన పెట్టుబడిదారులు సామ్రాజ్యవాద విధానాలను అనుసరిస్తూ పితృస్వామ్య వ్యవస్థకు పునాదిగా వున్న పాత వ్యవస్థను పూర్తిగా అణచివేస్తూ ముందుకు సాగడం ద్వారా ఇంత పెద్దయెత్తున వలసలు సాధ్యపడ్డాయి. పితృస్వామ్య భావజాలం కొంత మిగిలివున్నా కాని అది పైపైన మాత్రమే వున్నది. కాని పితృస్వామ్య వ్యవస్థకు పునాది అయిన పాత ఫ్యూడల్ వ్యవస్థ పతనమైంది.

అందువలన అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో మహిళా సాధికారత విషయంలో రెండు ముఖ్యమైన అంశాలున్నాయి. గతించిన పాత వ్యవస్థ తాలూకు పితృస్వామ్య సాంప్రదాయాలను అధిగమించడం ఒకటైతే పెట్టుబడిదారీ సమాజం మహిళల పట్ల చూపుతున్న వివక్షను అధిగమించడం మరొకటి. రెండవ అంశాన్ని పరిశీలిస్తే ఉదాహరణకు మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం మరియు సంక్షోభ సమయాల్లో నిరుద్యోగ సమస్య పెరిగినప్పుడు మహిళలను పని నుండి తొలగించడం లాంటివి జరిగేవి. మహిళలు కార్మిక శక్తిలో చాలా తక్కువ నిష్పత్తిలో మాత్రమే ఉండేవారు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో మహిళలు ఈ విధమైన వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడారు. చాలా విజయాలు సాధించారు.

మన దేశంలో కూడా ఈ సమస్యలతోపాటు మహిళా సాధికారత విషయంలో మరిన్ని అదనపు సమస్యలు కూడా వున్నాయని మనం గమనంలో వుంచుకోవాలి.

పెట్టుబడిదారీ వ్యవస్థ ముందు వ్యవస్థకు సంబంధించిన పాత తరం వారు కుల జాడ్యంతోనూ, పితృస్వామ్య భావజాలంతోనూ మన సమాజంలో కొనసాగుతూ అభివృద్ధి నిరోధకులుగా వున్నారు.

కనుక పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందినా కాని పితృస్వామ్య భావజాలం వునాదులు సమసిపోలేదు. కనుక మిగిలిన అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో వలె మన దేశం లాంటి చోట్ల పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధితోనే పితృస్వామ్య భావజాలం అంతమవడం సాధ్యం కాదు. కనుక మన దేశంలో పైకి కనిపించే పితృస్వామ్య భావజాలం పైనే పోరాటం చేస్తే సరిపోదు. ఈ భావజాలం మన వ్యవస్థలో అంతర్భాగమే కనుక ఈ వ్యవస్థ పునాదులపైనే మనం పోరాడాల్సిన అవసరం వుంది.

ఇది అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలకూ, భారత దేశం లాంటి దేశాలకు వున్న మొదటి తేడా. రెండవది వ్యవసాయ సంక్షోభం వలన ప్రజలు గ్రామాల నుండి పట్టణాలకు వలసలు వెళున్నారు. అలా వలస వెళ్ళిన వారిని కూడా పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి క్రమంలో తన వ్యవస్థలోకి కార్మికులుగా, ఇముడ్చుకోవడం లేదు. కనుక వారు (ఇన్‌ఫార్మల్ సెక్టార్ కార్మికులుగా) చిన్న చిన్న పనులు చేసే క్యాజువల్ కార్మికులుగానో లేక పార్ట్‌టైమ్ కార్మికులుగానో మిగిలిపోతున్నారు. భారత దేశంలోని పెట్టుబడిదారీ వ్యవస్థ స్వభావంలో ఇది ఒక ముఖ్యమైన అంశం.

**(తరువాయి 16వ పేజీలో)**

# ఉద్యమ ప్రభావశీలి అప్పారి



అప్పారి వెంకటస్వామి

ఒక సంస్థను ప్రారంభించడంలో, దిశానిర్దేశం చేయడంలో నిర్మాణయుతం చేయడంలో, విశాలమైన ప్రజానీకం తమదిగా భావించేటట్లు చేయడంలో దాని ప్రారంభకులను, సుదీర్ఘకాలం దాని నాయకత్వ బాధ్యతలు నిర్వహించిన వారిని చరిత్ర ఎన్నటికీ మరచిపోదు.

1960–70 దశకం నాటి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ఉపాధ్యాయ ఉద్యమంపై వాటి ప్రభావం, అంతర్గత సంఘర్షణలు, నాటి ఉపాధ్యాయ ఉద్యమ నాయకత్వం నిరంకుశ ధోరణులతో అనివార్యంగానే ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్)ఏర్పాటు చారిత్రక అవసరం అయ్యింది.

నాటి ఉపాధ్యాయఉద్యమం ప్రాంతాల వారీగా, కేడర్ల వారీగా, మేనేజ్‌మెంట్ల వారీగా చీలిఉండడం ఉపాధ్యాయులకు నష్టమని, వీటన్నిటికీ అతీతంగా ఉపాధ్యాయులందరినీ ఐక్యం చేసి ఒక రాష్ట్ర వ్యాపిత సంఘాన్ని నిర్మించాలనే లక్ష్యంతో అమరజీవి అప్పారి వెంకటస్వామి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 1974 ఆగస్టు 10నాడు ఆవిర్భవించింది. ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకోని వారు అపహాస్యం చేసినవారు ప్రాంతాలకు, కేడర్లకు, మేనేజ్‌మెంట్లకు పరిమితమైన సంఘాలు తమ విధానాలు మార్చుకోవడం, విలీనాలు కావడం ఆ తర్వాతనే జరిగింది.



ఐ.వెంకటేశ్వరరావు
యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

నలుగురు కలిసి ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తే అది సాధారణ విషయం. చరిత్ర కాలగర్భంలో అనేకానేక సంఘాలు పుట్టడం గిట్టడం చూస్తాము. సమాజం పట్ల బాధ్యత, కొన్ని దీర్ఘకాలిక లక్ష్యాలు, ఆ రంగం సమస్యలపై చేసే కృషిని బట్టి ఆ సంఘం మనుగడ, ఎదుగుదల ఉంటుంది.

1974 ఆగస్టు 10నాడు చిన్న పాయగా ప్రారంభమైన పయనం అతి కొద్ది కాలంలోనే యుటియఫ్ తాను నిర్దేశించుకొన్న లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాపిత సంఘంగా అందరి ఉపాధ్యాయుల సంస్థగా గుర్తింపు పొందింది.

1974 ఆగస్టు 10 నుండి 2000 జనవరి రజతోత్సవాల వరకు పాతికేళ్ళ యుటియఫ్ మహా ప్రస్థానంలో ఏవిఎస్ తిరుగులేని నాయకునిగా బాధ్యతలు నిర్వహించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో అనేక విజయాలు సాధించిన కాలం అది.

సంఘం ప్రారంభమైన ఒక్క సంవత్సరంలోనే ఎమర్జెన్సీకి ఎదురొడ్డి నిలవాల్సి వచ్చింది. వందలాదిమంది కార్యకర్తలు నిర్బంధాలు ఎదుర్కొన్నారు. కొందరి సర్టిఫికేట్స్ రద్దు చేయబడ్డాయి. కొందరు రాజకీయ డిటెన్యూలుగా జైలు పాలయ్యారు. మన రాష్ట్రంలో ఎమర్జెన్సీని ఎదురొడ్డి నిలిచిన ఉపాధ్యాయ సంఘం ఒక్క యుటియఫ్ మాత్రమే.

సిడి ఆర్డినెన్స్, పని గంటల పెంపుకు వ్యతి రేకంగా చేసిన పోరాటం విజయవంతమైంది. రీగ్రూపింగ్ స్కేలు, వాటిపై ఆటోమేటిక్ అడ్వాన్సు మెంట్ స్కేళ్ళు నాటి సీనియర్ ఉపాధ్యాయులతోపాటు 1983 డిఎస్‌సి ద్వారా వచ్చిన ఉపాధ్యాయులకు మంచి వేతన స్కేళ్లు లభించాయి. పెన్షనరీ బెనిఫిట్స్ బాగా మెరుగ య్యాయి. 1986 వేతన స్కేళ్ళు, దానిపై అదనపు అర్హతలకు ఇంక్రిమెంట్లు యువతరానికి మంచి ప్రయోజనం కలిగింది.

ఉపాధ్యాయులకు హక్కులు, రాయితీలు సాధించి పెట్టుటకు ఉధృతంగా పోరాటాలు నిర్వహించడం చేస్తూనే మరొవైపు ఉద్యమాన్ని సంఘటితం చేయటం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలకు విస్తరింప చేయడం, యుటియఫ్ పాలసీకి అంకితమైన కేడర్‌ను నిర్మించడంలో ఏవిఎస్ కీలక పాత్ర పోషించారు. అందుకనే ఉపాధ్యాయులు యుటియఫ్‌ను తమ సంస్థగా సొంతం చేసుకొన్నారు. 2000 సం॥ రజతోత్సవం నాటికి లక్ష సభ్యత్వం కలిగిన సంస్థగా అభివృద్ధి చెందింది.

ఈ 25 ఏండ్లకాలంలో సాగించిన ఉద్యమాల వలన ఒనగూడిన వేతన, పెన్షన్, సర్వీసు కండిషన్లలో వచ్చిన ప్రయోజనాలు ఉపాధ్యాయుల హోదాను పెంచాయి. దీనితో సంఘం కూడా ఆర్థికంగా బలబడింది. అనేక జిల్లాల్లో సొంత కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. విజయవాడ, హైదరాబాద్ కార్యాలయాలు ఆయన కాలంలోనే రూపుదిద్దుకున్నాయి. ఉద్యమం ద్వారా ప్రయోజనం పొందిన నాటి ఉపాధ్యాయులు నాటి సంఘం అవసరాలకు అనుగుణంగా ఆర్థికంగా ఆదుకొన్నారు. భవిష్యత్ ఉపాధ్యాయ ఉద్యమానికి అవసరమైన భూమికను ఆయన ఏర్పాటు చేశారు.

ఆయనొక సాధారణ రైతు కుటుంబీకుని బిడ్డ. మొదట హయ్యర్‌గ్రేడ్ తర్వాత సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా వృత్తిలో ప్రవేశించి ఉమ్మడి ఫెడరేషన్ నాయకునిగా తదుపరి యుటియఫ్ ఉద్యమ నిర్మాణం కోసం 16 సం॥ల సర్వీసును వాలంటరీగా వదలిపెట్టడమంటే ఒక్క మాట అనుకొని మరిచిపోయే విషయం కాదు. ఎంత చైతన్యం, ఎంత నిస్వార్థత, నిబద్ధత. ఆయన నాయకత్వంలో సాధించిన ఉన్నత స్కేళ్ళు ఏవీ ఆయన అందుకోలేదు. వారి కుటుంబం బ్రతకటానికి అవసరమైన అలవెన్సు మాత్రమే సంఘం యిచ్చింది. ఆయన చనిపోయే వరకు కుటుంబపరంగా వచ్చిన అమలాపురం మున్సిపల్‌ప్రాంతంలో రావుల చెరువులో చిన్న పెంకుటిల్లే మరణించే నాటికి ఆయన స్థిరాస్తి.

# సుదీర్ఘ పోరాటాలు, ప్రాతినిధ్యాలతో ఇటీవల పరిష్కారమైన కొన్ని ముఖ్య సమస్యలు.....

1. మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలపై ప్రీ ఆడిట్ విధానం తొలగించాలని, నేరుగా ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని గత నాలుగేళ్ళుగా పోరాటాలు, ప్రాతినిధ్యాలు చేశాము. ప్రీ ఆడిట్ విధానం తొలగిస్తూ జి.ఓ.48; తేది.08.02.2013 వచ్చింది.
2. 010 హెడ్ ద్వారా జీతాలు పొందుతున్నప్పటికీ మున్సిపల్ ఉపాధ్యాయులకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ వర్తింపు చేయడంపై కొన్ని ట్రెజరీలలో అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై చేసిన నిరంతర ప్రాతినిధ్యాల వలన మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లయిమ్‌లు చెల్లింపుకు హెడ్ ఆఫ్ అక్కౌంట్ కేటాయిస్తూ జి.ఓ.60, తేది.15.02.2013 విడుదలైంది.
3. **ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్స్ :** సుదీర్ఘ కాలం ఈ ఫైలు నడిచింది. సుమారు 4సార్లు ఆర్థికశాఖ నిరాకరిస్తూ ఫైలు త్రిప్పి పంపింది. మన పోరాటం, పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి ఫలితంగా ఆర్థిక శాఖ అనుమతి లభించింది. మంత్రి, ముఖ్యమంత్రికి ఫైలు సర్కులేషన్‌కు పెట్టారు. త్వరలో విద్యాశాఖ నుండి ఉత్తర్వులు వెలువడనున్నాయి.
4. ఎయిడెడ్ పాఠశాలల్లో పదోన్నతులు తదుపరి రేషనలైజేషన్ చేపట్టుటకు జిఏడి, న్యాయశాఖ అనుమతితో త్వరలో ఉత్తర్వులు రానున్నాయి.
5. 37/2005 యాక్టుకు సంబంధించి ఎమ్మెల్సీలతో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకొంటామని ముఖ్యమంత్రి తెలియజేశారు.
6. అంతరజిల్లా బదిలీలకు సంబంధించిన ఫైలు విద్యాశాఖ తుది మెరుగులు దిద్దుతుంది. జిఏడి అనుమతితో ఈ నెలలో ఉత్తర్వులు విడుదల కానున్నాయి.
7. 2012 డిఎస్‌సి ఉపాధ్యాయులకు నియామక ఉత్తర్వులలో స్కేలు పేర్కొనకపోవడం వలన జీతాల చెల్లింపులు జరగలేదు. దీనిపై డిసెంబర్ 31న పాఠశాల విద్య కార్యదర్శి, డిఎస్‌సిలతో ప్రాతినిధ్యాలు చేశాము. తదుపరి దీనిపై విద్యాశాఖ యిచ్చిన ఉత్తర్వులు ఉపయోగపడలేదు. మరల ట్రెజరీ అధికారుల నుండి అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై డిటిఏ, విద్యాశాఖ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్ళాము. మార్చి 4న డైరెక్టరేట్ ముట్టడి చేస్తామని తేది.25.02.2013న పత్రికా ప్రకటనలు చేశాము.

మార్చి 27నాడు విద్యాశాఖ కార్యదర్శితో ప్రాతినిధ్యం చేయగా అదే రోజు జీతాల చెల్లింపుకు స్పష్టమైన వివరణ ఉత్తర్వులు యివ్వాలని పాఠశాల డైరెక్టర్‌కు ఆదేశాలిచ్చారు. ఆర్‌సి నం.6921; తేది.28.02.2013న డిఎస్‌సి నుండి డిటిఏకు లేఖ పంపడంతో జీతాల సమస్య పరిష్కారమైంది.

## ఉద్యమ ప్రభావశీలి అప్పారి

ఉద్యమం ద్వారా యువతరానికి అందుబాటులోకి వచ్చిన అనేక హక్కులు, రాయితీల గురించి చెబుతూ 'వడ్డించిన విస్తరి మీ జీవితం' అనేకవి వాక్కును తరచూ ఉటంకించేవారు.

నేటి యువతరం తాము అనుభవిస్తున్న హక్కులు ఎలా వచ్చాయో అర్థం చేసుకోవాలి. ఉద్యమంలో పాల్గొనడం ద్వారా మరిన్ని సాధించాలి. అధికారంలోకి వచ్చిన 4 నెలలకే రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం 2004లో తీసుకొచ్చిన కొత్త పెన్షన్ ఉత్తర్వుల వలన ఉపాధ్యాయ రంగంలో లక్షమందికి పాత పెన్షన్ లేకుండాపోయింది. ఉన్నది ఊడగొడితే తిరిగి సాధించుకోవడం ఎంత కష్టంగా ఉందో చూడండి.

వ్యక్తిగతం నుండి ఉద్యమం వరకు ఆయనతో పరిచయమున్న వేలవేలమంది నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులను ప్రభావితం చేసిన ఉద్యమ ప్రభావశీలిగా వెంకటస్వామి గారిని చెప్పవచ్చు.

చెన్నుపాటి ఆశయాలకనుగుణంగా ఆవిర్భవించిన సంస్థ యుటియఫ్ అని ఏవిఎస్ చెబుతుండేవారు. అవే ఆశయాలు ఆచరించి చూపిన ఏవిఎస్ అడుగుజాడల్లో నడుద్దామని, యుటియఫ్ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళాదామని ప్రతిజ్ఞ చేద్దాం.

**అమరజీవి అప్పారి వెంకటస్వామి స్ఫూర్తితో హక్కుల రక్షణకై ప్రభుత్వ విద్యారంగ పరిక్షణకై ఉద్యమిద్దాం!**

## గెస్టు టీచర్ల పోరాటానికి యుటియఫ్ మద్ధతు

డిమాండ్ల సాధన కోసం నిరవధిక దీక్ష చేస్తున్న గెస్టు టీచర్ల పోరాటానికి యుటియఫ్, ఎమ్మెల్సీలు మద్దతు ప్రకటించారు. గెస్టు పదం తొలగించి సిఆర్‌టిలుగా గుర్తించాలని, సర్వీసుకు భద్రత కల్పించాలని, మహిళా ఉపాధ్యాయులకు వేతనంతో కూడిన ప్రసవ సెలవు 180 రోజులు యివ్వాలని, సంవత్సరంలో 12 నెలలకు వేతనాలు యివ్వాలని, టీచర్లకు 16 వేలు, లెక్చరర్లకు 19వేలు వేతనంగా నిర్ణయించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గత 37 రోజులుగా రిలే దీక్షలు చేపట్టిన టీచర్లు ప్రభుత్వం స్పందించని కారణంగా నిరవధిక దీక్షగా పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్. నారాయణ, ఐ.వెంకటేశ్వరరావులు శిబిరాన్ని సందర్శించి వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం గెస్టు టీచర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని, సమస్యలపై స్పందించకుండా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని, టీచర్ల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రమోహన్, కార్యదర్శి భాస్కర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి పగడాల లక్ష్మయ్య ఇందిరాపార్కు వద్ద జరుగుతున్న గెస్టు టీచర్ల ఆందోళనలో పాల్గొని మద్దతు ప్రకటించారు.

# ఉద్యమ సూరీడు వత్సవాయి

ఐ.వెంకటేశ్వరరావు
యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి



వి.సూర్యనారాయణ రాజు
జననం : 06.06.1940 మరణం : 26.03.1993

ఈ ఉద్యమ జీవి భౌతికంగా నిష్క్రమించి 20 ఏండ్లు గడిచింది. యుటియఫ్ ఉద్యమ ప్రస్థానంలో, రాష్ట్ర ఉద్యమంలోను, తూర్పుగోదావరి జిల్లా ఉద్యమంలోను తనకంటూ ప్రత్యేక పందాతో ఉద్యమాన్ని నిర్మించిన **వత్సవాయి సూర్యనారాయణరాజు** పాత్ర చిరస్మరణీయం, యుటియఫ్ ఆవిర్భావం మొదట రాష్ట్ర కార్యాలయం అమలాపురంనుండే పని చేసింది. సంఘ రిజిస్ట్రేషన్ కాకినాడలోనే జరిగింది. ఏవిఎస్‌కు వెన్ను దన్నుగా నిలిచి విఎస్ అమలాపురం మున్సిపల్ శాఖ ఉద్యమ బాధ్యతలు చూస్తున్నా విఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఆనాడు ఎలిమెంటరీ, హైస్కూళ్ళు, మేనేజ్‌మెంట్లలో పోటీ సంఘాలను కట్టడిచేసి నాడు 3వేల సభ్యత్వంతో ఏర్పడిన సంఘాన్ని ఆయన మరణించే నాటికి (తేది. 26.03.1993) 7500 సభ్యత్వంతో ముందుకు నడిపించిన ధీశాలి. 57 మండలాలు 9 పట్టణాలకు ఉద్యమాన్ని విస్తరింపచేయడంలో, యువతరాన్ని ఉద్యమ కారులుగా తీర్చిదిద్దడంలో ఆయన కృషి మరువలేము. ఐక్య ఉద్యమాలను అత్యంత మెలకువగా నడిపారు. ఆ 20 ఏండ్ల కాలంలో జిల్లా కార్యాలయాలు, సమితి, మండల కేంద్రాలలో సమస్యల పరిష్కారానికి లెక్కలేనన్ని పోరాటాలకు నాయకత్వం వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. 'జనంతో వస్తారు సాధించుకుపోతారు' అనేది రాజకీయ నాయకులు, అధికారుల మాటగా వినపడేది. రాజకీయ పెత్తందారులను కూడా ఆయన వదలి పెట్టలేదు. నిరంకుశ అవినీతి అధికారులకు ఆయన పేరు సింహ స్వప్నం. ఒక ఉపాధ్యాయుని అక్రమ బదిలీని అడ్డుకోవడానికి పిలుపునిచ్చినందుకు ఎమెర్జెన్సీ డిటెన్యూగా 6 నెలలు రాజమండ్రి జైలులో నిర్బంధించబడ్డారు. పతాక గేయ రచయిత కదలి గంగిశెట్టి బలవంతంగా రిటైర్ చేయబడ్డారు. తదుపరి ఇద్దరూ ఉద్యోగాల్లో చేరితే ఉపాధ్యాయ లోకం వీరికి నీరాజనాలు పట్టింది.

ఉమ్మడి ఫెడరేషన్ రెండుసార్లు చీలినప్పుడు సంఘం చెక్కుచెదరకుండా కాపాడారు. ఆయన సంపాదకత్వంలో నడిపిన 'వాయిస్ ఆఫ్ టీచర్సు' ఉద్యమానికి పదునైన ఆయుధంగా పనిచేసింది.

విజయవాడ, హైదరాబాద్ భవన నిర్మాణానికి తూర్పుగోదావరి జిల్లా నుండి పెద్ద మొత్తాలు సేకరించి పంపారు. అమలాపురం ఎంప్లాయిస్ హోమ్ కోసం దాతల నుండి నిధులు సేకరించి ఉద్యమ కేంద్రంగా అభివృద్ధి చేశారు. తూర్పుగోదావరి జిల్లా యుటియఫ్ కార్యాలయం (కాకినాడ కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో స్థలం సేకరించి) నిర్మించడంలో ముఖ్యపాత్ర పోషించారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినా, అగ్ని ప్రమాదాలు జరిగినా విరాళాలు పోగేసి యుటియఫ్‌గా సహకారం అందించేవారు. ఉద్యమంలో పనిచేస్తున్న క్రమంలోనే ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది. ఉమ్మడి ఫెడరేషన్ నుండి ఎదిగి వచ్చిన కార్యకర్తగా, నాయకునిగా 1974 నుండి జిల్లా ప్రధానకార్యదర్శిగా కొంతకాలం జిల్లా అధ్యక్షునిగా చనిపోయే నాటికి 10 సం॥లు రాష్ట్ర కార్యదర్శిగా యుటియఫ్ మరియు ప్రజాతంత్ర ఉద్యమాలకు ఆయన చేసిన కృషి, సాధించిన విజయాలను ఎన్నటికీ మరువలేము. 20వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలు గుర్తు చేసుకొందాము. వారి మార్గాన్ని ముందుకు తీసుకెళ్దాం.

# పాలకుల ప్రజావ్యతిరేక విధానాల కట్టడికి - సమ్మెలే సమాధానం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 20 ఏండ్లుగా దేశంలో, రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా భారత కార్మికవర్గం ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇప్పటికే నిర్వహించిన 14 దేశవ్యాపిత సమ్మెలతో సమాధానం చెప్పారని యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తేది. 20.02.2013న పశ్చిమకృష్ణ జెఏసీ ఆధ్వర్యంలో విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా శిబిరాన్ని ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2013 ఫిబ్రవరి 20,21 తేదీల్లో జరుగుతున్న రెండు రోజుల సమ్మె చారిత్రాత్మకం అన్నారు. పెన్షన్ ప్రైవేటీకరణ బిల్లును (పిఎఫ్ఆర్‌డిఏ) గత ఎనిమిదేండ్లుగా పోరాడి అడ్డుకోగలిగామన్నారు. 3 లక్షల కోట్ల పెన్షన్ నిధులను కార్పొరేట్ శక్తుల వ్యాపార వృద్ధి కోసం, బహుళజాతి కంపెనీలు జూదం ఆడడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించడం సిగ్గుచేటన్నారు. ఈ రోజు హ్యాపీ రిటైర్మెంట్ అంటున్నాము. ఈ బిల్లు ఆమోదం పొందితే డెత్ రిటైర్మెంట్‌గా భావించాల్సి వుంటుందన్నారు. భారత కార్మికవర్గం పోరాడి సాధించుకొన్న అనేక హక్కులు, రాయితీలు ప్రపంచీకరణ విధానాలు హరించివేస్తున్నాయన్నారు. పోరాడి పెంచుకున్న వేతనాలు పెరిగిన ధరల్లో ఆవిరైపోతున్నాయన్నారు. అన్నీ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రజలను పెద్దఎత్తున దోపిడీ చేసే దానికి ప్రభుత్వమే సహకరిస్తుందన్నారు. ఈ ప్రభుత్వ 'స్కాం ఆద్మీల' కోసమే పని చేస్తుందని ఎద్దేవా చేశారు.

కృష్ణా జిల్లా జెఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్ ధర్నాకు అధ్యక్షత వహించారు. జెఏసీ నాయకులు మహ్మద్ ఇక్బాల్, మధుసూదనరాజు, పి.వాసు, సిఐటియు ప్రధానకార్యదర్శి డి.వి.కృష్ణ సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను అభినందించారు. రెండు రోజుల దేశ వ్యాపిత సమ్మె జయప్రదం కావడం ద్వారా ప్రభుత్వానికి ఒక హెచ్చరిక అందించ గలిగామన్నారు.

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY
ఐక్య ఉపాధ్యాయ
ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

# స్పెషల్‌డ్రైవ్ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయండి

ఉపాధ్యాయ ఉద్యమ చైతన్యదీప్తి, విజ్ఞాన భాండాగారం "ఐక్య ఉపాధ్యాయ" మాసపత్రిక. పత్రికలో వచ్చే శీర్షికలు, వ్యాసాలు, సర్వీసు సమస్యలకు లభించే పరిష్కారాలు, ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులు ఉపాధ్యాయులందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి. ఐక్య ఉపాధ్యాయ చదివి దాచుకోదగిన పత్రిక కనుక విశాల ఉపాధ్యాయ లోకానికి ఐక్య ఉపాధ్యాయను చేరువ చేయడం యుటియఫ్ కార్యకర్తల కర్తవ్యం. అందుకే సంఘ నిర్మాత అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి రోజైన మార్చి 21 నుండి ఏప్రిల్ 20 వరకు నెలరోజుల పాటు ఐక్య ఉపాధ్యాయ చందాల చేర్పింపును ప్రత్యేక కార్యక్రమంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడిని కలిసి ఐక్య ఉపాధ్యాయ చందాదారునిగా చేర్పించేందుకు కృషి చేయాలని యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

ఆ మేరకు యుటియఫ్ రాష్ట్ర, జిల్లా, మండల / పట్టణ శాఖల కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు అందరూ నెలరోజుల పాటు ప్రత్యేక కేంద్రీకరణతో ఐక్య ఉపాధ్యాయ చందాల చేర్పింపు క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలని కోరుతున్నాము.

**ఐక్య ఉపాధ్యాయ చందా రేట్లు**

| | |
|---|---|
| సంవత్సరానికి | ₹ 100/- |
| 5 సంవత్సరాలకు | ₹ 450/- |
| 10 సంవత్సరాలకు | ₹ 850/- |

సంపాదకవర్గం
ఐక్యఉపాధ్యాయ

**(11వ పేజీ తరువాయి)**

## మహిళా సాధికారత

భారత దేశంలో పెట్టుబడిదారీ సమాజ అభివృద్ధి క్రమం మిగిలిన దేశాలకంటే భిన్నంగా జరిగింది. మిగిలిన దేశాలవలె ఇక్కడ పితృస్వామ్య మరియు కుల వ్యవస్థతో కూడుకొని వున్న పాత వర్గాన్ని విచ్ఛిన్నం చేయడంగానీ, ఆ పాతవర్గం స్థానంలో ఒక కొత్త వర్గం యొక్క సృష్టిగానీ జరగలేదు. అందువలననే మన దేశంలో ఒక వైపు ఖాప్ పంచాయితీల వర్గం మరోవైపు అదే రీతిలో వున్న అలగా జనం కన్పిస్తున్నారు.

ఈ విషయాలన్నింటికీ, మహిళా సాధికారతకు సంబంధమేమిటనే ప్రశ్న ఉదయించవచ్చు. వ్యవస్థలోని వలసవాద దోపిడీకి వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో మహిళా సాధికారత అంశం కూడా ఒక భాగమే. కానీ మన సజంలో పితృస్వామ్య భావజాలంతో వున్న పాత వర్గం కొనసాగడం వలన, మరియు సమాజం పట్ల ముఖ్యంగా మహిళల పట్ల నేర మనస్తత్వం కలిగివుండే అరాచక జనం పెద్దయెత్తున పెరగడం వలననూ మహిళా సాధికారతకై జరిగే కృషి వెనుక పట్టుపట్టింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మొత్తం సమాజ విముక్తికై ముందుకు వచ్చిన వలసవాద వ్యతిరేక పోరాటాలకు వ్యతిరేకంగా ప్రచారం మొదలైంది. దీని ప్రభావం అన్ని రంగాలతోపాటు మహిళా సాధికారతపై కూడా పడింది.

ఇంతేకాక ఒకవైపు పాతవర్గాన్ని విచ్ఛిన్నం చేయలేకపోవడం మరొక వైపు కొత్త వర్గాన్ని నిర్మించలేని బలహీనత. ఈ రెండు లక్షణాల మధ్య ఒక గతితార్కిక సంబంధం వున్నది. పితృస్వామ్య ఆధిపత్యాన్ని ఎదిరించి పట్టణ ప్రాంతాలలో అనేక రంగాలలో ముందుకు పోతున్న మహిళలపైన వారి హక్కులపైనా వారి గౌరవంపైనా ఈ అరాచక శక్తులు దాడులకు తెగబడుతున్నాయి. మహిళలను పితృస్వామ్య ఆధిపత్యంలోనే అణచిపెట్టాలనీ, వారి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను హరించాలనే పట్టుదలతో ఈ అరాచక శక్తులు పనిచేస్తుంటాయి. ఢిల్లీలో ఈ మధ్య ఒక యువతిపై జరిగిన దారుణ అత్యాచారం, హత్య ఘటనను దీనికి దృష్టాంతంగా మనం చూడవచ్చు. నిజానికి ఈ నేరానికి పాల్పడిన దుండగులకు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేసిన నిరసన కారులలో చాలా మంది వాదన పితృస్వామ్య ఆధిపత్యానికి ఊతమిచ్చేలా వుంది. వారి వాదన ప్రకారం అత్యాచారానికి గురైన మహిళ బ్రతికినా కూడా ఒక జీవచ్ఛవం లాంటిదేనని ఒక సీనియర్ మహిళా రాజకీయవేత్త కూడా ఇదే భావనను వ్యక్తీకరించారు.

మహిళా సాధికారత అనే బృహత్కార్యాన్ని సాధించాలంటే సమాజంలోని ఈ మూలాలపై పోరాడాల్సి వుంది. రాజకీయ వ్యవస్థలోని పోరాట వ్యతిరేక భావజాలం మహిళా సాధికారత సాధనకై జరిగే పోరాటాన్ని నిరుత్సాహ పరచకూడదని నా భావన. మన దేశంలో మహిళా సాధికారత అనేది మొత్తం ప్రజల విముక్తితో ముడిపడి వున్నదనేది ఈ సందర్భంగా నేను చెప్పదలచుకొన్నాను. ఆ సమస్యపై పోరాడుతూనే దాని మూలాలను కూడా గమనంలో వుంచుకోవాలి. నిజానికి మహిళా విముక్తికై సాగించే పోరాటం మిగిలిన ఇతర పోరాటాలతో కలిసి చేసినప్పుడు మరింత బలపడుతుంది.

మహిళా విముక్తికై పోరాటాలు జరిగినప్పుడే కులపరమైన అణచివేతపై జరిగే పోరాటం విజయవంతమవుతుందని మా యూనివర్శిటీకి చెందిన చరిత్రకారిణి సువీర జైస్వాల్ వాదన. దీనిని ఇంకో విధంగా కుల దురహంకారంపై పోరాడుతూనే మహిళా విముక్తికై పోరాటాలు జరిపినప్పుడు అవి జయప్రదమవుతాయని కూడా చెప్పవచ్చని నేను భావిస్తాను.

భారత దేశం లాంటి దేశాలలో నూతన సరళీకరణ విధానాల విషవలయం వలన మహిళా సాధికారత క్రమం వెనుకపట్టు పడుతున్నది. కనుక ఒక విశాల వేదిక ద్వారా పోరాట క్రమాన్ని కొనసాగించినప్పుడు మహిళా సాధికారత విషయంలో మనం ముందడుగు వేయగలుగుతాము.




# విద్యా మార్కెట్‌లో వాల్‌మార్ట్ ప్రవేశం

'ప్రభుత్వ స్కూళ్లపై కేంద్రీకరణతో ధర్మాదాయ స్కూళ్లకు మంగళం' ఇది చైనా ఆంగ్ల పత్రిక 'గ్లోబల్ టైమ్స్'లో ఫిబ్రవరి చివరివారంలో ప్రచురితమైన ఒక వార్త శీర్షిక. సరిగ్గా అదే రోజు లాస్ ఏంజల్స్ నగరంలోని ప్రభుత్వ స్కూళ్ల ప్రయివేటీకరణకు 'వాల్‌మార్ట్' సంస్థ కోట్ల డాలర్లను ఖర్చు చేసిందని అమెరికా మీడియా వెల్లడించింది. ఈ సమయంలోనే అమెరికాలో ఒబామా సర్కార్ 'పొదుపు' చర్యల కారణంగా 50వేల మంది ప్రభుత్వ టీచర్ల ఉద్యోగాలు హరీ మంటాయనే వార్తలు మరోవైపు.

ఒకటి సోషలిస్టు ప్రభుత్వం ఉన్న దేశం, మరొకటి అసలు సిసలైన పెట్టుబడిదారీ దేశం. ఏ వ్యవస్థ పోకడ ఎలా ఉంటుందో ఒకే రంగానికి చెందిన పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. పిల్లలకు సూది మందు వేయాల్సి వచ్చినపుడు నొప్పిని తక్కువ చేసి మైమరపించేందుకు చేసే తతంగం తెలిసిందే. అమెరికాలో ఈనెల ఒకటి నుంచి అమలు జరుపుతున్న బడ్జెట్ కోతల తీవ్రతను తగ్గించి చూపేందుకు ఒబామా సర్కార్ అదే పని చేసింది. నిధుల కోత అమలుకు ముందు అధ్యక్ష భవనం వైట్ హౌస్ విడుదల చేసిన ఒక ప్రకటనలో పదివేల టీచర్లకు లేఆఫ్ విధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అమలులోకి వచ్చిన తరువాత విద్యాశాఖ మంత్రి అర్నె డంకన్ మాట్లాడుతూ ఇప్పటికే కొందరు టీచర్లను ఇంటికి పంపారని, మొత్తం 40వేల మందిని తొలగించవచ్చని అసలు విషయాన్ని చెప్పారు. ఆచరణలో ఇంతకంటే ఎక్కువ మందిని తొలగించినా ఆశ్చర్యపోనవసరం లేదు.



ఎం.కోటేశ్వరరావు
ప్రముఖ పాత్రికేయులు

ఒబామా సర్కార్ ఈ ఏడాది 8,500 కోట్ల డాలర్ల మేరకు వివిధ శాఖల బడ్జెట్‌లో కోత పెట్టాలని నిర్ణయించింది. దీనిలో విద్యారంగం వాటా 250 కోట్ల డాలర్లు. ఒబామా సర్కార్ తీసుకున్న చర్యలను కొందరు 'పొదుపు బాంబు'గా వర్ణించారు. దాని పేలుడుకు ఈ ఏడాది అమెరికాలో ఏడున్నరలక్షల నుంచి పది లక్షల వరకు ఉన్న ఉద్యోగాలు ఊడతాయి. అప్పుడే పుట్టిన పిల్లల పోషకాహారానికి 35.3కోట్ల డాలర్ల కోత పడుతుంది. మరో 30వేల మంది అల్పాదాయ వర్గాల పిల్లలు సంరక్షణ సేవలను, 70వేల మంది పిల్లలు కెజి పాఠశాల అవకాశాలను కోల్పోతారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల బడ్జెట్‌కు ప్రతి ఏడాది కోత పెడుతున్న కారణంగా 2008తో పోల్చితే ఇప్పుడు 35శాతం తక్కువ. పిల్లలు ఎక్కువ కావాల్సిన పరిస్థితి అక్కడ ఏర్పడింది. ఇప్పుడు మన ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్నవారిలో అత్యధికులు బలహీనవర్గాల వారి పిల్లలే. అమెరికాలో ప్రభుత్వ స్కూళ్ల ఎత్తివేతలతో ఆఫ్రో-అమెరికన్లు, లాటినోల వంటి బలహీన వర్గాల పిల్లలు నష్టపోనున్నారు. చివరకు ప్రత్యేక విద్య అవసరమైన 18లక్షల మంది విద్యార్థులకు ఉద్దేశించిన కార్యక్రమానికి కూడా 100 కోట్ల డాలర్ల కోత పడింది. ఒబామా సర్కార్ తలపెట్టిన కోతల గురించి జనవరి ఒకటవ తేదీ నుంచే చర్చ జరుగుతోంది. అనివార్యం అని ముందే గ్రహించిన కొన్ని జిల్లాల స్కూళ్ల అధికారులు ఉదాహరణకు పశ్చిమ వర్జీనియాలోని కన్వాహా కౌంటీలోని కొందరు టీచర్లకు కోత అమలులోకి వచ్చిన మార్చి ఒకటవ తేదీకి ముందే తొలగింపు అదేశాలు అందాయి. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రే స్వయంగా చెప్పారు. అయితే విమర్శలు రావటంతో తాను టీచర్ల తొలగింపు అని చెప్పి ఉండాల్సింది కాదని, టీచర్ పోస్టుల రద్దు అని ఉండాల్సిందని అందరం పాఠాలు నేర్చుకోవాలి కదా అని సవరించుకున్నాడు. 'అతని కంటే ఘనుడు అచంట మల్లన్న' అన్నట్లు సదరు కౌంటీ సూరింటెండెంట్ ఆ టీచర్లకు బదిలీ నోటీసులు అంది ఉండవచ్చని, వారు రెగ్యులర్ టీచర్లు కాదు, బడ్జెట్‌కోతతో సంబంధం లేదని సమర్థించుకున్నాడు. కాన్సాస్ జిల్లా అధికారి వాకర్ మరింత స్పష్టంగా మాట్లాడుతూ 'బడ్జెట్ కోతలతో నిమిత్తం లేకుండా ముందే కొన్ని విద్యా పథకాలకు కోత పెట్టాల్సి వచ్చింది. దీన్ని తప్పించగలమని నేను అనుకోవటం లేదు, నేను వాస్తవ వాదినని, నాకెలాంటి భ్రమలు లేవు, అందువలన అలాంటి చర్యలతో మేము ముందుకు పోక తప్పదు' అన్నాడు.

కుక్కను కొట్టదలచుకుంటే దానికి పిచ్చిదని ముద్ర తగిలిస్తే ఎవరి నుంచీ అభ్యంతరం ఉండదు. మన రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్న సమయంలో ప్రపంచబ్యాంకు అదేశాల మేరకు ప్రయివేటీకరణకు పూనుకోక ముందు పత్రికల్లో ఏ శాఖలో ఎంత అవినీతి ఉంది అన్న కథనాలు పుంఖాను పుంఖాలుగా వెలువడ్డాయి. అవన్నీ ప్రభుత్వం డబ్బిచ్చి కొన్ని సంస్థలతో తయారు చేయించిన నివేదికల సారం. అలాగే అమెరికాలో కొన్ని సంవత్సరాలుగా 'పాఠశాల ఎంపిక' పేర్లతో పాఠశాల విద్య సంస్కరణలపై ఒక చర్చను నడుపుతున్నారు. దీనికి కోట్ల డాలర్ల సొమ్ము ఖర్చు చేస్తున్నారు. ఈ వేదికపై ఎవరేమి మాట్లాడినా చివరగా 'నే చెప్పేదేమిటంటే ప్రభుత్వ

స్కూళ్లలో ప్రమాణాలు పడిపోయాయి కనుక వాటిని ప్రయివేటీకరించాలి' అని ముక్తాయించి కూర్చుంటారు. ఇందుకు గాను మన దేశంలో చిల్లర దుకాణాలు పెట్టేందుకు సిద్దం అవుతున్న అమెరికా బడా కంపెనీ వాల్‌మార్ట్ యజమానులు 2005 నుంచి ఇప్పటికే వందకోట్ల డాలర్లు విరాళంగా ఇచ్చారంటే నమ్మాలి మరి.

చిల్లర దుకాణాల్లో సరుకులు అమ్ముకొనే వారు ఇంత మొత్తం ఎందుకు ఖర్చు చేశారని ఎవరైనా అనుకోవచ్చు. మంగళగిరి పానకాల రాయుడైనా ఎప్పుడైనా ఇంక పానకం చాలని అంటాడేమోగాని వ్యాపారవేత్తలెవరూ మాకిక డబ్బు అవసరం లేదని అనరు. అంటే మన దేశంలో ఇన్ని కుంభకోణాలు, లక్షల కోట్ల లూటీ జరిగి ఉండేది కాదు. పెట్టుబడిదారులు ఎక్కడ లాభం ఉంటే అక్కడకు పరుగులు తీస్తారు. ప్రపంచ వ్యాపితంగా విద్యావ్యాపారం మంచి లాభాలు తెచ్చేదిగా ఉంది. అందుకే స్కూళ్ల స్వాధీనానికి అమెరికాలోని కార్పొరేట్ కంపెనీలన్నీ పావులు కదుపుతున్నాయి. మన రాష్ట్రంలో ప్రయివేటీకరణను ముందుకు తీసుకుపోయేందుకు ఇక్కడి కోటీశ్వరులు 'నాంది' ఫౌండేషన్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. ప్రపంచ బ్యాంకు తెలుగు దేశం పార్టీ సహకారంతో మన రాష్ట్రాన్ని తన పథకాలకు ప్రయోగశాలగా చేసుకున్నట్టే వాల్‌మార్ట్ సంస్థ లాస్ ఏంజల్స్ నగరాన్ని ఎంచుకుంది. చార్టర్ స్కూళ్ల పేరుతో ప్రయివేటు స్కూళ్ల ఏర్పాటుకు కొందరు వ్యక్తులకు నియమించిన వాల్‌మార్ట్ యాజమాన్యం ఆ వ్యక్తులు ఏర్పాటు చేసిన సంస్థలకు విరాళాల రూపంలో సొమ్ము అందచేసింది. ఆ సంస్థల బోర్డులలో వాల్‌మార్ట్ యాజమాన్య కుటుంబ సభ్యులు ఉంటారు. ప్రయివేటీకరణను సమర్థించే రాజకీయ నాయకులు, వారు ఏర్పాటు చేసిన కమిటీలకు కూడా వాల్‌మార్ట్ యజమానులైన వాల్టన్ కుటుంబ సభ్యులు గత పది సంవత్సరాలతో రెండున్నర కోట్ల డాలర్ల విరాళాలు అందచేశారు. వారు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో పోటీ చేసి గెలవటం విద్యా ప్రమాణాలపై దాడి చేసి ప్రయివేటీకరణకు సుముఖత తెలపటమే నిరంతరం చేయాల్సింది. వాల్‌మార్ట్ ఛైర్మన్ రోబ్ వాల్టన్ కుమార్తె కారీ వాల్టన్‌ను గ్రిగ్ పెనెర్ వివాహం చేసుకున్నాడు. కాలిఫోర్నియా రాష్ట్రంలో ప్రీ స్కూలు విద్య పథకాన్ని పిల్లలందరికీ అమలు జరిపేందుకు తలపెట్టిన ఆరాష్ట్ర ప్రభుత్వ యత్నాన్ని అడ్డుకొనేందుకు 2006లో గ్రెస్ పెనెర్ రెండున్నర లక్షల డాలర్లు ఖర్చు చేశాడు. ఈ విధంగా ప్రీస్కూల్ టీచర్ ఉద్యోగాలు రాకుండా అడ్డుపడ్డారు. నగరపాలక సంస్థ నిధులను ప్రభుత్వ స్కూళ్లకు మళ్లించరాదని కోరే వ్యక్తులు ఎన్నిక కావటానికి వాల్టన్ కుటుంబం పదిలక్షల డాలర్ల విరాళం ఇచ్చింది. పలు పేర్లుతో ఏర్పాటు చేసిన ప్రయివేటు స్కూళ్లకు 8.43కోట్ల డాలర్లు 'దానం' చేసింది. ఇదంతా ప్రభుత్వ స్కూళ్లకు వ్యతిరేకంగా వాతావరణాన్ని సృష్టించేందుకే. స్కూళ్లలో ప్రమాణాలను మదింపు చేసేందుకు ప్రభుత్వ స్కూళ్లను ఒక ప్రమాణం, ప్రయివేటు స్కూళ్లకు ఒక ప్రమాణాన్ని పాటించే విధంగా ఈ కుటుంబం పావులు కదిపింది.

అయితే వాల్‌మార్ట్ యాజమాన్యం ఎంత చేసినా ప్రయివేటు స్కూళ్ల ప్రమాణాలు అంతమాత్రమే అని తేలింది. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనంలో కేవలం 17శాతం ప్రయివేటు స్కూళ్లే మెరుగైన విద్యను అందిస్తున్నాయని, 37శాతం స్కూళ్లలో విద్య పరమనాసిరకంగా ఉందని తేలింది. ఈ ప్రయివేటు స్కూళ్ల బండారాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి స్కూళ్లపై తనిఖీని పటిష్టంగా నిర్వహించాలని ఆ విశ్వవిద్యాలయం ప్రభుత్వానికి ఈ నెలలోనే సూచించింది.

ప్రయివేటు స్కూళ్ల నిర్వాహకులు వాగ్దానం చేసిన విధంగా అక్కడ ప్రమాణాలు ఉండటం లేదని మరొక పరిశోధన కూడ స్పష్టం చేసింది. గత ఏడాది అమెరికా విద్యాశాఖ ఇనస్పెక్టర్ జనరల్ కార్యాలయం విడుదల చేసిన ఆడిట్ నివేదికలో ఫెడరల్(కేంద్ర) చట్ట ప్రకారం ప్రయివేటు స్కూళ్లను పర్యవేక్షించేందుకు అవసరమైన సామర్థ్యం కాలిఫోర్నియా రాష్ట్ర విద్యాశాఖకు లేదని పేర్కొన్నది. దేశంలోనే అత్యధికంగా కాలిఫోర్నియాలోని లాస్ ఏంజల్స్ జిల్లాలో లక్షమంది ప్రయివేటు స్కూళ్ల విద్యార్థులున్నారు. మొత్తం జిల్లా విద్యార్థులలో వారు పదిహేను శాతం మంది.

అమెరికాలోని అత్యంత ధనిక కుటుంబాలలో వాల్టన్ ఒకటి. అది ఏర్పాటు చేసిన వాల్‌మార్ట్ దుకాణాలలో పనిచేసే ఉద్యోగులకు అతి తక్కువ వేతనాలు, ఇతర సౌకర్యాలేమీ ఉండవన్నది జగద్విదితం. అలాంటి కుటుంబం నిర్వహించే స్కూళ్లలో టీచర్లకు వేతనాలు మాత్రం ఎక్కువ ఇస్తుందా? ప్రభుత్వ టీచర్లతో పోల్చితే అతి తక్కువ వేతనాలతో తన ప్రయివేటు స్కూళ్లలో పనిచేయిస్తున్నట్లు వెల్లడైంది. దుకాణాలలో వస్తు విక్రయ అనుభవం తప్ప విద్యారంగంలో ఏమాత్రం అనుభవం లేని వాల్‌మార్ట్ వంటి సంస్థలు విద్యారంగాన్ని కబళించేందుకు పూనుకున్నాయి. అందుకు అధికారంలో ఎవరున్నా అలాంటి వాటికి సహకరిస్తున్నారు. అమెరికాలో 5-18 సంవత్సరాల మధ్య వయస్సున్న విద్యార్థులకు బోధన నిమిత్తం అక్కడి ప్రభుత్వం ఎటా 50000 కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. దీన్ని వాల్‌స్ట్రీట్ కార్పొరేట్‌లు తమ పరిభాషలో కె-12 మార్కెట్ అని పిలుస్తారు. దీన్ని స్వాధీనం చేసుకుంటే అంత మొత్తాన్ని అటు ప్రభుత్వం నుంచి ఇటు తలిదండ్రుల నుంచి పిండుకోవచ్చని అక్కడి వాణిజ్య సంస్థలు నిర్ణయానికి వచ్చాయి. రోబ్ లిటిల్ అనే పెద్ద మనిషి ఇలాంటి సలహాలు ఇవ్వటంలో పేరు మోశాడు. ఇతగాడు ఇలాంటి ప్రజావ్యతిరేక, పెట్టబడిదారీ అనుకూల సలహాలు ఇవ్వటంలో పేరు మోసిన బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్‌లో భాగస్వామి. అమెరికాలోని పాఠశాల, కళాశాల విద్యపై చేస్తున్న ఖర్చు అక్కడి జిడిపిలో తొమ్మిది శాతం ఉంది. ఇది టెక్నాలజీ, ఇంధన రంగాల కంటే ఎక్కువ. అందుకే ఇంత పెద్ద మార్కెట్‌ను ప్రభుత్వ రంగం నుంచి తప్పించాలని అమెరికన్ కార్పొరేట్లు నిర్ణయించాయి. గతేడాది అలాంటి వంద సంస్థల ప్రతినిధులు న్యూయార్క్ నగరంలో సమావేశమై విద్యా మార్కెట్ అవకాశాలపై చర్చించారు. మన రాష్ట్ర ఇంటర్ విద్యను కార్పొరేట్ శక్తులు ఎలా మింగివేశాయో చూశాము. ఇప్పటికే కార్పొరేట్ సంస్థలు ప్రయివేటు స్కూళ్లలో పెట్టుబడులను కుమ్మరిస్తున్నాయి. వాటికి విద్యార్థులు కావాలంటే ప్రభుత్వ స్కూళ్లను మూతవేయించాలి. అందుకు రెండోవైపు నుంచి నరుక్కువస్తున్నారు.

2005లో ప్రయివేటు స్కూళ్లలో వెంచర్ కాపిటల్ (డబ్బు పెట్టుబడిదార్లు) సంస్థలు కేవలం కోటి30 లక్షల డాలర్లు పెట్టుబడి పెట్టాయి. అలాంటిది గతేడాది కె-12 మార్కెట్‌లో 38.9 కోట్ల డాల్లర్లకు పెరిగింది. ఇలాంటి ప్రయత్నాలకు ప్రతిఘటనలో భాగమే గతేడాది చికాగోటీచర్ల సమ్మె ఇలాంటి కార్పొరేట్లకు దారి సుగమం చేసేందుకు పొదుపు పేరుతో మారొక పేరుతోనో బరాక్ ఒబామా సర్కార్ గత నాలుగు సంవత్సరాలలో మొత్తం మీద విద్యాబడ్జెట్‌లో 35శాతం కోతం పెట్టింది.

# ఇరాహ్ పూలతోట

**టోయిటి మక్లిస్, ఇండోనేషియా**

**– తెలుగు అనువాదం: గోవిందరాజు, రామకృష్ణారావు**

సమావేశం జరుగుతున్న గది గొడవ గొడవగా వుంది. ఒక పక్క వాద్యబృంద సంగీతం, మరోపక్క కొందరు గట్టిగా, మరికొందరు నెమ్మదిగా సాగించే కబుర్లు. టై కట్టుకున్న చాలామంది సిబిరు గ్రామ పెద్దతో చర్చించేందుకు వచ్చారు. వారంతా నగర వాసులు. పూల వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలని వారి సంకల్పం. జకార్తాలో పూలకు మంచి గిరాకీ వుంది.

పెట్టుబడిదార్లకు, రైతులకు మధ్య జరిగే తొలి సమావేశం యిదే. రైతులు వేర్వేరు గ్రామాల నుంచి వచ్చారు. పూల పెంపకంలో వీరికి అనుభవం లేదు. కాబట్టి ముందుగా వీరికి తగు సలహాలివ్వాలి.

సమావేశ స్థలం జనంతో కిక్కిరిసి వుంది. సిబిరు గ్రామ పెద్ద చెప్పే సంగతులు రైతులు వినాలి. తర్వాత నగరం నుంచి వచ్చిన వాళ్ళు కొన్ని అంశాలు వివరిస్తారు. చివరకు పూలతోటలు వేయాలనుకునేవారు తమ పేరు, చిరునామా శ్రీమతి శ్రీకి అందజేయాలి.

పూలతోట వేయడానికి ఎక్కువమంది రైతులు సిద్ధంగా లేనట్టు వెల్లడవుతోంది. పక్కనున్న గ్రామం సిహెజా. ఆ గ్రామ ప్రతినిధిగా వచ్చిన పద్నాలుగేళ్ళ బాలిక పేరు ఇరాహ్. చురుకైన అమ్మాయి. ఆ గ్రామంలోని నేల, వాతావరణం పూల పెంపకానికి అనుకూలంగా వుంటాయి. పూలతోట వేయడానికి ఆ బాలిక ఆసక్తి కనబరిచింది.

ఇరాహ్ తల్లిదండ్రులకు ఆమె ఒక్కర్తె ఆడ సంతానం. జ్యేష్ఠురాలు కూడా. తర్వాత ముగ్గురు మగపిల్లలు. చిన్నప్పటి నుంచీ ఇరాహ్‌కి పూలంటే ఎంతో యిష్టం. రైతు బిడ్డగా మొక్కలు పెంచడం గురించి ఆమెకి బాగా తెలుసు.

ఇరాహ్ పేరు జాబితాలో చేర్చి శ్రీమతి శ్రీ ఒక పుస్తకం యిచ్చింది. అందులో అందమైన ఎన్నో రకాల పూల బొమ్మలున్నాయి. ఆ పుస్తకం శ్రద్ధగా చదవమని శ్రీమతి శ్రీ చెప్పింది. పూల పేర్లు, సిహెజాలో పెంచడానికి అనువైన పూలరకాలు, ఆ మొక్కలు నాటే పద్ధతి, వాడవలసిన ఎరువులు మొదలైన విషయాలు తెలుస్తాయని కూడా తెలియజేసింది. ఇరాహ్ తలూపుతూ పుస్తకం చదువుతానని మాటిచ్చింది.

మూడు నెలల తర్వాత మరో సమావేశం జరుగుతుంది. అప్పటికి సమావేశంలో పాల్గొనే వారందరూ పుస్తకంలోని సంగతులు తెలుసుకొని వుండాలి. తమకు తెలిసిన వాటిని ఆచరణలో పెట్టడానికి అప్పుడు వీలవుతుంది.

ఇరాహ్ యింటికి తిరుగు ప్రయాణమయింది. ఆమె ముఖంలో ఉత్సాహం ఛాయలేవీ లేవు. ఆమెకు చదవడమే రానప్పుడు పుస్తకంలో వున్న విషయాలెలా అర్థం చేసుకోగలుగుతుంది? ఇంట్లో ఎవర్ని అడిగినా ప్రయోజనం వుండదు. పోనీ ఇరుగు పొరుగు వారినెవరినైనా అడిగితే! అబ్బే, అడగకపోవడమే ఉత్తమం అనుకుంది.

ఓహ్! చదువుతానని పుస్తకం తీసుకోవడం ఎంత తెలివి మాలినపనో! ఇప్పుడు విచారిస్తోంది. ఆమె గ్రామంలో నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం అమలులో వుంది. బడిలో చేరిన కొన్ని వారాలకు ఆమెకు టైఫాయిడ్ జ్వరం వచ్చింది. నెలల తరబడి యింట్లోనే ఉండవలసి వచ్చింది. తిరిగి బడికి వెళ్లేటప్పటికి తక్కిన పిల్లల కంటే చదువులో తాను ఎంత వెనకబడి వున్నదీ గ్రహించింది. ఆమెలో బద్ధకం ఏర్పడింది. ఆమెకు ఇంట్లో వుండి పోయేందుకు జ్వరం ఒకసాకుగా దొరికింది. ఆమె చదువు సాగించకపోవడానికి జ్వరమే కారణమని అందరూ నమ్మారు. అలా రెండేళ్ళపాటు ఒకే తరగతిలో వుండి పోయింది. అయితే బొమ్మలు వేస్తూ కాలం గడిపేది. అలా బొమ్మలు, డిజైన్లు వేయడంలో మంచి ప్రావీణ్యం సంపాదించింది. ఆమెకు నిర్బంధ ప్రాథమిక విద్య నుంచి మినహాయింపు ఇచ్చేందుకు చివరకు గ్రామ పెద్ద సమ్మతించాడు. అప్పటి సంగతికి ఇరాహ్ ఇప్పుడు చింతిస్తోంది. ఆ రాత్రి ఆమె కంటికి కునుకురాలేదు.

మర్నాడు ఉదయం ఆమెకు నిద్రమత్తుగా చికాకుగా వుంది. అది గమనించి ఇంట్లో వాళ్ళందరూ కలత చెందారు. "ఒంటరిగా వెళ్ళినందుకా" అని తండ్రి తనలో తననుకున్నాడు. "ఏటా జరిగే పతంగుల పోటీ గురించి చర్చించే నిమిత్తం ముఖ్యమైన సమావేశానికి నేను హాజరు కావాలని ఆమెకి తెలుసుకదా!" అని సర్ది చెప్పుకున్నాడు. ఆ గ్రామంలో పతంగుల పోటీ మరో మూడు నెలల్లో జరుగుతుంది. ఇరాహ్ తండ్రీ, తమ్ముళ్ళూ దీనిపైన ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ఆ పోటీల్లో ఎన్నో బహుమతులు ఉన్నాయి. ఉత్తమ డిజైనుకు కూడా బహుమతి లభిస్తుంది.

సిహెజా గ్రామం ప్రజలు ఉత్తమ డిజైను తయారుచేసే ఆలోచనలో నిమగ్నమయ్యారు. లోగడ చాలా బహుమతులు గెలుచుకున్నారు. ఈసారి కూడా ఇరాహ్ మంచి డిజైను ఇవ్వగలదని ఆశిస్తున్నారు.

"సాధ్యమైనంత శ్రీఘ్రంగా మన గాలిపటం డిజైను గురించి చర్చించుకోవాలి. ఒక అంగీకారానికి వచ్చేందుకు సమయం పడుతుంది. మనకున్న వ్యవధి మూడు మాసాలు మాత్రమే" అని వాళ్ళనుకున్నారు.

"నాకున్నది కూడా మూడు నెలలే ఈ పుస్తకం చదివేందుకు" అని ఇరాహ్ అనుకుంది తన కలలు ఛిన్నాభిన్నమైపోతాయేమోనని బాధపడుతూ గంటలకొద్దీ నేరేడు చెట్టుకింద కూర్చుంది ఆలోచిస్తూ. నీలి ఆకాశం, పర్వత శిఖరం వంక తదేకంగా చూస్తుండిపోయింది. గులాబి తోట ఆమె మదిలో మెదులుతోంది. తన ప్రయత్నం ఫలిస్తే ప్రతిరోజూ గులాబీలను చూడవచ్చు. ఆ సువాసనను ఆస్వాదించవచ్చు. పువ్వుల కోసం ప్రతిరోజూ అత్త సిసిహ్ యింటికి వెళ్ళే పని వుండదు. అత్తకి పూలంటే చాలా అభిమానం. ఆమె నడవలేదు. చక్రాల కుర్చీనే శరణ్యం. పూల అమ్మకం గురించి చింత అవసరం లేదు. అదంతా నగరం వాళ్ళే చూసుకుంటారు. ప్రతిరోజూ గులాబీలు, ఇంకా ఇతర రకాల పూల మధ్య వుండే అవకాశం తలచుకున్నప్పుడు ఇరాహ్ మనస్సు ఆనందంతో నిండిపోతుంది. చిరునవ్వు మరుక్షణం మాయమవుతోంది. "గులాబీ మొక్కల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియనప్పుడు, వాటిని పెంచడం ఎలా? నేనీ పుస్తకం చదవగలిగితే..." ఆమె నిట్టూర్చింది.

తనను పిలుస్తున్నట్టు ఇరాహ్ తమ్ముళ్ళు అరుస్తూనే వున్నారు. ఇరాహ్ మాత్రం మౌనంగా వుండి పోయింది.

మధ్యాహ్నం ఇరాహ్ స్నేహితులు వచ్చారు. పతంగుల గురించి వారు మాట్లాడాలనుకున్నారు. ఆపై సమాధానం కోసం వాళ్ళు పట్టుబడితే ఆమె కోపగించుకుని "నేను మీకు సహాయం చేయను" అంటూ గట్టిగా చెప్పి "వెళ్ళిపోండి" అని అరిచింది. అంతేకాదు. ఏడుస్తూ

**(తరువాయి 22వ పేజీలో)**

# ప్రశ్నోత్తరాలు



**నిర్వహణ : సిహెచ్. రవి, ప్రధాన సంపాదకులు**
**mail : ikyopadhyaya@gmail.com**

ప్రశ్న : **నేను 2013 జులై 31న రిటైర్ అవుతున్నాను. ఆగస్టులో ఇంక్రిమెంటు వుంది. ఆ ఇంక్రిమెంటును కలుపుకొని పెన్షన్ ప్రతిపాదనలు ముందుగానే ఏజికి పంపుకోవచ్చా? ఎంత ముందుగా పంపుకోవచ్చు?**

**- నాగా బత్తుల నరసింహమూర్తి,** నందంపూడి, తూ॥గో॥జిల్లా

జవాబు : అవును. జిఓ నం.235 ఆర్థిక; తేది.27.10.1998 (అ.ద. 16 పే.243) ప్రకారం రిటైర్మెంట్ మరుసటి నెలలో గల ఇంక్రిమెంటును పెన్షన్ లెక్కింపుకు నోషనల్‌గా పరిగణిస్తారు. ఏ.పి.రివైజ్డ్ పెన్షన్ రూల్స్-1980లోని నిబంధనల ప్రకారం రిటైర్మెంటుకు 18 నెలల ముందుగానే పెన్షన్ ప్రతిపాదనలు పంపుకోవచ్చును. రిటైర్మెంట్‌నాటికి ఉండే వేతనం ఆధారంగా పెన్షన్ ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలి. ఏ.జి.కార్యాలయంలో పెన్షన్ కేసుల పరిష్కారానికి సాధారణంగా 45 నుండి 60 రోజుల సమయం తీసుకుంటున్నారు. కనుక ఏప్రిల్ / మే నెలలో మీ పెన్షన్ ప్రతిపాదనలు పంపించుకుంటే మంచిది.

ప్రశ్న : **నేను ఎస్‌జిటిగా పనిచేస్తున్నాను. డిగ్రీలో మాథ్స్, ఫిజిక్స్, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ ఆప్షనల్స్‌గాను, బి.ఇడిలో మాథ్స్, ఫిజికల్ సైన్స్ మెథడ్స్ కలిసివున్నాను. నాకు ఎస్ఏ (పిఎస్) ప్రమోషన్‌కు అర్హత ఉంటుందా?**

-

జవాబు : వుంటుంది. జిఓ నం.4 విద్య; తేది.09.01.2012లోని డిఎస్‌సి 2012 నియామక నిబంధనల ప్రకారం మీ అర్హతలు ఎస్ఏ ఫిజికల్ సైన్స్ నియామకానికి సరిపోతాయి. జిఓ నం.4లోని విద్యార్హతలను పదోన్నతులకు కూడా పరిగణించాలని పాఠశాల విద్యా కమీషనరు ఆర్‌సి నం.54/డి1-4/2012-ఏ; తేది.18.01.2012 (అ.ద.-29 పే.63) ద్వారా ఉత్తర్వులు యిచ్చారు.

ప్రశ్న : **పాఠశాలలకు డిస్క్రిషనరీ సెలవులుగానీ, ఐచ్ఛిక సెలవుగానీ ఒకే నెలలో ఎన్ని వినియోగించుకోవచ్చు?**

**- ఆర్.శ్రీనివాస్,** హన్మకొండ, వరంగల్ జిల్లా

జవాబు : ఒక క్యాలెండర్ సంవత్సరంలో 3 డిస్క్రిషనరీ సెలవులు, 5 ఆప్షనల్ సెలవులు వినియోగించుకోవచ్చు. స్థానిక ఉత్సవాలు, సంఘటనల సందర్భంగా స్థానిక సెలవును ప్రకటించే విచక్షణాధికారం సంబంధిత విద్యాసంస్థ అధిపతికి ఉంటుంది. ప్రభుత్వం నిర్ణయించిన ఆప్షనల్ సెలవులలో ఇతర ఉద్యోగులు వ్యక్తిగత ఇష్టానుసారం వినియోగించుకుంటారు. కాగా విద్యా సంస్థలకు మాత్రం 5 రోజులను ముందుగానే నిర్ణయించుకొని సెలవు ప్రకటించుకోవాలి. ఒక నెలలో ఎన్ని వినియోగించుకోవాలి అనే నిబంధన కలిగిన ఉత్తర్వులు ఏమీలేవు.

ప్రశ్న : **నేను బిఎస్‌సి, బిఇడి అర్హతలతో ఎయిడెడ్ హైస్కూల్ నందు తేది.01.04.1992 నుండి ఎస్‌జిటిగా పనిచేస్తున్నాను. తేది. 01.05.2016 నాటికి 50సం॥లు నిండుతాయి. నాకు 24 సం॥ల స్కేలు ఎప్పటి నుండి వస్తుంది. ఏఏ టెస్టులు పాస్‌కావాలి?**

**- విఎస్ శర్మ,** భీమవరం, ప॥గో॥జిల్లా

జవాబు : 24సం॥ల SPP-II స్కేలు కొరకు మీరు హెచ్‌ఎం అక్కౌంట్ టెస్ట్ పాస్ కావాలి. SPP-II స్కేలు మంజూరుకు 50 సం॥ల వయస్సు నిండినందున టెస్టుల మినహాయింపు వర్తించదని ఆర్థికశాఖ మెమో నం.034408/248/పిసి-4/2011; తేది. 04.02.2012 (అ.ద.29 పేజి.10) ద్వారా ఉత్తర్వులు యిచ్చింది. కనుక ఈలోగా హెచ్‌ఎం అక్కౌంట్ టెస్ట్ పాసైతే తేది.01.04.2016 నుండి లేదా ఆ తర్వాత టెస్ట్ ఎప్పుడు పాసైతే అప్పటి నుండి మీకు 24 సం॥ల SPP-II స్కేలు మంజూరు చేస్తారు.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయుడు ఎస్ఎస్‌సి, టిటిసి, డిగ్రీ అర్హతలు కలిగివున్నారు. ఇంటర్ లేదు. ఆయన ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం ప్రమోషన్‌కు అర్హుడేనా? లేకుంటే ఇప్పుడు ఓపెన్ స్కూల్ ఇంటర్ చేస్తే అర్హత లభిస్తుందా?**

**- ఎం.శివారెడ్డి,** కొనకనమిట్ల, ప్రకాశం జిల్లా

జవాబు : లేదు. తాత్కాలిక సర్వీసు నిబంధనలు జిఓ ఎంఎస్ నం.11/12 విద్య; తేది.23.01.2009 ప్రకారం ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం పదోన్నతికి ఇంటర్ తత్సమానం మరియు డిఎడ్ విద్యార్హతలు కలిగివుండాలని పేర్కొనబడింది. కనుక ఇంటర్మీడియట్ లేనందున పై ఉపాధ్యాయుడు ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం ప్రమోషన్‌కు పరిగణించబడరు. ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ చేస్తే ఎఫ్ఎల్ఎల్ హెచ్‌ఎం ప్రమోషన్‌కు అర్హత లభిస్తుంది.

ప్రశ్న : **ఆర్‌పిఎస్-2010 అమలు అనంతరం 2002 జనవరిలో చేరిన స్కూల్ అసిస్టెంట్లు, 2005 నవంబర్‌లో చేరిన స్కూల్ అసిస్టెంట్లు ఒకే వేతనం తీసుకుంటున్నారు. సీనియరుకు, జూనియరుకు తేడా లేకుండా పోయింది. ఈ సమస్యకు పరిష్కారం లేదా?**

**- బి.సుధాకరరెడ్డి,** పాకల, ప్రకాశం జిల్లా

జవాబు : సర్వీసు వెయిటేజి ఇంక్రిమెంట్లు ఇవ్వడమే ఈ సమస్యకు పరిష్కారం ఆర్‌పిఎస్-2010నందు ఉపాధ్యాయుల పే స్కేళ్ళు కరస్పాండింగ్ స్కేళ్ళకంటే అదనంగా నిర్ణయించినందు వలన ఈ సమస్య ఉత్పన్నమైంది. సర్వీసు వెయిటేజి ఇంక్రిమెంట్లు ఇవ్వడం ద్వారా ఈ అనామలీని పరిష్కరించాలని యుటియఫ్ పక్షాన అనామలీస్ కమిటీకి ప్రాతినిధ్యం చేశాము.

ప్రశ్న : **నేను బిఏ, ఎంఏ, బిఇడి అర్హతలతో తేది.27.03.1998న ఎస్‌జిటి అప్రెంటిస్‌గా ఎంపికై 2 సం॥ల అనంతరం రెగ్యులర్ స్కేలు పొందాను. అప్రెంటిస్ కాలానికి 2 నోషనల్ ఇంక్రిమెంట్లు కూడా పొందాను. తేది.01.07.1998కి ముందే సర్వీసులో ఉన్నందున నేను అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు పొందేందుకు అర్హుడనేనా? అర్హత ఉంటే ఎన్ని ఇంక్రిమెంట్లు ఇస్తారు? ఏ స్కేలులో ఇస్తారు?**

**- డా॥టి. శ్రీరాములు,** ములకలపల్లి, వరంగల్ జిల్లా

జవాబు : అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అదనపు అర్హతలకు ఇంక్రిమెంట్లు పొందే అవకాశం లేదు. ఆర్‌పిఎస్ 1999 అమలు తేది.01.07.1998 నుండి అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు నిలిపి వేశారు. తేది.01.07. 1998కి ముందే అప్రెంటిస్‌గా నియామకమైన ఉపాధ్యాయులు ఆ తర్వాతనే టైం స్కేల్ పొందారు. నోషనల్ ఇంక్రిమెంట్లు కూడా టైంస్కేల్ వచ్చిన నాటినుండే ఇచ్చారు. కనుక మీకు అదనపు విద్యార్హతల ఇంక్రిమెంట్లు మంజూరయ్యే అవకాశం లేదు.

ప్రశ్న : **నేను 2002 నుండి ఎస్‌జిటిగా పనిచేస్తున్నాను. పాత పెన్షన్ విధానంలో ఉన్నాను. మోడల్ స్కూల్స్‌లో పిజిటి ఉద్యోగం వచ్చే అవకాశం ఉంది. పిజిటిగా చేరితే ...**

(i) **మోడల్ స్కూల్స్ సొసైటీ నిర్వహణలో ఉంటాయి. కనుక ఉ**

**పాధ్యాయులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తారా? ఉద్యోగ భద్రత ఉంటుందా?**

(ii) **ప్రమోషన్ అవకాశాలు ఏ విధంగా ఉంటాయి?**

(iii) **పాత పెన్షన్ విధానం కొనసాగుతుందా?**

**- సి.ఎండి. షరీఫ్,** కదిరి, అనంతపురం జిల్లా

జవాబు : (i) మోడల్ స్కూల్స్ ప్రత్యేకమైన సొసైటీ నిర్వహణలో ఉంటాయి. కనుక ఉపాధ్యాయులు పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించబడే అవకాశం లేదు.

(ii) ప్రస్తుతం మంజూరైన పోస్టులు 100శాతం ప్రత్యక్ష నియామకాల ద్వారానే భర్తీ చేస్తున్నారు. ప్రమోషన్ అవకాశాలు గానీ, అందుకు సంబంధించిన నియమనిబంధనలుగానీ ఏమీలేవు.

(iii) పెన్షన్ అర్హత కలిగిన పోస్టులో పని చేస్తూ, పెన్షన్ అర్హత కలిగిన మరొక పోస్టులో 01.09.2004 తర్వాత నియామకమైన వారికి మాత్రమే పాత పెన్షన్ విధానం వర్తిస్తుందని ఆర్థిక శాఖ మెమో నం. 21944/379/ఏ2/పెన్షన్.1/2005, తేది.26.09.2005 (అ.ద.22, పే.293)లో పేర్కొనబడింది. మోడల్ స్కూల్స్ సొసైటీ ఇటీవలనే కొత్తగా ఆవిర్భవించింది కనుక పాత పెన్షన్ విధానం వర్తింపు అనుమానాస్పదమే.

ప్రశ్న : **నేను 1986 మార్చిలో ఎస్‌జిటిగా నియామకమై 16 సం॥ల స్కేలు తీసుకొని 2002 నవంబర్‌లో ఎస్ఏ ప్రమోషన్ పొందాను. నా అర్హతలు ఎంఏ, ఎంఇడి. ఎస్ఏ క్యాడర్‌లో 6 సం॥ల స్కేలు తీసుకున్నాను. 12 సం॥లు, 18 సం॥ల స్కేళ్ళు పొందే అవకాశం ఉంటుందా? ఉంటే ఏ అర్హతలు ఉండాలి.**

**- ఎస్.శ్రీనివాసరావు,** ఖమ్మం రూరల్, ఖమ్మం జిల్లా

జవాబు : ఎస్‌జిటి కార్యడర్‌లో 16సం॥ల స్కేలు పొందినప్పటికీ ఎస్ఏ క్యాడర్‌లో 12,18 సం॥ల స్కేళ్ళు SPP-IA, SPP-IB పొందవచ్చు. ఎస్ఏ క్యాడర్‌లో 12,18 సం॥ల స్కేళ్ళు పొందాలంటే హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని పదోన్నతి పొందడానికి కావాల్సిన అర్హతలు ఉంటే సరిపోతుంది.

ప్రశ్న : **నేను బి.కాం, బిఇడి అర్హతలతో ఎస్‌జిటిగా పనిచేస్తున్నాను. 25 సం॥ల సర్వీసు నిండింది. నా వయస్సు 56 సం॥లు. నాకు 24 సం॥ల స్కేలు వస్తుందా?**

**- ఎన్.వి.పార్థసారథి,** పర్చూరు, ప్రకాశం జిల్లా

జవాబు : మీరు జిఓటి, ఇఓటి పరీక్షలు పాస్ అయితేనే 24 సం॥ల స్కేలు SPP-II మంజూరు చేయబడుతుంది.

ప్రశ్న : **అసాధారణ సెలవు కారణంగా నా వార్షిక ఇంక్రిమెంటు నవంబర్ 2008 నుండి జనవరి 2009కి మారింది. జిఓ నం.307; తేది. 03.12.2012 ప్రకారం ఇంక్రిమెంటు తేదీ నవంబరుకు మార్చుకునే వీలున్నదా? ఉంటే ఉత్తర్వులు ఎవరి నుండి పొందాలి?**

**- డిఎస్.లత,** సర్వేల్, నల్గొండ జిల్లా

జవాబు : ఏ కారణం చేత అసాధారణ సెలవు వినియోగించుకున్నది తెలుపలేదు. వైద్య కారణాలపై లేదా ఉన్నత చదువుల నిమిత్తం అయినట్లైతే ఇంక్రిమెంటు తేదీకి రక్షణ కల్పించే విధంగా ఇదివరకే ఉత్తర్వులున్నాయి. వ్యక్తిగత కారణాలపై వినియోగించుకుంటే ఇంక్రిమెంటు తేదీని ముందుకు మార్చుకునే అవకాశం లేదు. సస్పెన్షన్ సందర్భంలో నో వర్క్-నో పే నిబంధన క్రింద మంజూరు చేయబడిన అసాధారణ సెలవును ఇంక్రిమెంట్లు, పెన్షన్‌కు నోషనల్‌గా పరిగణించాలని జిఓ నం. 307; తేది.03.12.2012నందు పేర్కొనబడింది. మీకు అసాధారణ సెలవు ఏ సందర్భంలో మంజూరు చేయబడిందో గమనించి అందుకు తగిన విధంగా వ్యవహరించండి.

ప్రశ్న : **స్కూల్ అసిస్టెంట్స్‌కు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉందా? లేదా? ట్రెజరీ అధికారులు అభ్యంతరం పెడుతున్నారు. జిఓ నం. తెలియజేయండి.**

**- టి.వి.వి. సత్యనారాయణ,** కాకినాడ, తూ॥గో॥జిల్లా

జవాబు : ఎల్‌కెజి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసించే పిల్లలు కలిగిన 4వ తరగతి ఉద్యోగులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరికీ ఒక్కొక్క పిల్లవానికి సంవత్సరానికి రు.1000/-చొప్పున ఇద్దరు పిల్లలకు పరిమితం చేస్తూ ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంటుకు అవకాశం కల్పిస్తూ జిఓ నం.2 విద్య; తేది.05.01.2011 ను విడుదల చేసింది. స్కూల్ అసిస్టెంట్లు కూడా నాన్ గెజిటెడ్ ఉద్యోగులుగానే పరిగణింపబడుతున్నందున ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంటుకు అర్హత ఉంటుంది. అయితే ఆర్‌పిఎస్ 2005లో ట్యూషన్ ఫీజు మంజూరు చేస్తూ యిచ్చిన జిఓ నం. 119 విద్య; తేది.22.09.2005నందు రు.7,770-17,455 అంతకు తక్కువ పే స్కేలు కలిగిన ఎన్‌జిఓలకు మాత్రమే ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అవకాశం వున్నది.

ఆర్‌పిఎస్-2010లో స్కూల్ అసిస్టెంట్ల పే స్కేలు (రు.14860-39540) పైన పేర్కొన్న స్కేలుకు కరస్పాండింగ్ స్కేలు (రు.13660- 38570)కంటే అధికంగా ఉన్నందున, ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంటుకు అర్హతలేదని కొందరు ట్రెజరీ అధికారులు అభ్యంతరం తెలుపుతున్నారు. జిఓ నం. 2లో స్కేలు పరిమితి పేర్కొననందున వారి అభ్యంతరం అర్థరహితము.

ప్రశ్న : **నా భార్య 1978 జులైలో ఎయిడెడ్ హైస్కూల్‌లో అన్‌ట్రైన్డ్ తెలుగు పండిట్‌గా చేరి, 1981-82 సం॥లో యాజమాన్యం అనుమతితో 5 నెలలు జీత నష్టంతో పండిత శిక్షణ పూర్తి చేసింది. ఇంక్రిమెంటు తేదీ 5 నెలలు వెనుకకు జరిగింది. 2015 ఆగస్ట్‌లో రిటైర్ కావాల్సి వున్నది. 5 నెలల సర్వీసు అంతరాయం వలన పెన్షన్ మంజూరులో ఇబ్బంది వస్తుందా? 5 నెలల జీతం లేని కాలాన్ని కండోన్ చేస్తూ ప్రత్యేక ఉత్తర్వులు పొందాల్సి వుంటుందా? ఎవరి నుండి పొందాలి?**

**- వై.రామచందర్‌రావు,** నర్సాపురం, ప॥గో॥జిల్లా

జవాబు : యాజమాన్యం అనుమతితోనే పండిత శిక్షణకు వెళ్ళినందున 5 నెలల కాలానికి (జీత నష్టం సెలవు) అసాధారణ సెలవు (ఇఓఎల్) మంజూరు చేసి వుంటారు. కనుక ఆ కాలాన్ని సర్వీసులో అంతరాయంగా పరిగణించాల్సిన అవసరం లేదు. ఏ.పి.రివైజ్డ్ పెన్షన్ రూల్స్ 1980లోని రూల్ 21 (ii) ప్రకారం వైద్యేతర కారణాలపై వినియోగించుకున్న అసాధారణ సెలవు 36 నెలల వరకు పెన్షన్‌కు అర్హాదాయక సర్వీసుగానే పరిగణిస్తారు. ఏ విధమైన కండోనేషన్ ఉత్తర్వులు అవసరం లేదు.

ప్రశ్న : **2012 డిసెంబర్‌లో సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు జిఐఎస్ చందా ఎప్పటి నుండి మినహాయించాలి? ఎంత మినహాయించాలి? (వచ్చే నవంబర్ వరకు ఆగాలంటున్నారు సమంజసమా?)**

**- ఎం.ఎన్.శ్రీనివాస్,** పుల్లేటి కుర్రు, తూ॥గో॥జిల్లా

జవాబు : ఏపి ఎంప్లాయీస్ గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్-1984 నిబంధనల ప్రకారం ఉద్యోగి సర్వీస్‌లో చేరిన తదుపరి నవంబర్ నెల నుండి జిఐఎస్ చందా మినహాయించాలి. ఈలోగా ఇన్సూరెన్స్ పార్ట్ నెలవారీ ప్రీమియం చెల్లించాలి. జిఐఎస్ నెలవారీ చందా ఒక యూనిట్ రు.15/- చొప్పున ఆర్‌పిఎస్-2010 పే స్కేల్‌ను బట్టి స్కూల్ అసిస్టెంట్లు బి.గ్రూప్‌లో 4 యూనిట్లు రు.60/-, ఎస్‌జిటి తత్సమాన కేటగిరీ ఉపాధ్యాయులు సి.గ్రూప్‌లో 2 యూనిట్లు రు.30/- మినహాయించాలి. 2012 డిఎస్‌సి ఉపాధ్యాయుల నుండి అక్టోబర్ 2013 వరకు ఇన్సూరెన్స్ పార్ట్ ఎస్ఏలకు రు.18, ఎస్‌జిటిలకు రు.9/- చొప్పున మినహాయించాలి.

(19వ పేజీ తరువాయి)

## ఇరాహ్ పూలతోట

తనగదిలోకి పరుగెత్తింది. మిత్రులు ఆశ్చర్యంతో చూస్తుండి పోయారు.

ఇరాహ్ తల్లికి పరిస్థితి అర్థం కాలేదు... అక్కడ సమావేశంలో ఏదో జరిగి వుంటుందని ఆమె భావన. "బాలిక కాబట్టి ఆమె ప్రాతినిధ్యం తిరస్కరించారా? అలా జరగడానికి వీలులేదు. సిహెజా నుంచి ఆమె మాత్రమే ప్రతినిధిగా వెళ్లింది. అందుచేత అంగీకరించి తీరాలి" అనుకుంది. కూతురు వెనకాలే గదిలోకి వెళ్లింది. ఇరాహ్ మంచం మీదికి వాలిపోయి ఏడ్వడం గమనించింది. నిట్టూర్చి గది అంతా చూసింది. బల్లమీద ఏదో కన్పించింది. వెళ్లి చూసింది. అది పువ్వుల గురించిన పుస్తకం. పుస్తకం తిరగేసింది. ఆమెకు విషయం అర్థమయింది.

తిరిగి వచ్చేసింది. ఇరాహ్ స్నేహితులతో "ఇరాహ్ ఇప్పుడు చిక్కుల్లో పడింది. ఆమె కలలు సాకారం కావాలంటే మీ సహాయం కావాలి. సహాయం అందిస్తారా? ఆమెకు చదవడం నేర్పుతారా?" ప్రశ్నించింది.

సహాయ పడడానికి అందరూ సిద్ధపడ్డారు. అత్యంత సన్నిహితంగా వుండే సరి అనే స్నేహితురాలు రహస్యంగా ఇరాహ్‌కు చదవడం, రాయడం నేర్పుతుంది. తక్కిన స్నేహితులందరూ దీనిని రహస్యంగా వుంచుతారు.

"మీరంతా ఓపిక వహించాలి. ఇరాహ్ ఈ చిక్కునుంచి బయటపడే వరకు గాలిపటం విషయంలో తమకు తోడ్పడలేదు" అని తల్లి చెప్పింది.

మర్నాడు సరి వచ్చి ఇరాహ్‌ని మాటల్లోకి దింపింది. "ఎంతో బాధగా వుంది. నాకు చదవడం రాదు. నేను కలలుగనే పూలతోట నాకు లభించే అవకాశమే లేదు" ఇరాహ్ కన్నీరు పెట్టుకుంది.

"ఇరాహ్! నువ్వు విచారించకు. నేను నీకు సహాయం చేస్తాను. నీకు చదవడం, రాయడం వచ్చే వరకు ప్రతిరోజూ నీకు చదువు చెబుతాను. పూలతోట తప్పకుండా నీకు చేకూరుతుంది" అంది.

"నువ్వు నిజంగానే అంటున్నావా? కాని అందుకు మూడు మాసాల వ్యవధి మాత్రమే వుంది. గాలిపటం తయారు చేయడంలో నా సహకారం అందించాల్సి వుంది కూడా'' ఇరాహ్ సందేహం వెలిబుచ్చింది.

"ప్రస్తుతం గాలిపటం గురించి మరిచిపోదాం. నువ్వు ఎంతో తెలివిగల దానివి. గాలిపటానికి డిజైను, చిత్రాలు రూపొందించడానికి నీకు ఎక్కువ సమయం అవసరం లేదు. ముందు నీ పాఠాల పైన దృష్టి పెట్టు. నువ్వు కష్టపడితే కేవలం ఒక్క నెలలోనే చదవగలుగుతావు".

"తప్పకుండా కష్టపడతాను", ఇరాహ్ వాగ్దానం చేసింది.

ఇరాహ్ చదువు బాగా సాగింది. చాలా ఉత్సాహంగా వుంటోంది. తను చదువు నేర్చుకుంటున్న సంగతి స్నేహితులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. వాళ్ళ దగ్గర చదువుకుంటున్నందుకు మరో విధంగా భావించడం లేదు. స్నేహితులు వంతుల వారీగా ఆమెకు చదవడం, రాయడం నేర్పుతున్నారు. చివరకు అందరూ కలిసి పూలపై పుస్తకాన్ని చదివించారు.

తన స్నేహితులకు ఇరాహ్ కృతజ్ఞతలు తెలిపింది. ఇక వారికి గాలిపటం విషయంలో తోడ్పడతానని చెప్పింది.

ఈ శుభవార్త వినగానే వారంతా సంతోషంతో చప్పట్లు కొట్టారు.

గాలిపటం ఆకారం, డిజైను గురించి చాలా రోజులు చర్చించారు. చివరకు ఒక కుర్రాడు గాలిపటం తయారు చేశాడు. ఇరాహ్ బొమ్మలు వేసింది. పూర్తి అయ్యాక అందరూ ఎంతో మెచ్చుకున్నారు. అది పెద్ద గాలిపటం. పొడుగాటి తోక, అరుదుగా తోచే ఆకృతి. దానిపైన అందమైన పూల డిజైను. గ్రామ పెద్ద దానిని పరిశీలించేందుకు స్వయంగా వచ్చాడు. ఇరాహ్ కృషిని ప్రశంసించాడు. సిహెజా గ్రామానికి మంచి పేరు తేవడానికి ఆమె శ్రమించింది.

గాలిపటం పూలతో వున్న డిజైను మనోహరంగా వుంది. ఆశించినట్టే సిహెజా గ్రామానికి ప్రథమ బహుమతి లభించింది. ఆనందోత్సవంలో పాల్గొనేందుకు గ్రామపెద్ద గ్రామంలో అందరినీ ఆహ్వానించాడు.

"పతంగుల పోటీ అయిపోయింది గదా నాన్నా! ఇక గులాబి పూల తోటపై దృష్టి పెడతాను. నేను గులాబి తోటను వేస్తాను" అని ఆ మర్నాడే ఇరాహ్ తన తండ్రితో చెప్పింది.

"నేను పూర్తిగా నువ్వు చెప్పింది ఒప్పుకుంటున్నాను...నీకు అన్ని విధాలా సహాయపడతాను" అని తండ్రి హామీ యిచ్చాడు. "అన్నిటికంటే ముఖ్యం నీ పని నీకు సంతోషకరం కావాలమ్మా! పూలతో నువ్వు ఎంత పని చేయగలవో తెలుసా?" అడిగాడు.

"సిసిహ్ అత్త నేను పువ్వులు పంపినప్పుడల్లా తప్పకుండా ఆనంద పడుతుంది" ఇరాహ్ స్పష్టపరచింది.

"ఒక్క సిసిహ్ అత్త మాత్రమే కాదమ్మా. నీ పూలతో అనేకమందిని సంతోషింపజేస్తావమ్మా! ఇతరులకు సంతోషం కలిగిస్తే, నీ హృదయం కూడా ఆనందంతో ఉప్పొంగుతుంది."

మరికొన్ని నెలలు గడిచాయి.

ఆ రోజు ఎండ చక్కగా వుంది. ఇరాహ్ తోట చూడముచ్చటగా వుంది. ఇంద్రధనుస్సులో వున్న రంగు రంగుల పూలతో ఆమె ఇల్లు శోభిస్తోంది. గులాబి పూలవాసన అంతటా వ్యాపించింది. గులాబీలు, బంతిపూలు, మార్గరైట్లు, కార్నేషన్లతో తోట కళకళలాడుతోంది. ఇంటి గదులన్నిటిలో పూల కుండీలు గులాబీ పూలతో అలంకృతమయ్యాయి.

ఇరాహ్ పూల తోటలోని అన్ని రకాల పువ్వులకు జకార్తాలో మంచి గిరాకీ యేర్పడింది. చాలా పుస్తకాలు చదివి ఆమె తన పరిజ్ఞానాన్ని ఎంతో ఇనుమడింపజేసుకుంది.

ఆమె స్వప్నం ఫలించింది. ప్రతీరోజూ గులాబీ పూలను చూసి ఆనందిస్తూ, వాటి సుగంధాన్ని ఆస్వాదిస్తోంది. సిసిహ్ అత్తకి పువ్వులు పంపుతోంది. స్నేహితుల జన్మదినోత్సవాలకు, ఇతర సందర్భాలలోనూ పువ్వులు పంపుతోంది. ఆమె పూలతోట పెంపకంలో అందెవేసిన చేయిగా వర్థిల్లింది. ☯

కవిత

## విచక్షణ కోల్పోయిన ఉగ్రవాదం ఉన్మాదమైతే

పి.పాండురంగారావు
చింతలపూడి,ప॥గో॥

విచక్షణ
కోల్పోయిన
ఉన్మాదం
ఉగ్రవాదమైతే
సామాజిక
సమస్యలకు
మూలాన్ని
పట్టించుకోని
చట్టం వ్యక్తిని
ఉరి తీసింది
ఉరి ఒక
ప్రాణం తీస్తే
ప్రతీకారం

పదుల సంఖ్యలో
ప్రాణాలు తీసింది.
వందలాదిని
క్షతగాత్రులను
చేసింది.
ప్రాణాలు తీస్తే
శాంతి వికసిస్తుందా?
అసహాయుల
కన్నీటితో
మతరాజ్యం
వస్తుందా?
మతోన్మాదపు
కుట్రలు, కుతంత్రాలు

దాడులు, ప్రతిదాడులు
సామాన్యులకే నరకయాతన
ఈ మారణహోమానికి
అంతమెక్కడో?
ఉగ్రవాదమా...
నీ మూలమెక్కడో?
హింస, అశాంతి
వివక్షత
అసమానతలు
అంతరించే
నవయుగానికి
నాంది ఎప్పుడో?

# తప్పనిసరిగా .... ఏదో విధంగా....

**టి.సీతారామయ్య**
ముదినేపల్లి, కృష్ణాజిల్లా

సమయం : **అక్టోబర్ నెల చివరి వారం**
వేదిక : **జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారి కార్యాలయపు సమావేశ మందిరం.**

జిల్లా విద్యాశాఖాధికారి, ఉపవిద్యాశాఖాధి కారులు, మండల విద్యాశాఖాధికారులు, ఆర్డీవోలు, తహశిల్దార్లు, మండలాభివృద్ధి అధికార్లు పాల్గొన్న సమావేశంలో జిల్లా కలెక్టరుగారు మాట్లాడుతూ....

"..............రాబోయే 2013 మార్చి ఎస్ఎస్‌సి పరీక్షలలో మన జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు మీరందరూ కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. ఆయా మండలాలలోని ప్రతి పాఠశాలను మండల స్థాయి అధికారులు దత్తత తీసుకొని, ప్రతి పాఠశాల తప్పనిసరిగా...ఏదో విధంగా.... నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని, తద్వారా రాష్ట్రంలో మన జిల్లా యొక్క ప్రతిష్ఠ నిలబెట్టాలని కోరుకుంటూ, దానికి తగిన కార్యాచరణను సిద్ధం చేయవలసిందిగా జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశిస్తున్నాను."

×××

సమయం : **నవంబర్ మొదటి వారం**
వేదిక : **జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయపు సమావేశ మందిరం**

జిల్లాలోని ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధి కారులు, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి వారు మాట్లాడుతూ...

"..... మరి ఆ విధంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు 10వ తరగతి ఉత్తీర్ణతలో మన జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడానికి మనందరం తీవ్రంగా కృషి చేయవలసి వున్నది. ఈ నెలాఖరు కల్లా...సిలబస్ పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు చెప్పండి. (కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్‌ల యొక్క సిలబస్ బుక్ ప్రకారం జనవరి నెలాఖరుకు గాని సిలబస్ పూర్తవదనే విషయం అక్కడున్న వారందరికీ తెలుసు అయినా, ఎవరూ మాట్లాడరు)

'డి' గ్రేడ్ విద్యార్థుల కోసం మినిమమ్ స్టడీ మెటీరియల్ తయారు చేయించి, పంపిణీ చేయించడం జరుగుతుంది. (స్పూన్ ఫీడింగ్) వాటిని మాత్రమే ఇకనుంచీ చదివించండి. (ఇకనుంచీ క్లాస్ రూమ్‌లో గైడ్‌లు వాడరాదనే నిబంధన ఏ అధికారైనా ఉపాధ్యాయులకు సూచించ గలడా?)

ఉదయం 9 గంటల నుంచి మరల సాయంత్రం 5:30 ని॥లకు అదనపు తరగతులను నిర్వహించండి. ఆదివారాలు, పండుగ రోజుల్లో సహా ఏ రోజూ పిల్లల్ని వదలొద్దు. పిల్లలకు సాయంత్రంపూట దాతల (?) సహాయంతో స్నాక్స్ ఏర్పాటు చేయించండి.

నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు, ఉపాధ్యాయులకు కలెక్టర్‌గారిచే పూల జల్లుల మధ్య ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయి. ఉత్తీర్ణత సాధించలేని ఉ పాధ్యాయులకు ఆయా శాతాల్నిబట్టి తగిన విధంగా శిక్షలు విధించ బడతాయి. (అపరిచితుడు సినిమాలోలాగ... వివిధ రకాల శాతాలకు వివిధ రకాల శిక్షలు అని మనం అర్థం చేసుకోవాలి) కాబట్టి, దయచేసి, తప్పనిసరిగా... ఏదో విధంగా... 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి, మన జిల్లా కలెక్టరు వారి పరువు కాపాడవలసినదిగా కోరుచున్నాను."

×××

సమయం : **నవంబర్ నెల రెండవ వారం**
వేదిక : **జిల్లా ఉప విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో**

స్థలం లేకపోవడంతో, పట్టణంలోని ఏదో ఒక పాఠశాలలో (మన రాష్ట్రంలో ఏ జిల్లా ఉప విద్యాశాఖాధికారి వారికి స్వంత కార్యాలయం లేదనే విషయం గమనించ ప్రార్థన), ఆ డివిజన్‌లోని ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయబడింది. ఆ సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి వారు మాట్లాడుతూ.....

"....మరి ఆ విధంగా, జిల్లా కలెక్టర్‌గారు మరియు జిల్లా విద్యా శాఖాధికారి గారల పరువు నిలబెట్టే విషయంలో మనందరం తీవ్రంగా (ఎంత?) కృషి చేయవలసి వున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 ని॥ల వరకు పిల్లల్ని మన అధీనంలోనే ఉంచుకొని, వారికి తగిన విధంగా తర్ఫీదునివ్వవలసినదిగా కోరుచున్నాను.

'డి' గ్రేడ్ పిల్లల్ని మన ప్రక్కనే కూర్చోబెట్టుకుని, నిరంతరం డేగ కళ్లతో వారిని పర్యవేక్షిస్తుండాలి. వారికి ప్రతిక్షణం వారి బాధ్యతను (జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి వారి పరువు) గుర్తు చేస్తూ, వారు కనీస ఉత్తీర్ణత శాతం తప్పనిసరిగా ....ఏదో విధంగా... సాధించేలా కృషి చేయవలసినదిగా కోరుతున్నాను. దానికి గాను, జిల్లా విద్యాశాఖధికారి వారిచే పంపిణీ చేయబడే 'మినిమం స్టడీ మెటీరియల్' తో పాటు, ఈ కార్యాలయంచే తయారు చేయబడిన 'పాస్ గ్యారెంటీ' మెటీరియల్ (ఎవరి పైత్యం వారిది), స్టడీ మెటీరియల్‌ను కూడా చదివించి, వివిధ రకాల శిక్షల నుంచి మిమ్ములను మీరు రక్షించు కోవలసినదిగా కోరుతున్నాను".

×××

సమయం : **నవంబర్ నెల మూడవ వారం**
వేదిక : **ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుని గది**

సబ్జెక్టు కాంప్లెక్సులకు హాజరయ్యే దానికి నలుగురు ఉపాధ్యాయులు మైక్రో ప్లానింగ్ శిక్షణా తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ట్రెజరీలో పని వుండి ఒక ఉపాధ్యాయుడు (ఉన్నత పాఠశాలల్లో 'బెల్లు'నుంచి 'బిల్లు' దాకా ఉపాధ్యాయులే చేయాల్సిన దుస్థితి అందరికీ తెలిసిందే) వెళ్లడంతో పాఠశాలలో మిగిలిన నలుగైరుదుగురు ఉపాధ్యాయులతో అత్యవసరంగా ఏర్పాటు చేయబడిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుల వారు మాట్లాడుతూ....

"....మరి ఆ విధంగా, మన జిల్లా కలెక్టరుగారు, జిల్లా విద్యా శాఖాధికారి వారు, జిల్లా ఉప విద్యాశాఖాధికారి వార్ల పరువును కాపాడటానికి, మనం ఏకత్రాటిపై నిలిచి, తీవ్రంగా కృషి చేయవలసి వున్నది. మన పాఠశాలలోని 'డి' గ్రేడ్ విద్యార్థులను ఒక్కో ఉపాధ్యాయుడు ఇద్దర్ని చొప్పున దత్తత(?) తీసుకొని, వారిని చదివించవలసి ఉంటుంది. వారిని డేగ కళ్లతో నిరంతరం పర్యవేక్షిస్తూ వుండాలి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 ని॥ల వరకు వారిని కదలనివ్వ కుండా చదివించాల్సిన బాధ్యత మీదే! త్వరలోనే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి వారిని ఎడ్యుకేట్ చేద్దాం(?). పాఠశాల నుండి

ఇంటికి వెళ్లిన తరువాత పిల్లల్ని రాత్రి 10 గంటల వరకు, మరల ఉదయం 5 గం॥ల నుంచి 8:30 ని॥ల వరకు చదివించే బాధ్యతను వారికి అప్పచెబుదాం. వారి యొక్క సెల్‌ఫోన్ నెంబర్లు తీసుకొని, దత్తత ఉపాధ్యాయులు, మధ్యమధ్యలో తరచుగా ఫోన్ చేసి, వారు నిరంతరం చదువుతున్నదీ, లేనిదీ చెక్ చేస్తూ ఉండాలి.

ఈ విధంగా....తప్పనిసరిగా...ఏదో విధంగా.... మన పాఠశాల నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విషయంలో మీరందరూ తప్పక సహకరించవలసినదిగా కోరుకుంటున్నాను".

×××

ఆ విధంగా....పిల్లల అభిప్రాయాలు, వారి వారి మనస్తత్వాలు, వారిలోని విభిన్న వైఖరుల గురించి అంచనాలేమీ లేకుండానే, వారి మనస్సులపై, తరగతి గది గోడలపై వారికి కేటాయించబడిన 'గ్రేడ్'ల ఆధారంగా, వారిని విభజించి కూర్చోబెట్టి బోధించడం జరిగింది.

(ఈ మొత్తం వ్యవహారంలో ఉపాధ్యాయుని పాత్ర కేవలం కూరలో కరివేపాకు చందంగా తయారైన విషయం గమనించ ప్రార్థన)

తత్ఫలితంగా.... జిల్లా అధికార్ల యొక్క పరువు, ప్రతిష్ఠలు రాష్ట్ర స్థాయిలో మారుమోగిపోయాయి. ఆ చప్పట్ల హోరులో పడిపోతూన్న విద్యా ప్రమాణాలను గురించి పట్టించుకున్న నాథుడే లేడు.

**ముగింపు :** అధికారులారా! విద్యార్థులందరూ తప్పనిసరిగా ఉత్తీర్ణులవ్వాలనే మీ ఆశయం మంచిదేకానీ, మీ యొక్క ర్యాంకుల పరుగు పందెంలో బక్క జీవులైన ఉపాధ్యాయులను, అల్పప్రాణులైన విద్యార్థులను బలిపశువులను చేయవద్దు. విద్యార్థులలో పడిపోతున్న విద్యా ప్రమాణాలను నిలబెట్టే 'స్వేచ్ఛ' ఉపాధ్యాయులకివ్వండి, ప్లీజ్!

---

సంపాదక లేఖ

## భాషా పండితుల సమస్యలు పరిష్కరించాలి

**పోతన జ్యోతి**
తెలుగు పండిట్

తెలుగు మీద మక్కువతో నా తల్లిదండ్రులు మురిసి నన్ను తెలుగు పండిట్ కోర్సు చదివించారు. అంతేకాంక్షతో విద్యార్హతలు సాధించాను. జిల్లా ఎంపిక పోటీ పరీక్షలలో శ్రమకోర్చి, విజయం సాధించి ఆనందంగా భాషోపాధ్యాయురాలిగా ఉత్తర్వు లందుకొని ఎంతో ఆహ్లాదంగా పాఠశాలకు వెళ్ళిన నాకు నిరాశే మిగిలింది. కారణం చిన్న తరగతులకే బోధించాల్సిన ఎల్.పి.-2లను పై తరగతులకు కూడా బోధించమన్నారు.

"విద్యాదానం మహాదానమని" ఉన్నత తరగతులకు కూడా పాఠాలు చెప్పటం మొదలు పెట్టా. క్రొత్త కదా, మొట్టికాయలు మెల్లిమెల్లిగా పడటం ఆశ్చర్యానికి గురిచేసింది. 10వ తరగతికి ప్రొద్దున, సాయంత్రం అదనంగా తరగతులు తీసుకోవాలి. వెనుకంజ వేయలేదు. పై తరగతుల బోధనకై ఏ అలవెన్సులూ లేవు. ఎల్‌పిలను ఉన్నతీకరించటం లేదు, జీతాలైనా ఎస్ఏలకు యిచ్చినంత ఇవ్వరు. చెప్పాల్సిన తరగతులు మాత్రం పెద్దవి. జీతాలు మాత్రం చిన్నవి. ఇదెక్కడి న్యాయం??? సక్సెస్ పాఠశాలల సంగతి చెప్పనలవి కాదు.

విద్యార్థుల సంఖ్య అధికం తరగతి గదినిండా, నిండిపోయి. తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు ఒకే ఒక భాషోపాధ్యాయినిని తరగతి హాజరు తీసుకొని, క్రమశిక్షణతో విద్యార్థులను పెట్టి, పాఠం చెప్పబోయేలోగా గంట వినపడుతుంది. ఎంతో ఉత్సాహంతో, ఉల్లాసంతో, విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుదామనుకొని ఉద్యోగంలో చేరిన నాకు మళ్ళీ నిరాశే. అచ్చులు, హల్లులతో మొదలు పెట్టి విద్యార్థులను 10వ తరగతి పరీక్షకు సన్నద్ధం చేస్తే, మొదటి పరీక్ష, విద్యార్థులు అనుభవరాహిత్యంచే తెలుగు పరీక్ష సరిగ్గా రాయక, మంచి ఫలితాలు రాక ఇక్కడా నిస్పృహే. ప్రతీ సంవత్సరం ఒకే సబ్జెక్టు తెలుగు పరీక్ష కాకుండా; సంవత్సరానికి 6 సబ్జెక్టులలో మార్చి మార్చి వ్రాయిస్తే ఫలితాలు కొంతైనా మెరుగవుతాయి అని అభిప్రాయపడుతున్నాను.

అన్ని రకాలుగా తెలుగు పండితుల పరిస్థితి దయనీయంగా మారింది. విషయాలలోనూ కరివేపాకు వైఖరే. ఈ పాట్లు భాషా పండితులకు తీరేదెప్పుడో? మంచి రోజులెప్పుడు వస్తాయా అని వేయి కళ్ళతో ఎదురుచూస్తూ ఆశావాదంతో విద్యార్థులకు విద్యనందిస్తూ కాలాన్ని గడిపేస్తున్నాము. ఈ తీరు మారుటకు ప్రభుత్వం సత్వరం చర్యలు చేపడితే తెలుగు భాషపై ఉన్న చులకన భావం తగ్గి కొంత మెరుగుకావచ్చునని ఆశిస్తున్నాను.

---

కవిత

## షాకు కొడుతున్నది

**మూడగాని మధు**

ప॥ ఎట్టాగు కట్టాలి ఈ కరెంటు బిల్లులు
ఏమైపోవాలి మన పేదోల్ల బతుకులు

చ॥ కరెంటు బిల్లుముట్టే షాకే కొడుతున్నది
సర్‌చార్జి తలసుకుంటె సర్రుమంటున్నది
ఆ బిల్లు ఈ బిల్లు తడిసి మోపడౌతుంది
కట్టలేకపోతే గూడు చీకటౌతుంది

చ॥ సర్కారు చేతిలో పవరు పట్టులేకపోయే
రిలయెన్సు బాసుకి తోకలాగమారిపోయే
గ్యాసు బావులన్ని వారిపరం చేసినారు
ప్రజలను దోచుకొనుటకు లైసెన్సులిచ్చినారు... ॥ఎట్టా॥

చ॥ ఇంధనపు ధరలను అక్రమంగ పెంచినారు
నష్టాలు లోటంటు కుట్రలెన్నో చేసినారు
అంబాని అయ్యగార్ని ఆకాశానికెత్తుటకు
దండుకునే శాసనాలు దర్జాగ చేసినారు ॥ఎట్టా॥

చ॥ ఆలులేదు చూలులేదు పవర్ ప్లాంట్లను కట్టలేదు
భూమి నీరు గాలి గ్యాసు కేటాయింపు ఆపలేదు
ఒక మెగావాట్టు వృత్పత్తి మొదలు కూడ పెట్టలేదు
ఒప్పందపు కంపెనీకి కప్పమే కడుతున్నారు ॥ఎట్టా॥

చ॥ ప్రజల సొమ్మును పాలకులు స్వాహా చేస్తున్నారు
బొగ్గుగనులు అప్పనంగ బడాబాబులకిచ్చినారు
సర్దుబాటు పేరుతో వాతబాగ పెట్టినారు
ప్రజల రక్తం ఆరగించి కుబేరులౌతున్నారు ॥ఎట్టా॥

చ॥ జనమంత గళమిప్పి తిరుగుబాటు చేయాలి
జనం కోసం పోరుచేసే జండానే పట్టాలి
వంచించిన మోసగాళ్ళను తరిమితరిమి కొట్టాలి
భారాల బరువేసే పాలకుల పని పట్టాలి ॥ఎట్టా॥

# ఎమ్మెల్సీ ఎన్నికల నిధికి విరాళాలు అందచేసినవారు

ఎమ్మెల్సీ ఎన్నికలలో యుటియఫ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ యుటియఫ్ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు విరాళాలు అందజేయాలని యుటియఫ్ రాష్ట్ర కేంద్రం యిచ్చిన పిలుపుకు పలువురు దాతలు స్పందించారు.

## మార్చి 7నాటికి రాష్ట్ర కేంద్రానికి అందిన దాతల వివరాలు

### అనంతపురం జిల్లా

| క్ర.సం. | పేరు | విరాళం |
|---|---|---|
| చిలమత్తూరు (మం) | | |
| 1. | ఎస్.రామచంద్రప్ప | 1000 |
| 2. | కె.ప్రవీణ్ | 1000 |
| 3. | వి.రంజినాయక్ | 1000 |
| 4. | టి.సుగుణమ్మ | 1000 |
| 5. | కె.అలీముల్లా | 999 |
| 6. | ఎస్.ఆదినారాయణ | 500 |
| 7. | సి.కొండప్ప | 500 |
| 8. | కె.మారుతి ప్రసాద్ | 500 |
| 9. | ఎస్.లక్ష్మినరసింహప్ప | 500 |
| 10. | ఏ.నగేష్ | 500 |
| 11. | ఎన్.హనుమంతు | 500 |
| 12. | అక్కమ్మ | 500 |
| 13. | పి.పురుషోత్తమ రెడ్డి | 500 |
| 14. | పి.విజయకుమార్ | 500 |
| 15. | ఎస్.సలీమ్ | 300 |
| 16. | ఎన్.నాన్జాప్ప | 200 |
| 17. | పి.సురేష్ బాబు | 200 |
| 18. | పి.సురేష్ కుమార్ | 200 |
| 19. | వెంకటేశులు | 200 |
| 20. | ప్రసాద్ | 200 |
| 21. | కె.గోపాల్ రెడ్డి | 100 |
| 22. | కె.జయరామిరెడ్డి | 100 |
| బెళుగుప్ప(మం) | | |
| 1. | యు.శ్రీనివాసులు | 600 |
| 2. | కె.సిద్దన్న | 500 |
| 3. | ఎస్.లలితమ్మ | 500 |
| 4. | కె.నాగరాజు | 500 |
| 5. | ఎస్.మనోహర్ | 500 |
| 6. | బి.చంద్రమోహన్ | 500 |
| 7. | పి.సూర్యప్రకాశ్‌రెడ్డి | 500 |
| 8. | జి.నాగరాజు | 500 |
| 9. | జి.ఒబుళపతి | 500 |
| 10. | ఎస్.నాగరాజు | 500 |
| 11. | పి.సంపత్‌కుమార్ | 500 |
| 12. | ఏ.రమేష్‌బాబు | 500 |

### మహబూబ్‌నగర్ జిల్లా

| | | |
|---|---|---|
| 1. | కొస్గి మండల శాఖ | 5000 |
| 2. | ఎస్.జగపతిరావు | 5000 |
| 3. | కె.రాంరెడ్డి | 2500 |
| 4. | రామేశ్వరయ్య | 2000 |
| 5. | జి.నాగరాజు | 2000 |
| 6. | ఎం.శ్రీధరశర్మ | 1500 |
| 7. | బాల్‌రెడ్డి | 1500 |
| 8. | ఆమన్‌గల్ మండలశాఖ | 1500 |
| 9. | కె.రఘుపతిరెడ్డి | 1000 |
| 10. | ఎస్.భాస్కర్‌రెడ్డి | 1000 |
| 11. | ఇ.సత్యనారాయణరెడ్డి | 1000 |
| 12. | జానకిరాంరెడ్డి | 1000 |
| 13. | సుధీర్‌రెడ్డి | 1000 |
| 14. | కె.రాందాసు | 1000 |
| 15. | ఏ.నారాయణ | 1000 |
| 16. | ఎన్.నారాయణ | 1000 |
| 17. | అనంతప్ప | 1000 |
| 18. | మునిమోక్షం నర్సిములు | 1000 |
| 19. | ఖాజసలీం | 1000 |
| 20. | అబ్దుల్ వహీర్ ఖాన్ | 1000 |
| 21. | వీరమ్మ | 1000 |
| 22. | వెంకటలక్ష్మి | 1000 |
| 23. | ఏ.మల్లికార్జున్ | 1000 |
| 24. | ఆర్.ఆంజనేయులు | 1000 |
| 25. | కొప్పుల ఖాదరయ్య | 1000 |
| 26. | బి.సీత్యానాయక్ | 1000 |
| 27. | చందూనాయక్ | 1000 |
| 28. | ఆర్.పాండునాయక్ | 1000 |
| 29. | డా॥తారాసింగ్ | 1000 |
| 30. | బాల్‌కిషన్ | 1000 |
| 31. | కె.ఆంజనేయులు | 1000 |
| 32. | భగవంత్‌రాజ్ | 1000 |
| 33. | ఎం.నర్సిములు | 1000 |
| 34. | డి.సాయన్న | 1000 |
| 35. | రఘుపాల్ | 500 |
| 36. | వెంకటయ్య | 500 |
| 37. | లక్ష్మణ్ | 500 |
| 38. | శ్రీనివాస్ | 500 |
| 39. | రవికుమార్ | 500 |
| 40. | దేవిజానాయక్ | 500 |
| 41. | మదరప్ప | 500 |
| 42. | ఎం.బాలు | 500 |
| 43. | యాదగిరాచారి | 500 |
| 44. | సి.నారాయణ్‌గౌడ్ | 500 |
| 45. | ఎన్.రామలింగం | 500 |
| 46. | రాజశేఖర్ | 500 |
| 47. | ఏ.లక్ష్మణ్‌గౌడ్ | 500 |
| 48. | మణ్యం | 500 |
| 49. | సతీష్‌కుమార్ | 500 |
| 50. | ఎస్.హేమంత్‌కుమార్ | 500 |
| 51. | టి.నారాయణరెడ్డి | 500 |
| 52. | జి.రాములు | 500 |
| 53. | ఎం.బాల్‌రాజ్ | 500 |
| 54. | ఎం.మల్లికార్జున్ | 500 |
| 55. | కె.సి.వెంకటేశ్ | 500 |
| 56. | సి.మురళి | 500 |
| 57. | బి.బసిరెడ్డి | 500 |
| 58. | బి.కేశవులు | 500 |
| 59. | ఎల్లప్ప | 500 |
| 60. | బి.వెంకటేశ్ | 500 |
| 61. | కె.జంగయ్య | 500 |
| 62. | ఎం.వెంకటేశ్వర్లు | 500 |
| 63. | గులాం జిలానీ | 300 |
| 64. | కె.వెంకట్రాములు | 300 |
| 65. | బుచ్చయ్య | 300 |
| 66. | రామయ్య | 200 |
| 67. | ఆనంద్‌కుమార్ | 200 |
| 68. | జి.భీమయ్య | 200 |
| 69. | అబ్దుల్ ఖదీర్ | 200 |
| 70. | చిన్న నర్సింహ్మ | 200 |
| 71. | బి.కుర్మయ్య | 200 |
| 72. | ఎన్.వెంకటేశ్వర్లు | 200 |

### ఆదిలాబాదు జిల్లా

| | | |
|---|---|---|
| 1. | ఏ.వెంకట్ | 2000 |
| 2. | బేలా మండలశాఖ | 2000 |
| 3. | తాంసి మండలశాఖ | 2000 |
| 4. | సి.లక్ష్మణ్‌రావు | 1000 |
| 5. | జైనథ్ మండలశాఖ | 1000 |
| 6. | కె.శ్రీనివాస్ | 500 |
| 7. | ఎన్.రవీందర్‌రెడ్డి | 500 |
| 8. | ఏ.లక్ష్మీకాంత్‌రావు | 500 |
| 9. | ఏ.స్వామి | 500 |
| 10. | వినోద్ | 500 |
| 11. | విజయసారథి | 500 |

### ఖమ్మం జిల్లా

| | | |
|---|---|---|
| 1. | ఎల్.వి.రెడ్డి | 5000 |
| 2. | జి.వెంకటేశ్వరరావు | 2000 |
| 3. | ఆర్.సురేష్‌బాబు | 2000 |
| 4. | బి.బిచ్చు | 1000 |
| 5. | పి.ఉషారాణి | 1000 |
| 6. | ఎం.లూసీరాణి | 1000 |
| 7. | సిహెచ్.వనజాక్షి | 1000 |
| 8. | ఎల్.రాంబాయి | 1000 |
| 9. | డి.భద్రయ్య | 1000 |
| 10. | ఎం.విజయశ్రీ | 1000 |
| 11. | బి.సుబ్బారావు | 1000 |
| 12. | పి.బి.శ్యాంకుమార్ | 1000 |
| 13. | డి.అపూర్వ | 1000 |
| 14. | పి.పద్మావతి | 1000 |
| 15. | పారా తులశమ్మ | 1000 |
| 16. | టి.అచ్చారావు | 500 |
| 17. | ఎం.కనకదుర్గ | 500 |
| 18. | ఏ.సావిత్రి | 500 |

| | | |
|---|---|---|
| 19. | కె.శోభారాణి | 500 |
| 20. | జి.రాజేందర్ | 500 |
| 21. | వి.సతీష్‌రెడ్డి | 500 |
| 22. | యు.ఆస్మా | 500 |
| 23. | బి.సుధారాణి | 500 |
| 24. | జి.బేబిరాణి | 500 |
| 25. | ఎల్.రాములు | 500 |
| 26. | పి.అనంతరాములు | 500 |
| 27. | జి.భోజ్యా | 500 |
| 28. | బి.రామారావు | 500 |
| 29. | ఎన్.మాధవరావు | 500 |
| 30. | వై.హెచ్‌కెవిఎన్ బోసుబాబు | 500 |
| 31. | ఆర్.హేమలత | 500 |
| 32. | జి.సారమ్మ | 500 |
| 33. | బి.నాగేశ్వరరావు | 500 |
| 34. | డి.రత్న | 500 |
| 35. | టి.లక్ష్మణరావు | 500 |
| 36. | కట్టా సత్యనారాయణ | 500 |
| 37. | టి.రామ్‌సింగ్ | 500 |
| 38. | ఎం.సత్యవాణి | 500 |
| 39. | ఎం.వి.శ్రీనివాసరావు | 500 |
| 40. | ఏ.వి.నరసింహారావు | 500 |
| 41. | ఎం.సుబ్బారావు | 500 |
| 42. | టి.కోటేశ్వరరావు | 500 |
| 43. | హెచ్.రవికుమార్ | 500 |
| 44. | జి.సత్యనారాయణ | 500 |
| 45. | వి.సరస్వతి | 500 |
| 46. | జి.ఉమాదేవి | 500 |
| 47. | టి.నాగమణి | 500 |
| 48. | ఎన్.సునీత | 200 |
| 49. | ఆండాలు | 200 |

**కర్నూల్ జిల్లా**

| | | |
|---|---|---|
| 1. | ఎన్.నెమిలయ్య | 10000 |
| 2. | ఎం.శ్రీనివాసులు | 10000 |
| 3. | బి.ప్రతాప్ | 7000 |
| 4. | డి.రామశేషయ్య | 5000 |
| 5. | ఎన్.నరసింహుడు | 5000 |
| 6. | బి.మాణిక్యంశెట్టి | 2000 |
| 7. | యుఆర్‌ఏ రవికుమార్ | 2000 |
| 8. | జనగానపల్లి (మం)శాఖ | 2000 |
| 9. | ఎం.రమేష్ | 2000 |
| 10. | ఎన్.నారాయణస్వామి | 1500 |
| 11. | నాగేంద్రయ్య | 1500 |
| 12. | ఎన్.ఎస్.బాబు | 1500 |
| 13. | బి.పి.వెంకటేశ్వరరెడ్డి | 1000 |
| 14. | వై.మనోహర్ | 1000 |
| 15. | కె.లక్ష్మయ్య | 1000 |
| 16. | ఎస్‌ఎం జయరాజు | 1000 |
| 17. | కల్లూరు మండలశాఖ | 1000 |
| 18. | బి.వై.సుబ్బరాయుడు | 1000 |
| 19. | కె.రమణయ్య | 1000 |
| 20. | గీతారాణి | 1000 |
| 21. | ఆర్.ప్రసాద్‌బాబు | 1000 |
| 22. | బి.మద్దిలేటి రెడ్డి | 1000 |

కవిత

## సామాజిక తపస్వి యుటియఫ్

డి.కృష్ణయ్య, గోవర్ధనగిరి

అజ్ఞాన తిమిరాన్ని ఛేదించి
జ్ఞాన జ్యోతిని వెలిగించి
అంధకార ఛాందసాలను పారదోల
ఉషస్సులను ప్రసాదించింది యుటియఫ్!
శాస్త్రాలను శోధించి
విజ్ఞానాన్ని మథించి
సప్తస్వరాలు పలికించి
సృజనాత్మకత సృజియించి
నవ సమాజానికి వేగు చుక్కైంది యుటియఫ్!!

కారు చీకట్లో కాంతిరేఖ
సామాజిక కార్యదీక్ష
ఉద్యమాల కరదీపిక
నవ చైతన్య గీతిక యుటియఫ్!!!
అమ్మ ఒడిలాంటి బడిలో
విద్యా సుగంధ పరిమళాలనందించ
మానవీయత పరిఢవిల్ల
దేశ భవిష్యత్తు నిర్మించే
సామాజిక తపస్వి యుటియఫ్!!!

| | | |
|---|---|---|
| 23. | కె.వెంకటేశ్వర్లు | 1000 |
| 24. | ఎం.నాగరాజు | 1000 |
| 25. | జి.క్రిష్ణవేణి | 1000 |
| 26. | ఎస్.రాజేశ్వరి | 1000 |
| 27. | ప్రభాకర్ | 1000 |
| 28. | బి.వెంకటేశ్వర్లు | 1000 |
| 29. | భాగ్యలక్ష్మి | 1000 |
| 30. | టి.రమాదేవి | 1000 |
| 31. | జి.మద్దిలేటి | 1000 |
| 32. | ఎన్.శ్రీనివాసులు | 500 |
| 33. | ఎం.వెంకటేశ్వర్లు | 500 |
| 34. | జె.సుధాకర్ | 500 |
| 35. | సిహెచ్.చిన్నవీరారెడ్డి | 500 |
| 36. | తులసి భారతి | 500 |
| 37. | వి.రామ్మూర్తి | 500 |
| 38. | కె.శ్రీనివాసులు | 500 |
| 39. | కె.ఎల్లయ్య | 500 |
| 40. | ఏ.వెంకట్రామయ్య | 500 |
| 41. | ఎస్.శ్రీదేవి | 500 |
| 42. | ఎన్.కిష్టన్న | 500 |
| 43. | జయపాల్ | 500 |
| 44. | పర్వీన్‌సుల్తానా | 200 |
| 45. | జరీనాబేగం | 200 |
| 46. | ఎస్.ఆర్.మంజుల | 200 |
| 47. | ఎస్.ఫరీదాబేగం | 200 |
| 48. | షాహిదా పర్వీన్ | 200 |
| 49. | సూర్యచంద్రశేఖర్ | 200 |
| 50. | కె.అరుణకుమారి | 200 |
| 51. | టి.లక్ష్మినారాయణరెడ్డి | 200 |
| 52. | కె.బ్లెస్సీక్రిసోలైట్ | 200 |
| 52. | నిర్మలమ్మ | 100 |
| 54. | రాంభూపాల్‌రెడ్డి | 100 |

**వరంగల్ జిల్లా**

| | | |
|---|---|---|
| 1. | డా॥వి. ప్రభావతి & ప్రొ॥ఏ.రామచంద్రయ్య | 10,000 |
| 2. | ఎ.వెంకటేశ్వర్లు,లెక్చరర్ జిడిసి రంగశాయిపేట | 5000 |
| 3. | డి.వీరభద్రం,ఎంఇఓ | 5000 |
| 4. | కె.బలరాం,ఆడిటర్ | 3000 |
| 5. | కె.శంకర్ | 1000 |
| 6. | సిహెచ్.సుమిత్రాదేవి రేగొండ | 1000 |
| 7. | సిహెచ్. సుశీలావసంత | 500 |
| 8. | జి.బాలునాయక్ | 500 |
| 9. | జి.సారంగపాణి | 500 |
| 10. | పి.వేణుగోపాల్ | 500 |
| 11. | ఎం.సమ్మయ్య | 500 |
| 12. | ఎం.రమేష్ | 500 |

**హైదరాబాద్ జిల్లా**

| | | |
|---|---|---|
| 1. | ఎస్.వై.కొండలరావు | 5000 |
| 2. | మేడె దేవదాస్ | 5000 |
| 3. | ఏ.రమాదేవి | 5000 |
| 4. | వి.వేణుగోపాలచారి | 5000 |
| 5. | వెంకటేశ్వర్లు | 5000 |
| 6. | బి.శోభ | 3000 |
| 7. | రవికుమార్ | 3000 |
| 8. | కె.రేణు | 2500 |
| 9. | ఎండి ఇబ్రహీం | 2500 |
| 10. | ఆర్.శారదా | 2016 |
| 11. | డి.సంజీవరావు | 2000 |
| 12. | సింహాచలం (ద్వారా) | 2000 |
| 13. | ఎన్.రమేష్ | 1600 |
| 14. | జి.నర్సింగ్‌రావ్ | 1000 |
| 15. | పి.మధుసూదన్ | 1000 |
| 16. | ఎస్.వి.రామకృష్ణ | 1000 |
| 17. | జి.నర్సింహారెడ్డి | 1000 |
| 18. | కె.లక్ష్మణ్‌రావు | 1000 |
| 19. | కె.నర్సింహాచారి | 1000 |
| 20. | బి.లక్ష్మణ్‌నాయక్ | 500 |
| 21. | ఏ.రమేష్ | 500 |
| 22. | సి.రమేష్ | 200 |
| 23. | వి.మధుసూదన్ | 200 |

# డిఎస్‌సి 2012 టీచర్ల జీతాల కోసం పోరాటం

### అనంతలో డిఇఓ ఆఫీస్ ముట్టడి

2012 డిఎస్‌సి ఉపాధ్యాయులకు డిసెంబరు, జనవరి పూర్తి జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ అనంతపురం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8న డిఇఓ ఆఫీసు ముట్టడించారు. 2008 పీఆర్‌సీ సిఫారసులు తేది.23.01.2011 నాడు జేఏసీతో ఒప్పందం ప్రకారం 2012 డిఎస్‌సి నోటిఫికేషన్‌లో అప్రెంటిస్ విధానం పేర్కొనలేదు. నియామక ఉత్తర్వులలో ఏ స్కేలు పేర్కొనకుండా కేడర్‌ను మాత్రమే పేర్కొనడం వల్ల జీతాల చెల్లింపు సమస్యగా మారింది.

యుటియఫ్ ఆధ్వర్యంలో డిఇఓ ఆఫీసు డిఎస్‌సి 2012 ఉపాధ్యాయులతో ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘీభావంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డా॥ఎం.గేయానంద్ ప్రసంగిస్తూ విద్య వైద్య రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ప్రభుత్వమే సాంకేతిక కారణాలతో ఉపాధ్యాయులను మనోవేదనకు గురిచేస్తుందని ఉపాధ్యాయులను ఉద్యమబాట పట్టించి తన బాధ్యతల నుంచి తప్పించుకుంటూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేసే యుటియఫ్ సంఘాన్ని అభినందిస్తున్నానన్నారు.

జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో 25,000పైగా ఉపాధ్యాయులను నియమించి రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఉపాధ్యాయులను మనోవేదనకు గురిచేసిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ సమస్య తీవ్రమైనదని, విద్యా ఉపాధ్యాయ రంగాల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే 2012 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పూర్తి జీతాలు చెల్లించాలని లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.మహమ్మద్‌జిలాన్, సహాధ్యక్షులు వి.శ్రీనివాసులు మాట్లాడారు.

మధ్యాహ్నం డిఇఓ యుటియఫ్ నేతలతో ఫోన్లో మాట్లాడి తన ప్రతినిధిగా సూపరింటెండెంట్‌ను శ్రీరాములు ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తీసుకొని వెళ్తామని, మావంతు కృషి చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన కార్యక్రమం తాత్కాలికంగా విరమించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బి.ఈరజిన్నప్ప, వి.కోటేశ్వరప్ప, గోవిందరాజులు, వేణు గోపాల్‌రెడ్డి, సాయినాథ్, నగర ప్రధాన కార్యదర్శి పి.జనార్ధన్, ఎం.సుధాకర్, వై.వెంకటరామిరెడ్డి, ఎస్.భాస్కర్, సుధాకర్, చెన్నకేశవులు, అహోబలేసు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

సిఐటియు నాయకులు ఆదినాయుడు, వెంకటేశ్, బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, జెవివి రమణప్ప తమ సంఘీభావం తెలిపారు.

### కాకినాడలో ర్యాలీ, ధర్నా

రాష్ట్రంలో డిఎస్‌సి-2012 ద్వారా నియామకమైన నూతన ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి డిఇఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి డిఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు జి.ప్రభాకరవర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర వర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ నియామకాల్లో అప్రెంటిస్ విధానం 1994 డిఎస్‌సి ద్వారా ప్రారంభించారు. 2 సం॥ల అప్రెంటిస్ కాలం పెన్షన్‌కి లెక్కించకపోవటం, నోషనల్ ఇంక్రిమెంట్లు చెల్లించకపోవటంపై 2 దశాబ్దాల పాటు అవిశ్రాంత పోరాటాలు చేయడమైనది. 2012 సెప్టెంబర్‌లో 8 రోజులు పాటు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ, ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, వై.శ్రీనివాసులురెడ్డి ఆమరణదీక్ష చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి అప్రెంటిస్ విధానం రద్దు చేస్తున్నట్లు, డిఎస్‌సి 2012 నోటిఫికేషన్‌లో అప్రెంటిస్ విధానం గురించి ప్రస్తావించలేదు. కాని నియామక పత్రాల్లో వేతన స్కేలు సూచించకపోవటం వలన గత 2 నెలల నుండి నూతన ఉపాధ్యాయుల వేతనములు లేక పస్తులతో అవస్థలు పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే అప్రెంటిస్ రద్దు చేస్తూ ఉత్తర్వుల విడుదలచేసి, బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో డిఎస్‌సి ఉపాధ్యాయులు 300మంది పాల్గొన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి కె.సత్తిరాజు, వివిధ మండల శాఖ బాధ్యులు పాల్గొన్నారు.

### హామీలు కాదు... ఉత్తర్వులు కావాలి

హామీలు కాకుండా ఉత్తర్వులు యివ్వాలని కడప జిల్లా యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు. డిఎస్‌సి 2012 ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని డిఇఓ కార్యాలయ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ ముఖ ద్వారానికి తాళం వేసి బైఠాయించారు. ఈ సందర్భంగా యుటియఫ్ కడప జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ ప్రభుత్వం డిఎస్‌సి 2012 నోటిఫికేషన్‌లో రెగ్యులర్ నియామకం ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు పేర్కొని నియామకపు ఉత్తర్వుల్లో వారికి బేసిక్ పే, టైం స్కేలు తెలపకపోవడం దారుణమన్నారు. 2012 ఉపాధ్యాయులు విధుల్లో చేరి నెల పూర్తయిన ప్పటికీ వేతనాలకు నోచుకోకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం యిప్పటికైనా స్పందించి వెంటనే జీతాలు చెల్లించేందుకు ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓబుళరెడ్డి మాట్లాడుతూ డిఎస్‌సి 2008 హామీ పత్రాల ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు రెగ్యులర్ వేతనాలు యివ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు బీరం సుబ్బారెడ్డి, కోశాధికారి సుబ్బరాజు, కార్యదర్శులు మస్తానయ్య, చంద్రశేఖర్, సహాధ్యక్షుడు విజయ్‌కుమార్, దేవదత్తం, ఎస్.సుబ్బరాజు యాదవ్, రామాంజనేయులు, నరసింహారావు, మస్తాన్‌బాషా, మురళి, సుధాకర్, రమణ పాల్గొన్నారు.

### చిత్తూరులో ధర్నా

గత డిసెంబర్ 29,30 తేదీలలో విధులలో చేరిన 2012 డిఎస్‌సి ఉపాధ్యాయులకు వెంటనే టైం స్కేలుతో జీతాలు యివ్వాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 8న చిత్తూరులోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ముందు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీరామమూర్తి అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ 9వ పీఆర్‌సీ నివేదికలోనే పీఆర్‌సీ కమీషనర్ అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని సిఫారసు చేశారని, దీనిపై యుటియఫ్

చేసిన సుదీర్ఘ పోరాట ఫలితంగా ఆ సిఫారసును అమలు చేస్తూ ప్రభుత్వం క్యాబినెట్‌లో నిర్ణయం కూడా చేసిందని తెలిపారు. అయినా జీతాలు చెల్లించకుండా, నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీతాలు చెల్లించాలన్నారు. శ్రీరామమూర్తి మాట్లాడుతూ రూ.398/- వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు యివ్వాలని, ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఆరోగ్య కార్డులు జారీ చేయాలని, పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని 10వ వేతన కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎయిడెడ్, మున్సిపల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, యాక్ట్ 37/2005, 1/2005ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు, రమణయ్య, జి.రాధాకృష్ణ, పి.సుబ్రహ్మణ్యం, టి.రఘు పతిరెడ్డి, ఎన్.స్వామినాథన్, కె.శేఖర్, వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిఇఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్‌రావుకు మెమోరాండం సమర్పించారు.

## మహబూబ్‌నగర్‌లో డిఇఓ కార్యాలయం ముట్టడి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటియఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఎస్‌సి-2012 ఉపాధ్యాయులకు టైమ్ స్కేల్‌తో కూడిన పూర్తి వేతనం చెల్లించాలనే డిమాండ్‌తో యుటియఫ్ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయాన్ని ముట్టడించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.కిష్టయ్య మాట్లాడుతూ డిఎస్‌సి-2012 నోటిఫికేషన్ నుండి మొదలు పెడితే రిక్రూట్‌మెంట్ వరకు ఎన్నో ఆటంకాలు, అవాంతరాలు ఎదురైనాయని, ఇది మార్పుల చేర్పుల డిఎస్‌సి అని అన్నారు. డిసెంబర్‌లో నియామకం జరిగినా ఫిబ్రవరి వరకు వేతనాల కోసం ఎదురుచూచి పోరుబాట పట్టామని, ప్రభుత్వం వెంటనే వీరికి వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.వెంకటప్ప మాట్లాడుతూ ఇన్నాళ్ళు నిరుద్యోగులుగా ఉండి ఇప్పుడు ఉద్యోగం వచ్చిందని సంతోష పడ్డాము కానీ ఇంకా జీతాలు అందక ఆర్థిక యిబ్బందులతో సతమతమౌతున్న కొత్త ఉపాధ్యాయులు బస్సు చార్జీలకు లేక అప్పులు చేస్తున్నారని ఇంకా తాత్సారం చేయకుండా పూర్తి వేతనం ఇవ్వాలని అన్నారు. జీతాల కోసం ఉపాధ్యాయులు రోడ్డునెక్కి ఈ ప్రభుత్వాన్ని అర్థించడం చూసి పాలకులు సిగ్గుతో తలదించుకోవాలని, గురువులను ఇంకా యిబ్బందులకు గురిచేయడం సరిగాదన్నారు.

డిఇఓ ఆఫీస్ ముట్టడికి ఉపాధ్యాయులు ఆర్ & బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీగా డిఇఓ ఆఫీస్‌కు వచ్చారు. ఈ సందర్భంగా నవోదయ పాఠశాలల ఉపాధ్యాయులు తమ మద్దతు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్.రవిప్రసాద్, సీనియర్ నాయకులు కె.రామదాసు, జిల్లా కార్యదర్శులు రఘుపాల్, గోపాల్, మబుసాబ్, మండల నాయకులు శివారెడ్డి, మధు, బాలయ్య, తీర్యనాయక్, సునీల్, బి.వెంకటేష్, రాఘవులు, శివప్రసాద్, వెంకటేశ్వర్లు, భగవంత్‌రాజ్ మొదలగు వారితోపాటు జిల్లా వ్యాపితంగా వచ్చిన 2012 డిఎస్‌సి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం డిఇఓకు మెమోరాండం సమర్పించారు.

## రంగారెడ్డి జిల్లా డిఇఓ కార్యాలయం ముట్టడి

డిఎస్‌సి 2012 టీచర్లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8న రంగారెడ్డి జిల్లా డిఇఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు పి.మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ డిఎస్‌సి 2012 టీచర్లను నియమించి రెండు నెలలవుతున్నా వేతనాల గురించి ప్రభుత్వం ఆలోచించకపోవటం బాధాకరమని అన్నారు.

ప్రభుత్వం ఈ విద్యారంగాన్ని బాగుచేయాలని కాని విద్యారంగ పరిస్థితులపై ఆలోచన చేసే సమయం కానీ లేకపోవడం దురదృష్టకరమన్నారు. టీచర్ల నియామకాలతోపాటు వేతనాలకు సంబంధించిన స్కేలు పేర్కొనకపోవటం అధికారుల అలసత్వానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా వెంటనే డిఎస్‌సి-2012 టీచర్లకు వేతనాలు చెల్లించాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ముత్యాల రాజుకు మెమోరాండమ్ సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.ఆంజనేయులు, అసోసియేట్ అధ్యక్షులు డిఎల్ ప్రసన్నకుమారి, కోశాధికారి ఇ.గాలయ్య, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, మండల బాధ్యులు అనిల్, చంద్రయ్య, రాములయ్య, రఘుపతి, శంకరయ్య, రవీందర్, అక్బర్, మహిపాల్ రెడ్డి, మూర్తి, సునిల్‌బాషా, చెన్నయ్యతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్త టీచర్ల వేతనాల కోసం ఆదిలాబాద్‌లో డిటిఓ ముట్టడి

డిఎస్‌సి 2012లో నియామకమైన ఉపాధ్యాయులకు వేతనాలు వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కోశాధికారి కార్యాలయం ఎదుట ఫిబ్రవరి 27న ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.వెంకట్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగం లభించిందనే సంతోషమే గానీ, చేసిన పనికి యింకా ప్రతిఫలం రాకపోవడానికి బాధగా వుందని తెలిపారు. నియామకమై రెండు నెలల కాలం గడిచినా వేతనాలు రాకపోవడానికి జిల్లా ఖజానాధికారి తాత్సారవమే కారణమని ఆరోపించారు. అప్రెంటిస్ విధానం లేకుండా ప్రకటించిన డిఎస్‌సి 2012 ద్వారా నియామకమైన తమకు శాశ్వత వేతనం (రెగ్యులర్ స్కేల్) వస్తుందని సంతోషిస్తున్న ఉపాధ్యాయులకు నిరాశే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ కిరణ్‌కుమార్ మద్దతు తెలిపి ప్రసంగించారు. యుటియఫ్ సహాధ్యక్షుడు లక్ష్మణరావు, కోశాధికారి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రవీందర్‌రెడ్డి, తాంసి, బేల, ఆదిలాబాద్, జైనథ్, గుడిహత్నూర్, కడెం మండలాల బాధ్యులు వి.చింతామన్, శివ్వన్న, దిలీప్, భీంరావ్, గణేష్, శివకుమార్, సుజాత్ ఖాన్, అశోక్, నూతన ఉపాధ్యాయులు శ్రీకాంత్, గోవిందరావ్, భూమన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై కడప కలెక్టర్‌కు వినతి

కడప నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మీరాజా కలెక్టర్ శశిధర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్పొరేషన్ పరిధిలో డిఎస్‌సి 2008 ద్వారా నియామకం పొందిన మహిళా ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవులు వర్తింపజేయడం లేదన్నారు. వార్షిక, నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం లేదని, అప్రెంటిస్ టీచర్లకు అన్ని రకాల

సెలవులు వర్తిస్తాయనే జీవోను కార్పొరేషన్‌లో అమలు చేయడం లేదన్నారు. కడపలో ఉన్న 4 తెలుగు, 2 ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు లేరని చెప్పారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కోసం డిఎంఏ అనుమతి కోసం పంపామని, కాలయాపన చేస్తున్నారన్నారు. ఆ శాఖ నగరశాఖ అధ్యక్షురాలు రూతు ఆరోగ్యమేరి, ప్రధానకార్యదర్శి సుబ్బరాజు పాల్గొన్నారు.

### కర్నూలులో డిఇఓ కార్యాలయం ముట్టడి

డిఎస్‌సి–2012 ద్వారా నియామకాలు పొందిన ఉపాధ్యాయులకు టైం స్కేలుతో వేతనం చెల్లించాలని కోరుతూ యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 7వ తేదీన కర్నూలు డిఇఓ కార్యాలయం ముట్టడించారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.రామశేషయ్య, కె.సురేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు, కోశాధికారి జె.సుధాకర్, కార్యదర్శులు ప్రతాప్, జయరాజు, ప్రసాద్‌బాబు, వెంకటేశ్వరరెడ్డి, సర్వేశ్వర రెడ్డి, సుబ్బరాయుడు, రఫీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.మాణిక్యం శెట్టి, నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డిఇఓ తరపున ఏడి సొమ్ము, పర్యవేక్షకులు శివ ప్రకాష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డిలు వచ్చి, ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. సిఐ, ఎస్‌ఐలు పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా చక్కదిద్దారు.

### బనవాసి 'నవోదయ' ప్రిన్సిపల్‌పై పోరాటానికి సంఘీభావం

కర్నూలు జిల్లా బనవాసి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ నియంతృత్వ వైఖరి, అసభ్య ప్రవర్తనకు నిరసనగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫిబ్రవరి 4న చేసిన ఆందోళనకు యుటియఫ్ సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది. జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య, జిల్లా కార్యదర్శి ఎం.నాగరాజు ఆందోళన కార్యక్రమానికి హాజరయ్యారు.

### 'జవహర్ నవోదయ' సమ్మెకు సంపూర్ణ మద్దతు

జవహర్ నవోదయ విద్యాలయాల బోధన, బోధనేతర సిబ్బంది ఫిబ్రవరి 6 నుండి చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు యుటియఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా బనవాసి జెఎన్‌విలో జరిగిన ఆందోళన కార్యక్రమాలకు జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య, జిల్లా కార్యదర్శి ఎం.నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.దావీదు, ఎం. హనుమంతు, ఎల్లప్ప, లవకుమార్ తదితరులు హాజరయ్యారు. కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాకు జిల్లా నాయకులు ఎ.ఎం.డి.రఫీక్ హాజరయ్యారు.

### 48 గంటల దేశ వ్యాప్త సమ్మెకు సంఘీభావం

ఫిబ్రవరి 20,21 తేదీలలో కేంద్ర కార్మిక సంఘాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు చేసిన 48 గంటల దేశవ్యాప్త సమ్మెకు యుటియఫ్ కర్నూలు జిల్లా శాఖ సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన ప్రదర్శనలు, మోటార్ బైకు ర్యాలీలు, కలెక్టరేట్ పికెటింగ్ తదితర ఆందోళన కార్యక్రమాలలో దాదాపు 500మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### యుటియఫ్ ప్రాతినిధ్యం మేరకు గూడూరు ఎంఇఓ సస్పెన్షన్

కర్నూలు జిల్లా గూడూరు మండల విద్యాధికారి పి.మౌలాలి అక్రమ పద్ధతులు అవలంభిస్తున్నాడని యుటియఫ్ జిల్లాశాఖ చేసిన పిర్యాదు మేరకు కడప ఆర్‌జెడి ప్రాథమిక విచారణ జరిపించి ఆయనను సస్పెండ్ చేశారు. గతంలో కూడా ఈ ఎంఇఓపై యుటియఫ్ అనేక ఆందోళనలు చేసింది.

### హెచ్‌ఎం పదోన్నతులకై డిఇఓ ఆఫీసు ముందు ధర్నా

కోర్టు కేసుల పేరుతో గంత సంవత్సర కాలంగా కర్నూలు జిల్లాలో స్కూల్ అసిస్టెంట్, తత్సమాన కేడర్ ఉపాధ్యాయులకు గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయ పదోన్నతులు కల్పించలేదు. కడప ఆర్‌జెడి నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కర్నూలు డిఇఓ ఆఫీసు ముందు యుటియఫ్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27న ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు ప్రారంభించారు. ప్రధాన కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ పోస్టులు లేక, పోస్టులు వున్నా పదోన్నతులు లేక, హెచ్‌ఎంలు ఉన్నా ఎంఇఓ బాధ్యతల్లో ఉండటం తదితర కారణాల వల్ల 100 హైస్కూళ్ళలో హెచ్‌ఎంలు పనిలో లేరని అలాంటప్పుడు 10వ తరగతి 100 శాతం ఫలితాలు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. వెంటనే హెచ్‌ఎం పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వై.మనోహర్, ఎం.నాగరాజు, ఎస్.ఎం. జయరాజు, ఆర్.ప్రసాద్‌బాబు, వెంకటేశ్వరరెడ్డి, సర్వేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ బాబు, బి.వై.సుబ్బరాయుడు, రఫిక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నందలూరులో సార్వత్రిక సమ్మె

ఫిబ్రవరి 20,21 తేదీలలో నిర్వహించిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కడప జిల్లా నందలూరు మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఫిబ్రవరి 20న సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా నందలూరు రైల్వే కేంద్రం నుండి బస్టాండు కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. అనంతరం ర్యాలీని ఉద్దేశించి జెఏసి నాయకులు జి.శ్రీనివాసులు, పరమేశ్వరరావు (మజ్దూర్ యూనియన్), రౌఫ్‌భాషా (యుటియఫ్), నాగరాజు (సిఐటియు)లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, వీటిని త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, కార్మికుల డిమాండ్లు అయినటువంటి నిత్యావసర ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాలు రద్దు చేయాలని, ఉద్యోగి కనీస వేతనం 10 వేలు ఉండాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ఇలా పలు డిమాండ్లను తక్షణం పరిష్కరించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ కార్మికులు కమలాకర్, బిఎం బాషా, నాగేశ్వరరావు, జావిద్, సిఐటియు నాయకులు ఓబులేసు, ఎస్.వి.రమణ, చందు, అంగన్‌వాడీ నాయకులు కొండమ్మ, పంచాయితీ కార్యదర్శులు దుర్గయ్య, శివ, యుటియఫ్ నాయకులు రమేష్, చాన్‌భాషా పాల్గొన్నారు.

### నెక్కొండలో యుటిఎఫ్ మినీ డైరీ ఆవిష్కరణ

ఉమ్మడి సర్వీసు నిబంధనల వివాదంతో భర్తీ కాకుండా వున్న ఎంఈఓ పోస్టులను ఎంపీఈవోలుగా మార్చి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా నెక్కొండలో మండల శాఖ రూపొందించిన యుటియఫ్ మినీడైరీని రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రవి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పన్నెండు వేల పండిట్, ఐదువేల పీఈటీ పోస్టులను తక్షణం అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు నూతనకంటి బాబు, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రవణ్‌కుమార్, నర్సయ్య, గౌరవాధ్యక్షుడు భిక్షపతి, సహాధ్యక్షులు రతన్‌సింగ్ రాథోడ్, జిల్లా కౌన్సిలర్లు నారాయణరావు, రమణ, నర్సింహరెడ్డి, లక్ష్మయ్య, కార్యదర్శులు భాస్కర్, యాదగిరి, మధుసూదన్, నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరులో యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం భవన ప్రారంభోత్సవం

గుంటూరు జిల్లా పొన్నూరులో యుటియఫ్ ప్రాంతీయ శాఖల నూతన భవన ప్రారంభోత్సవం ఫిబ్రవరి 9న అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ సీనియర్ నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. కృష్ణా-గుంటూరు శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు భవనాన్ని ప్రారంభించారు. సీనియర్ నాయకులు వి.విశ్వనాథం కంప్యూటర్ గదిని, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు పి.బాబురెడ్డి మీటింగ్ హాల్‌ను, జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు ఎన్.కోటేశ్వరరావు గెస్ట్ రూంను ప్రారంభించారు. భవన ప్రారంభోత్సవం అనంతరం జిబిసి రోడ్‌లో ఉన్న లయన్స్ పాలీ నర్సీన్ సెంటర్‌నందు విద్యా సదస్సు జరిగింది. 'విద్యారంగం-ప్రస్తుత పరిణామాలు' అనే అంశంపై జరిగిన విద్యా సదస్సుకు జిల్లా కార్యదర్శి కె.విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ముఖ్య వక్తగా విద్యారంగ పరిణామాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవలసిన అవసరాన్ని, అందుకుగాను పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలి లోపల, బయట చేస్తున్న కృషిని వివరించారు. నిర్వీర్యమైపోతున్న ఎయిడెడ్ పాఠశాలలను పునరుజ్జీవింప చేయడం కోసం అనేక రకాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు అధ్యయనం ద్వారా ఎప్పటికప్పుడు విద్యారంగ పరిణామాలను తెలుసుకొని చైతన్యవంతులు కావాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి, కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ శాసనమండలి వేదికగా చేసుకొని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చేస్తున్న కృషిని వివరిస్తూ, గ్రాడ్యుయేట్ స్థానంలో కూడా మనం విజయం సాధించేటట్లయితే పిడిఎఫ్ మరింత బలపడి, ప్రభుత్వం మీద మరింత ఒత్తిడి తీసుకురావడానికి అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ఈ రెండు జిల్లాల మేధావులైన పట్టభద్రులు సద్వినియోగం చేయాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు పి.బాబురెడ్డి విద్యారంగ, ఉపాధ్యాయ సంక్షేమం కోసం యుటియఫ్ చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్. తాండవ కృష్ణ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.ప్రభుదాసు, ఎం.హనుమంత రావు సందేశం యిచ్చారు.

యుటియఫ్ పొన్నూరు మండల అధ్యక్షులు కె.జకార్యా వేదికపైకి అతిథులను ఆహ్వానించగా యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎండి గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, ఎన్.కుమార్‌రాజా, సాయిప్రసాద్, మస్తానవలి, శివపూర్ణయ్య, కళాధర్, ఆడిట్ కమిటీ కన్వీనర్, ఐ.డేవిడ్ రాజు, పి.హనుమంతరావు, పొన్నూరు ప్రాంతీయ శాఖల మండలాలు పొన్నూరు (మం), పొన్నూరు (టౌన్) కాకుమాను, పిట్టల వానిపాలెం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.జకర్యా, టి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాస రావు, ఇ.రామాంజనేయులు, ఎం.డి.ముస్వర్‌బాషా, ఇ.శ్రీనివాస్, ఎం.పాల్, ఎస్.శ్రీనివాస్, ఎం.వినయకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బిటిఏ నాయకులు పి.సుధాకర్ రావు, ఏపిటిఎఫ్(హెచ్) నాయకులు ఎం.కృపానందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్డింగ్ ఆర్కిటెక్ట్ కె.రామకృష్ణ (ఎస్ఏ మాథ్స్)ను, మేస్త్రీ పున్నారావును, యుటియఫ్ సీనియర్ నాయకులు ఎం. వెంకటేశ్వర్లు సన్మానించారు.

## విజ్ఞాన ఆర్థిక వ్యవస్థగా మారిన విద్యారంగం

నేటి ఆధునిక సమాజంలో విద్యారంగం అనేది విజ్ఞాన ఆర్థిక వ్యవస్థగా మారిందని అందువల్ల విద్యకు, విజ్ఞానానికి హక్కులు కల్పించాల్సిన అవసరం వుందని ప్రముఖ విశ్లేషకులు, ఎమ్మెల్సీ డా॥ కె.నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 16 రాత్రి వరంగల్ జిల్లా మహమూబాబాద్‌లో యుటియఫ్ ఆధ్వర్యంలో 'విద్యారంగం అభివృద్ధి ఉపాధ్యాయుల పాత్ర' అనే విషయంపై జరిగిన విద్యా సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. అన్ని రకాల అసమానతలను అధిగమించే సాధనమే విద్య అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నేడు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రపంచ ప్రమాణాలు గల విద్యను అందిస్తామని ఏ రాజకీయ పార్టీ కూడా హామీ ఇవ్వకపోవటం శోచనీయమన్నారు. ఉపాధ్యాయులకు అత్యధిక ప్రాధాన్యతను యిచ్చి వారి సమస్యలను పాలకులు తీర్చాల్సిన అవసరం వుందన్నారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రభుత్వ విద్యారంగం మరింత దివాలా తీసే పరిస్థితి రానుందని అందువల్ల దాని పరిరక్షణ కోసం పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. సదస్సుకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు ఆవారి శ్రీనివాసు, రాష్ట్ర కార్యదర్శి నర్సింహారావు, వివిధ మండలాల యుటియఫ్ అధ్యక్షులు ఎస్‌బి వెంకటరమణ, మురళీకృష్ణ, శ్యామల రావు, ఎస్.శ్రీనివాస్, నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డి.రామచంద్రు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

సమాజంలోని సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు చేయాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ ప్రొ॥కె.నాగేశ్వర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 7న యుటియఫ్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో 'విద్యారంగం అభివృద్ధి - ఉపాధ్యా యుల కర్తవ్యం' అనే అంశంపై సదస్సు జరిగింది. నాగేశ్వర్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి చెందాలంటే పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చి కనీస వసతులు కల్పించాలన్నారు. ప్రస్తుతం పార్టీలేవీ విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయులకు అందుకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలతోపాటు విద్యారంగంలో అనుభవం ఉన్న నాగటి నారాయణను శాసన మండలికి పంపితే ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేసి పరిష్కరిస్తారన్నారు. గతంలో ఆయన పోరాట ఫలితంగానే 9వ పీఆర్‌సీలో ఉపాధ్యాయుల వేతనాలు పెరిగాయన్నారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగటి నారాయణ మాట్లాడుతూ యుటియఫ్ విద్యారంగంలోని సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అను సరిస్తున్న విధానాలతోనే ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమవుతోందన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థలు పెరుగుతున్నాయని, దీంతో పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం వుందని చెప్పారు. సదస్సులో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి చావ రవి, జిల్లా అధ్యక్షుడు సదానందం, ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్, సహాధ్యక్షుడు నూతనకంటి బాబు, అవారి శ్రీనివాస్, మధుసూదన్, విద్యాదేవి, కళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా యుటియఫ్, ఐద్వా శ్రామిక మహిళా, సేవాసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఐ. వెంకటేశ్వరరావు మార్చి 3న కాకినాడ, సూర్యనారాయణరాజు టీచర్స్ హోమ్‌నందు జిల్లా స్థాయి సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు కె.అరుణకుమారి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సమస్యలు పరిష్కరించు కోవడానికి ప్రజా సంఘాల ఐక్య ఉద్యమం అవసరం అన్నారు. మహిళలకు పనిచేసే చోట పాఠశాలలోను, ప్రయాణం చేసే చోట ఎక్కడా భద్రత లేదన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, మహిళలపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి సిహెచ్.రమణి మాట్లాడుతూ ప్రపంచీకరణ ఫలితంగా మహిళల సమస్యలు పెరిగాయని, గృహహింస కేసులు ఎక్కువైనాయని అన్నారు. మద్యపానం నిషేధం అమలు, భ్రూణహత్యలు అరికట్టాలని అన్నారు. శ్రామిక మహిళ జిల్లా నాయకులు వీరలక్ష్మి మాట్లాడుతూ మహిళల సమస్యలపై ఉమ్మడి పోరాటాలు అన్ని స్థాయిలలో చేయాలన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ మహిళా బిల్లు యింకా ఆమోదించకపోవటం శోచనీయమన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా నాయకులు ఈశ్వరరావు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారా మహిళలలో చైతన్యం తీసుకు రావాలన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, పాటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎం.విజయగౌరి, డి.అన్నపూర్ణ, సమితి కన్వీనర్ ఎన్.వి.పద్మావతి, కె.విజయ కుమారి, జి.మేరీరోజ్, జి.అమ్మతల్లి, ఎస్.సరోజినిదేవి మరియు వివిధ సంఘాల నుండి 100 మంది మహిళలు పాల్గొన్నారు.

### జంటబాంబు పేలుళ్ళ మృతులకు యుటియఫ్ సంతాపం

జన సమూహం అధికంగల దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తా పరిసర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులు జంట బాంబులు పేల్చి మారణ హోమం సృష్టించారు. గోకుల్‌చాట్, లుంబినీపార్కు పేలుళ్ళను నగర జనం యింకా మరిచిపోనేలేదు మళ్ళీ ఈ ఘటన. ఇరవైమంది మృతి, వందకుపైగా క్షతగ్రాతులు, ప్రజల హాహాకారాలతో రక్తపు మడుగులో పడివున్న ఛిద్రమైన శరీర భాగాలతో వాతావరణంగా బీభత్సంగా మారింది. ఫిబ్రవరి 21వ తేదీ సా॥7గం॥ ప్రాంతంలో జరిగిన ఈ ఘోర ఘటన రాష్ట్రాన్నే కాక యావద్దేశాన్ని కంపింప చేసింది. కేంద్రం హెచ్చరికలు చేసినా ముఖ్యమంత్రి, సంబంధిత అధికారులు పట్టించుకోలేదనే విషయం పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం. పాలకులు, పోలీసు శాఖ అలసత్వం వెరసి ప్రాణాలకు విలువ లేకుండా పోతున్నది. ఘటనకు కారణమైన ముష్కరులను బాధించి కఠినంగా శిక్షించాలని, క్షతగాత్రులకు స్వస్థత చేకూరే వరకు మెరుగైన వైద్యం అందించాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ప్రభుత్వాన్ని కోరుతున్నది. మృతులకు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నది.

### ఉషాదేవి రిటైర్మెంట్

యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నల్గొండ జిల్లా భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఉషాదేవి ఫిబ్రవరి 28న ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందన సభను ఏర్పాటు చేసి ఉషాదేవిని ఘనంగా సన్మానించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులని, ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ప్రమాదం నుండి కాపాడుకునేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అందుకు ఉషాదేవి చక్కని ఉదాహరణ అన్నారు. వృత్తి బాధ్యతలను అంకిత భావంతో నిర్వహించటంతో పాటు సమాజానికి, ఉపాధ్యాయులకు సేవలందించిన ఆదర్శ వనిత అని కొనియాడారు. అనంతరం శాలువా, మెమోంటోలతో ఉషాదేవిని సత్కరించారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎం.సంయుక్త, రాష్ట్ర కార్యదర్శి ఏ.నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఎస్ఎంసి వైస్‌చైర్మన్ ఉడుత సత్యనారాయణ, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎం.యాదయ్య, సరళ, రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, శివప్రసాద్, దయాకర్‌రెడ్డి, ఆరోగ్య జ్యోతి, నిర్మల, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిభా పరీక్ష

ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా కొండాపురం మండల యుటియఫ్, జెవివి శాఖలు సంయుక్తంగా జనవరి 25న 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షను నిర్వహించారు. పరీక్షకు మండలంలోని 10 పాఠశాలల నుండి 152 మంది హాజరైనారు. పరీక్ష అనంతరం యుటియఫ్ మండల గౌరవాధ్యక్షులు వై.పరమేశ్వరరావు అధ్యక్షతన బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. మొదటి 10 స్థానాలు సాధించిన విద్యార్థులను గుర్తించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమమునకు జిల్లా ప్రధానకార్యదర్శి కె.పరంధామయ్య, జిల్లా కార్యదర్శి జి.వి.చలపతిశర్మ అతిథులుగా వచ్చి సందేశాలిచ్చారు. పరంధామయ్య మాట్లాడుతూ కొండాపురం మండలశాఖ చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షను ప్రతి సంవత్సరం నిర్వహించడం మంచి గ్రేడులు తెచ్చుకొన్న విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేయడం సంఘ కర్తవ్య నిర్వహణకు నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపియుపిఎస్, రేణమాల ప్రధానోపాధ్యాయులు యుటియఫ్ కొండాపురం శాఖకు ప్రింటర్‌ను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో కొండాపురం మండల నాయకులు సిహెచ్.వి. రమణమూర్తి, బి. మాధవరావు (యుటియఫ్), ఎం.వెంకట్రావు, వై.చిట్టిబాబు (జెవివి), యుటియఫ్ కోశాధికారి పి.ఎన్.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం తూర్పు గోదావరి జిల్లా పి.గన్నవరం మండలం పి.గన్నవరం మెయిన్ ప్రాథమిక పాఠశాలయందు ప్రధానోపాధ్యాయుడు కత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మండల విద్యాశాఖాధికారి కోట రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజమండ్రి ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ టి.సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమ్మవంటి మాతృభాష అమృతం వంటిదని, అటువంటి మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయినుండీ చదవటంలోను, వ్రాయుటంలోను ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా మాతృభాషపై నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు దాత అంబికా షోరూం అధినేత తాటికాయల మధుబాబు బ్రదర్స్ వారి సౌజన్యంతో బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ముంగండ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కొక్కిరి దామోదరం, గన్నవరం హైస్కూల్ తెలుగు పండితులు పిప్పళ్ళ పరశురాముడు, ఉపాధ్యాయులు కె.వి.దుర్గాదేవి గుబ్బల రాంబాబు, నేలపూడి, కల్పన, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2012-2013 సం॥ మండల శాఖల నూతన ఆఫీస్ బేరర్స్ వివరములు

| క్ర. సం. | మండలం | గౌ॥అధ్యక్షులు | అధ్యక్షులు | సహాధ్యక్షులు | సహాధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి | కోశాధికారి |
|---|---|---|---|---|---|---|---|
| | | | | మహబూబ్‌నగర్ జిల్లా | | | |
| 1 | జడ్చర్ల | కె.కృష్ణయ్య | తౌర్య నాయక్ | నజీర్ | జమీలబేగం | కె.కృష్ణయ్య | కె.రమేష్ |
| 2 | నవాబ్‌పేట | ప్రకాశ్ | జి.భగవంత్‌రాజ్ | వెంకట్రాములు | సుజాత | ఆర్.బాలునాయక్ | ఎస్.రేవతి |
| 3 | ధనవాడ | ఎస్.భాస్కర్‌రెడ్డి | ఎం.మన్యం | వి.రవిబాబు | సునిత | రవీందర్‌నాయక్ | అరవింద్‌కుమార్ |
| 4 | ఫారుక్‌నగర్ | వి.అంజనేయులు యాదవ్ | బి.కృష్ణయ్య | యాదయ్య | బి.సమత | ఎన్.నర్సిములుగౌడ్ | బి.లింగయ్య |
| 5 | కొందుర్గ | మదన్‌గోపాల్ | బి.ప్రేమ్‌సాగర్ | ఆర్.గోవర్ధన్ | రామేశ్వరము | ఎల్.బాలయ్య | జగదీష్ |
| 6 | కేశంపేట | జి.రంగరాజన్‌కుమార్ | బి.శివారెడ్డి | బి.రమేష్ | ఆర్.అరుణకుమార్ | కె.రవికుమార్ | కె.వెంకటేష్‌నాయక్ |
| 7 | తలకొండపల్లి | కె.రాంరెడ్డి | పి.జంగయ్య | ఎల్.ఎన్.మూర్తి | కె.అనిత | నిరంజన్ | కె.సురేష్ |
| 8 | కల్వకుర్తి | ఎండి.ఖాదర్‌పాష | ఎ.వెంకటేశ్వర్లు | ఎండి. విజయ్‌కుమార్ | ఎం.శీల | హెచ్. భిక్షం | కె.వెంకటయ్య |
| 9 | వాగ్నూర్ | కె.రాజనరేందర్ రావు | ఎ.చిన్నయ్య | కె.లింగమయ్య | ఎ.వాణి | కె.శ్రీనివాసులు | డి.తిరుపతిరెడ్డి |
| 10 | వెల్దండ | దేవయ్య | పి.అంజనేయులు | ఎం.జంగయ్య | డి.ధనలక్ష్మి | నెహ్రూప్రసాద్ | లక్ష్మణ్ |
| 11 | అచ్చంపేట్ | ఎం.శంకర్ | బి.రమేష్ | ఆర్.లక్ష్మణ్ | సువర్ణ | మల్లయ్య | కె.శంకర్ |
| 12 | బాల్మూర్ | ఎం.ఎ.హన్నాన్ | కె.చందులాల్ | జైపాల్ | సవిత | ఎం.రాములు | సైదులు |
| 13 | బండ్లగూడ | వి.మధుసూదన్‌రావు | బి.లక్ష్మణ్ | ఎ.విఠల్ | డి.సునంద | సి.రమేష్ | టి.మధుసూదన్ |
| 14 | కొల్లాపూర్ | రుక్మోద్దీన్ | ఎం.డి.అమీర్‌పాషా | కోటేశ్వర్‌రావు | వీరలక్ష్మి | మధు | రాంప్రసాద్ |
| 15 | ఇటిక్యాలా | లక్ష్మణ్ణ | ఎన్.చంద్రయ్య | వెంకటాచలం | సునీత | ఎం.గోపాల్ | ఆర్థర్ |
| 16 | గద్వాల్ | ఎం.వెంకటేశ్వర్లు | నాగరాజు | పి.వెంకటేశ్వర్లు | సంధ్యారాణి | శాంతన్న | బీచుపల్లి |
| 17 | మల్దకల్ | బి.శ్రీనివాసులు | అంజనేయులు | ఆర్.భాస్కర్‌గౌడ్ | జ్యోతి | పి.రాజేష్ | విజయుడు |
| 18 | గట్టు | చిన్న వెంకటయ్య | శ్రావణ్‌కుమార్ | మహబూబ్ | సంధ్యారాణి | రాఘవులు | బాల్‌రాజ్ |
| 19 | సిసి కుంట | ఆదాం | కె.రవికుమార్ | ఎస్.ఆంజనేయులు | మాధవీలత | వి.భాస్కర్ | కతలప్ప |
| 20 | ఎం.నగర్ | బాలస్వామి | కల్యాణం నర్సింహ | ఎస్.హేమంత్‌కుమార్ | వీరమ్మ | శంకరయ్య | ఎం.నర్సిములు |
| 21 | అద్దకల్ | టి.నారాయణరెడ్డి | కె.నాగరత్నం | కృష్ణయ్య | ఎ.విజయలక్ష్మి | శ్రీధర్‌శర్మ | కె.విజయలక్ష్మి |
| 22 | మద్దూర్ | రాంనాయక్ | కె.రాంరెడ్డి | దశరథం | సవిత | ఎం.శ్రీనివాస్ | మహేష్‌బాబు |
| | | | | నెల్లూరు జిల్లా | | | |
| 1 | వాకాడు | పి. ఈశ్వరరెడ్డి | పి.రామచంద్రయ్య | ఎస్.బాలసుబ్రహ్మణ్యం | ఓ.సంపూర్ణమ్మ | జె.కిషోర్ | ఎస్.బాబు |
| | | | | రంగారెడ్డి జిల్లా | | | |
| 1 | సరూర్‌నగర్ | ఎస్ఆర్ అంజనేయులు | కె.అర్జున్‌రెడ్డి | వి.ఎస్.ఎన్.మూర్తి | జజి.రామలక్ష్మి | బి.గణేశ్‌కుమార్ | ఎస్ఆర్ నవీన్‌కుమార్ |

# ప్రభుత్వ ఉత్తర్వులు

**10వ పీఆర్‌సీ కమీషనర్‌గా ప్రదీప్ కుమార్ అగర్వాల్ నియామకం ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Appointment of Sri Pradeep Kumar Agarwal, IAS(Retd) as Pay Revision Commissioner - Orders - Issued.

**GENERAL ADMINISTRATION (Spl-A) DEPARTMENT**

**G.O.Ms.No. 95** **Dated: 28-02-2013**

**Read the following:-**

**U.O.No.9999/149/A2/PC.I/2013, Finance (PC.I) Department, dated:28.02.2013.**

**ORDER:**

The Pay Scales of the State Government employees were revised with effect from 01.07.2008 with monetary benefit from 01.02.2010. Various employees Service Associations have been representing for constitution of another Pay Revision Commission for the State Government employees. Government has considered the representations and after careful consideration, has decided to constitute the 10th Pay Revision Commission for the State Government employees.

2. Accordingly, Government hereby appoint **Sri Pradeep Kumar Agarwal, IAS(Retd)** as Pay Revision Commissioner in the rank equivalent to Chief Secretary. This appointment will be in addition to his responsibilities as Director General,National Academy of Construction.

3. The terms of reference of the Commission shall be as follows**:**

(i) To evolve the principles which may govern the structure of emoluments and the conditions of service of various categories of employees of the State Government, Local Bodies and Aided Institutions, Non-teaching staff of the Universities including Acharya N.G. Ranga Agricultural University, Jawaharlal Nehru Technological University, Work charged employees and full-time contingent employees, which have a financial bearing taking into account the total packet of benefits available to them and suggest changes therein which may be desirable and feasible; The Commission however shall, not deal with the teaching staff in Government Colleges and Government Aided Private Colleges drawing UGC/AICTE and ICAR scales. The Commission shall also not deal with the officers of A.P. State Higher Judicial Service and A.P. State Judicial Service who are drawing Pay Scales as recommended by the First National Judicial Pay Commission.

(ii) To examine as to what extent the existing DA may be merged in pay and, to evolve consequent new set of pay scales merging DA therein and to suggest the mode of fixation of pay in the Revised Pay Scales.

(iii) To study the Automatic Advancement Scheme as modified from time to time keeping in view the anomalies that have arisen during the implementation of the said scheme and also to examine whether the said scheme should continue in its present form and to make the recommendations in this regard.

(iv) To examine the need for various Special Pays, Compensatory and various other Allowances and other perquisites in cash or kind now allowed and to make recommendations regarding their continuance or otherwise and if continuance is recommended what modifications, if any are deemed, desirable with regard to their rates, terms and other conditions which should govern them in future.

(v) To examine and review the existing pension structure for pensioners, and make recommendations which may be desirable and feasible.

(vi) To examine the recommendations of the OMC constituted vide G.O.Ms.No.142, G.A. (Spl.A) Department, dated:07.03.2012.

(vii) Review of the existing human resources of all departments in tune with the contemporary requirements including contract/outsourcing personnel.

(viii) To give its recommendations on any other matter referred to it by the State Government during the tenure of its office.

(ix) In formulating its recommendations, the Commission shall take into account the overall financial position of the State.

4. The Pay Revision Commission may lay down its own procedure for receiving representations, examining witnesses and calling for information. The Departments of Secretariat and Heads of Departments shall furnish all necessary information as and when required by the Pay Revision Commission and extend such co-operation and assistance as may be required by him.

5. The Pay Revision Commission will ordinarily function from Hyderabad, but may tour within or outside, the State, if necessary.

6. The Pay Revision Commissioner will submit his report to the Government within a period of one year from the date of assumption of charge.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**MINNIE MATHEW,**

CHIEF SECRETARY TO GOVERNMENT.

***

**అవినీతి, అసభ్య ప్రవర్తనవంటి కేసులలో శిక్ష పడిన ఉద్యోగుల కు ప్రొవిజినల్ పెన్షన్ చెల్లించకూడదని ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

